re : The Constitution (Fourteenth Amendment) Bill, 1962

Mr. Speaker : I now call upon the Chief Minister to move the resolutions to ratify the Constitution 13th and 14th Amendment Bills, 1962.

Sri N. Sanjiva Reddy: Mr. Speaker Sir, I beg to move· "That this House ratifies the amendments to the Constitution of India proposed to be made by the Constitution (Thirteenth Amendment) Bill, 1962 as passed by the two Houses of Parliament."

Sir. I also move · That this House ratifies the amendment of the Constitution of India falling within the purview of the proviso to the Article 368 thereof, proposed to be made by the Constitution (Fourteenth Amendment) Bill 1962 as passed by the two Houses of Parliament."

Mr: Speaker : Resolutions moved.

640

శ్రీ ఎన్. సంజీవరెడ్డి , అధ్యక్ష, ఈ రెంటినీ కలిపి చర్చిస్తే బాగుంటుందని అనుకుంటున్నాను ఒకటి నాగా లాండ్‌కు సంబంధించినది, రెండవది, పాండిచేరి, ఏనాం, కరైకాల్, మాహి ప్రాంతాలకు సంబంధించినది. రెండింటిని చర్చకు కలిపి తీసుకుని, ఓటింగు విడివిడిగా తీసుకొనవచ్చునని మనవి జేస్తున్నాను.

నాగాలాండ్ ప్రత్యేక రాష్ట్రంగా ఏ పరిస్థితులలో ఏర్పాటు చేయడం జరిగిందో మిత్రులందరికీ తెలుసు. అక్కడ జరిగిన అల్లకల్లోలం, అక్కడ జరిగిన రక్తపాతం గమనించి, ప్రజాభిప్రాయాన్ని అనుసరించి వారికి ప్రత్యేకమైన రాష్ట్రంయివ్వడం మంచిదని ఢిల్లీ ప్రభుత్వం భావించడం, పార్లమెంటు అందుకు అమోదించడం మొదలైన విషయాలు తమకందరికీ తెలుసు,

(Mr. Deputy Speaker in the Chair.)

ఇది చాల చిన్న స్టేటు 8 లక్షల 60 వేల జనసంఖ్య మాత్రమే వుంటుంది. ఇది తెనాలి తాలూకా అంత వుంటుంది. ఏరియాకూడ అంత పెద్దదికాదు. 6 వేల చదరపు మైళ్ల మాత్రమే వుంటుంది. ప్రత్యేకమైన పరిస్థితులలో దీని నేర్పాటు చేయవలసి వచ్చింది. బర్మా సరిహద్దులో, అస్సాం ప్రాంతంలో చిన్న స్టేటు నేర్పాటు చేయవలసిన పరిస్థితుల గురించి నేను యిక్కడ చర్చించ నవసరం లేదు. అక్కడవున్న వాతావరణాన్ని బట్టి, ప్రజల జీవన పరిస్థితులనుబట్టి, మాది ప్రత్యేకమైన దేశం, మాకు ఇండియాకు సంబంధం

లేదు అని అక్కడ కొందరు వాదిస్తున్న సమయంలో, అక్కడి ప్రజలలోనే హింసాకాండ ప్రజ్వరిల్లి పోతున్న సమయంలో ఒక రాజీ పద్ధతిన జవహర్లాల్ నెహ్రూగారు అక్కడి నాయకులతో సంప్రదించి, కొన్ని కన్వెన్షన్స్ జరిపి చేసిన తీర్మానాలు ఢిల్లీలో చర్చించి వారిలో హెచ్చుభాగం ప్రజలకు సమ్మతి కలిగేటట్లుగాచేసి దీనిని పార్లమెంటులో ఆమోదింప చేయటం జరిగింది. నాగాప్రజల నాయకులు, ఇంగ్లండులోవున్న ఫిజోవంటివారు దీని నంగీకరించలేదు. పార్లమెంటులో దీని నంగీకరించినా, దేశంలోని రాష్ట్రాలలో నగం శాసనసభలు దీనికి ఆమోదం యివ్వవలసి యున్నది కాబట్టి యీ అమెండుమెంటు బిల్లును యిక్కడ మూవ్ చేయడం జరిగింది. అస్సాం ప్రాంతంలో, కొండ ప్రాంతాలలో యిలాంటి అల్లరులు చాలా వున్నాయి. నాగాలాండు ఒకచేకాదు. నేఫా అస్సాములో చేరలేదు. నేఫాలోనివారు—అక్కడివారు యివతలకు రావడం, యిక్కడివారు వెళ్ళడం లేకపోవడం వల్ల—ఎయిర్ టైట్ కంపార్టుమెంటులో వున్నట్లుగా భావించడం జరుగుతోంది. మణిపూర్ అస్సాముకు సంబంధం లేకుండా వుంది. త్రిపురకూడా అట్లాగే వుంది, ఇట్లా చిన్నచిన్న యూనిట్స్‌గా ప్రత్యేకంగా ఉంచడం సబబుకాదా అన్న మెరిట్స్‌లోకి నేనిప్పుడు పోదలచలేదు. నేనా ప్రాంతాలన్నీ చూచి, అక్కడి ప్రజలతో చర్చించాను. మణిపూర్ వెళ్ళినప్పుడు వారు ప్రత్యేకంగా ఎందుకు వుండాలో చెప్పారు. వారి కల్చరు, నాగరికత రక్షించుకోడానికి ప్రత్యేకంగా వుండాలని ఒక లక్షమంది నాగప్రతినిధులు నా దగ్గరకు వచ్చారు. మణిపూరు వారు — ఎవరికివారే విడిగా వుండాలనే రెండెన్సీ డెవలప్ అయింది. ప్రత్యేకంగా వుండాలనే భావాలు—లక్షమంది వున్నాసరే, 50 వేలమందే వున్నాసరే ప్రబలిపోయి కొండజాతి ప్రజలలో ఐక్యతకు భంగం కలిగిస్తున్నది. ఈ సమస్యను ఎట్లా సాల్వ్ చేయాలనే దాంట్లో అభిప్రాయభేదాలుండడానికి వీలున్నది. మిలిటరీ పద్ధతిలో, తుపాకితో యీసమస్య తీర్చడానికి వీలవుతుందని భావించేవారు లేకపోలేదు. చిన్న చిన్న మతాలపైన, కులాలపైన, ఆధారపడి రాష్ట్రాలుఏర్పాటుచేస్తే ప్రమాదంకాదా అనికొందరు వాదించడం జరుగుతోంది. నాగాలాండులోవున్న ప్రత్యేకత రీజనబుల్ డయాగ్నసిస్ ఇబ్బంది కలుగుతుందేమో - మద్రాసు, ఆంధ్రరాష్ట్రం, మహారాష్ట్ర, యింకా తెలంగాణా ప్రత్యేకంగా వుండాలని, విదర్భ ప్రత్యేకంగా వుండాలని అన్నప్పుడు కూడదు అని మనం చెప్పడానికి సాహసించాము. కాని ఇక్కడి పరిస్థితివేరు. కమ్యూనికేషన్స్, డెవలప్డ్ ఏరియా — వీటినిబట్టి ఇండియా గవర్నమెంటు ఒకఫరం ఏటిట్యూట్ తీసుకోకతప్పదు అని చెప్పడానికి వీలయింది. నాగాలాండు, నేఫాలలో ఇదేపద్ధతిన చర్యతీసుకోవడం అంత సులభంకాదు. ప్రమాద పరిస్థితులకు దారితీస్తుంది, అక్కడి ప్రజల అభిమానం చూరగొనడం అవసరమని తోచింది. నాగాలాండును ప్రత్యేకంగా ఒకస్టేటుగా తయారుచేయడం

మంచిదేమో, తమను అణచిపెట్టామని భావం ఆప్రజలలో లేకుండా చేయటం మంచిదేమో అనుకొనడం ఆ ప్రజలు కోరడం, మన నాయకుడు వెహూ అంగీకరించడం జరిగింది. పార్లమెంటుకూడ దీనికి ఆమోదం తెలియచేసింది. నేనింతకుముందే పార్లమెంటు ఉప న్యాసాలు కొన్ని చదివాను. కొంతమంది యీ నిర్ణయాన్ని క్రిటిసైజ్ చేశారు. ఇంగ్లండు లోని ఫిజీ గవర్నరుగారికే ఎక్కువ అధికారాలిచ్చారని, యిది బోగస్‌స్టేట్ అని, స్టేట్‌కు అధికారం లేదని అంటున్నారు. దీనివల్ల తృప్తికలుగదు. నాగాహిల్‌లో శాంతిచేకూరుతుందని అనుకోవడం వట్టి భ్రమ అని కొందరన్నట్లు పార్లమెంటు ఉపన్యాసాలు చదివితే తెలిసింది. అసలు అప్రోచ్‌లోనే డిఫరెన్సు వుందనుకుంటాను. చిన్న పెరిటరీని పెద్దపెరిటరీలోనికి తెచ్చి కోడానికి యింత శ్రమఎందుకు, మూడులక్షలమంది ప్రజలకు సపరేట్ స్టేట్ యిస్తే ఫిసిపెరస్ ఇన్‌డెప్సిస్ వచ్చి యితరచోట్ల కూడ బలపడతాయేమో, ఎవరికివారు వేరేస్టేటు కావాలంటారు అని కొంతమంది అంటున్నారు. అస్సాము అన్నిటికంటె చిన్నస్టేటు, త్రిపుర, మణిపూరి, నేఫా యివన్నీ వేరువేరుగా వుంచితే, అస్సాములో భాగమైన కాశీ హీల్స్, జయంతహిల్స్ మిజోహిల్స్—వీరంతా కూడ వేరువేరు స్టేట్సు కావాలని అడగడం జరుగుతోంది. అస్సాంనంతా యూనిఫైడ్‌స్టేట్‌గా వుంచితే బాగుంటుంది అనే ఒపినియన్ కొంతవరకు వుంది. ఇది పెద్ద సబ్జక్ట్, కాంప్రహెన్సివిగా ఆలోచించి ఢిల్లీలో తీసుకోవల సిన చర్య యిది. పార్లమెంటులో ఆమోదించిన బిల్లుకు మన సమ్మతిని తెలుపడం తప్ప అసలు క్వశ్చనుయొక్క డిపెయిల్స్‌లోకి పోవడంకాదు, పార్లమెంటులో అంగీ కరించారు, దీనికి మన ఆమోదం కూడ తెలియచేస్తే బాగుంటుంది.

ఫ్రెంచి టరిటరిస్ — పాండిచేరి, యానాం, కారైకల్, మాహె యిని ఇష్టుడు దేశంలో పూర్తిగా కలిసిపోవడం, వారికి ఫ్రెంచి పొజెషన్సు తరపున పార్లమెంటులో ప్రాతినిధ్యం యివ్వడం — ఇది రెండవ అమెండుమెంటు. దీనికి ఎవరి ఆక్షేపణ వుండదు. కాని, కొందరు అని మనలో కలిసిపోయాయి కదా, సపరేట్‌గ పెట్టడం ఎందుకు అని ఆక్షేపణతెలుపుతున్నారు. ఫ్రెంచి పెరిటరీస్ కేరళలో ఒకముక్క, మద్రాసులో ఒకముక్క వున్నవి. ఆంధ్రలో యానాంవుంది. వీటన్నిటికీ ప్రత్యేకంగా పెట్టడం ఎందుకు, ఆయా రాష్ట్రాలలో కలిపివేస్తే బాగుంటుందికదా యని కొందరుఅంటున్నారు. కానిఇండియాగవర్న మెంటు ఫ్రెంచివారితో ఒకకమిట్‌మెంటుకు వచ్చింది. ఫ్రెంచి కిల్చరు, నాగరికత, ఫ్రెంచి భాషవున్నట్లయితే వాటిని ఇండియా గవర్నమెంటుమార్చదు. ప్రజలు కావాలని మార్చు కుంటేతప్ప మేము మార్చం అని హామీ యివ్వడం జరిగింది. అందువల్ల, యానాంలో వున్న ప్రజానీకం ఆంధ్రలో కలిసిపోవాలని, పాండిచెరిలోని ప్రజానీకం సెపరేట్ స్టేట్ వద్దు, మేము మదరాసులో కలుస్తాము. మద్రాసులో జరిగే డెవలప్‌మెంటు మాకుకూడ కావాలిఅని కోరేవరకు సెపరేట్‌గా వుంచడం న్యాయమని పార్లమెంటులో తీర్మానం చేశారు.

re : The Constitution Thirteenth (Amendment) Bill, 1962

re : The Constitution Fourteenth (Amendment) Bill, 1962

పార్లమెంటులో అంగీకరించినవాటికి ఆమోదం తెలుపడంతప్ప మరొకటికాదు, ఇది రెండవ కాన్‌స్టిట్యూషనల్ అమెండుమెంటు. ఈ రెండింటికీ సమ్మతి తెలియజేయ వలసిందిగా కోరుతున్నాను.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : అధ్యక్ష. ముఖ్యమంత్రిగారు పార్లమెంటుచే ఆమోదించబడిన రెండు అమెండుమెంట్సును ప్రవేశ పెట్టారు 13 వ అమెండుమెంటు ద్వారా నాగాలాండు, 14 వ అమెండుమెంటువ్వారా పాండిచెరితోకూడిన నాలుగు ప్రాంతాలు కలిపి యూనియన్ టెరిటరీ ఏర్పాటు జరిగాయి. నాగాల్యాండు గురించి ముఖ్యమంత్రిగారు చాల విషయాలు చెప్పారు. వారక్కడకు వెళ్ళి స్వయంగా చూచారు. ప్రజల అనుభవాన్ని తెలుసుకున్నారు. నాగప్రజల నాయకుడు ఫిజోఇంగ్లండువెళ్లి, అక్కడ బ్రిటిషుప్రభుత్వ రక్షణ తీసుకుంటూ భారతదేశంమీద సైనికచర్య జరపాలని, నాగాలాండు నిర్మాణాన్ని, తాను అంగీకరించడంలేదని ప్రకటనలుచేసినట్లు పత్రికలలో వచ్చింది. మనకు బర్మాకు మధ్యలో చిన్నచిన్న రాష్ట్రాలు ఏర్పాటుచేయడం జరుగుతోంది. ట్రైబల్ ఏరియాలో ట్రైబల్ ప్రజల భాష, సాంప్రదాయం, సంస్కృతి సరిగా అభివృద్ధిచెందక ముక్కలు ముక్కలుగావుండి చీఫ్‌టన్స్ నాయకత్వాన వుండేవి. భారతదేశంలోని 40 కోట్లమంది జనాభాతో కలిసిపోయి, మన అభివృద్ధితో పాటు వారుకూడ అభివృద్ధి చెందడం మనమంతా సంతోషించవలసిన విషయం వారంతా ముందుకు రావటానికి మనమంతా తగిన సహకారం యివ్వాలి. కేంద్రప్రభుత్వం నాగ ప్రజల సమస్యను పరిష్కరించడంలో కొన్ని సదుపాయాలు జరపడం జరిగింది. ఒకటి, రెండు కన్వెన్షన్స్ విఫలమయాయికూడ. నాగాలాండు ఫలాని ఫలాని ప్రాంతాలతో ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని నిర్ణయం జరిగింది. దీనికి మనమంతా హర్షించాలి. అయితే ఇందులో French territories గురించి 14 వ అమెండుమెంటు వచ్చింది. ఈ విషయంలో ముఖ్యమంత్రి గారు ఒక్క విషయం మాత్రమే విడిచిపెట్టారు. ఫ్రెంచి సాంప్రదాయానికి అనుగుణంగా వీటన్నింటిని ఒకటిగా ఉంచారని అంటున్నారు. నాకు ఇది విచిత్రంగా కనబడుతోంది. కాంగ్రెసు సంస్థ 60 సంవత్సరాల క్రితమే భాషారాష్ట్రాలు విభజన కావాలని అంగీకరించి, అప్పటినుంచి ఆందోళన చేస్తున్నారు. స్వాతంత్ర్య సంపాదించుకున్న తరువాత భారతదేశాన్ని భాషారాష్ట్రాల ప్రకారం విభజించడం జరిగి పోయింది. భాషారాష్ట్రాలు ఏర్పాటు అయినవి. ఏ భాష మాట్లాడే వారు ఆ రాష్ట్రంలో ఉండాలని కోరుకోవడం జరుగుతోంది. ఇటువంటి పరిస్థితులలో ఫ్రెంచి సాంప్రదాయాల పేరుతో ఫ్రెంచి territories ను కలిపి ఉంచడం ఇదివరకు మన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న పాలసీకి అనుగుణంగా లేదని చెప్పడంలో బాధ పడవలసిన అవసరం లేదు అనుకుంటాను. పాండిచేరిలో 280 వేల వరకు జనాభా ఉందనుకుంటాము.

పాండిచేరి తమిళనాడులో ఉంది. మాహె, కరైకల్లులు కేరళ రాష్ట్రంలో ఉన్నాయి. అక్కడ 80 వేల జనాభా ఉందనుకుంటాను. పాండిచేరికి 450 మైళ్ళ దూరంలో కాకినాడ వద్ద యానాము ఉంది. అదిచాల విచిత్రం — అక్కడ ఒకబజారు ఆంధ్ర రాష్ట్రంలోనిది; మరొక బజారు యానాం French territories లోనిది. యానాం నుంచి పాండిచేరి వెళ్ళాలంటే 450 మైళ్ల ప్రయాణం చేయాలి. ఇంతదూరం వెళ్ళాలంటే administration గా కాని రాజకీయంగాకాని తమ కష్టసుఖాలను చెప్పుకోడానికి సాధ్యం అవుతుందా అనేది ఆలోచించాలి. అక్కడ పదివేల ఎకరాల భూమిమాత్రమేఉంది. ఆ పదివేల ఎకరాల administrative కొరకు పాండిచేరి నుంచి ఒక ఆఫీసరునుపంపి ఏర్పాట్లు చేయడం సాధ్యమా అనేది ఆలోచించాలి. 450 మైళ్ల దూరానఉన్న పాండిచేరితో సంబంధం పెట్టుకోవాలనడం ఎంతవరకు సబబో, ఎట్లా న్యాయంగా ఉంటుందో ఆలోచించాలి, దానికి మేము వేరే అమెండుమెంటు ఇవ్వలేదు అనుకోండి. ఈ ప్రభుత్వం కేంద్రప్రభుత్వానికి నచ్చచెప్పడానికి పూనుకోవాలి. యానాంను తెచ్చి ఆంధ్రప్రదేశ్‌లో కలపాలికాని ఫ్రెంచివారికి ఏవో హామీలు ఇచ్చామనడం న్యాయం కాదు. ఫ్రెంచివారికి ఏమిఇచ్చారో తెలియదు. ఎనిమిది సంవత్సరాలనాడే ఆ ప్రజలు భారతదేశంలో కలిసిపోవడానికి అంగీకరించారు. అప్పుడే మనం కలుపుకున్నాము. బిల్లు మాత్రం ఈనాడు వచ్చింది. ఎనిమిది సంవత్సరాలనాడే ఫ్రెంచి కాలనీలలోని ప్రజలు ఆయా భాషారాష్ట్రాలలో కలసిపోవాలని భారత ప్రజాస్వీకరించారనే ఉండాలని కోరారు. ప్రాప్తం చేకానికి వలసలుగా మేము ఉండము, భారతప్రజలుగానే ఉంటామని చెప్పారు. ఫ్రెంచివారు ఎనిమిది సంవత్సరములనాడే మనకు transfer చేసారు. ఎనిమిది సంవత్సరాల తరువాత అనేక మార్పులు జరిగాయి. వాటికి అనుగుణంగానే ఈ మార్పుకూడా తీసుకురావాలి. కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రప్రభుత్వం నచ్చచెప్పడానికి ప్రయత్నం చేయాలి. పార్లమెంటులోని ఆంధ్రసభ్యులు ఎల్లమందా రెడ్డిగారేగాక కాకినాడనుంచి వెళ్ళిన తిరుమలరావుగారు కూడా అమెండుమెంటు రూపములో కేంద్రప్రభుత్వానికి తెలియ చేశారు. కాని అక్కడ అంగీకరించలేదు. అదేవిధంగా పాండిచేరి మద్రాసురాష్ట్రంలోను మాహే, కరైకల్లులు కేరళ రాష్ట్రంలోను కలుపడం న్యాయంగా ఉంటుంది. అటు కేరళలో ఉన్న మాహే, కరైకల్లునుంచి ఇటు ఏనాంనుంచి administration కొరకు పాండిచేరి వెళ్ళాలంటే ఏమిన్యాయం ? పాండిచేరిలోని కవున్సిలులోనికి ఈ ప్రాంతాలన్నిటిలో ఎన్నికలు జరిగి ప్రతినిధులు వెడతారంటే ఎంతవరకు సాధ్యమో ఆలోచించాలి. యానాంలో ఒక బజారులో ఒక law, మరొకబజారులో వేరొక law ఇది ఎట్లావుందంటే మాకు చిన్నప్పుడు ఒక అలవాటు ఉండేది. బాకీలను ఎగగొట్టడానికి, వారంట్లను తప్పించుకోవడానికి బందరులోని ఫ్రెంచిపేటకు పోతూండేవారు. అక్కడఉన్న ఎవరిపైనైనా అరెస్టు

వారంటు కావాలంటే పాండిచేరివెళ్ళి తెచ్చుకోవలసిందే. ఆ ప్రాంతాలలో మాట్లాడే భాష పొరుగున ఉన్న రాష్ట్రాలలోని భాషే, విద్యా విధానం, text books అన్నీకూడా ప్రక్క-రాష్ట్రంలోని పద్ధతిగానే జరుగుతున్నాయి. వారికి మనకు అనేక సంబంధాలున్నాయి. యానాంలోని జనాభా ఆంధ్రులుగాను పాండిచేరిలోని జనాభా తమిళులుగాను మాహే, కరైకల్లులోని జనాభా కేరళ వారుగానే పరిగణించ బడుతారు. ఈ కొద్దిప్రాంతాలకోసం ఒక గవర్నరు, ఒక చీఫ్ సెక్రటరీ — — —

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : గవర్నరు లేడే: కమిషనరు ఒకాయన ఉన్నాడు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : కమిషనరు, చీఫ్ సెక్రటరీ, మంత్రులు, Advisory Councils ఉండడమంటే administrative ఖర్చులు చాలా పెరిగే ప్రమాదం ఉంది. వాటి ఆదాయం మూడుకోట్లుకంటె ఎక్కువలేదు అనుకుంటాను. ఖర్చులు చూస్తే నాలుగుకోట్లువరకు అయేటట్లున్నవి. ప్రతి సంవత్సం కోటి రూపాయిలు వరకు కేంద్ర ప్రభుత్వం ఇవ్వవలసి వస్తోందన్నమాట. పూర్వం Customs ద్వారా ఎక్కువ డబ్బు వచ్చేది. ఇపుడు అది కూడా తగ్గిపోయే అవకాశంఉంది. ఇప్పుడైనా Wise Counsels prevail అయి ఈ నాలుగు ప్రాంతాలను ఆయా భాషా రాష్ట్రాలతో విలీనంచేస్తే వారు కూడా భారతదేశంలో ఒక్కరై భారత ప్రజలమని చెప్పుకుంటారు. తమ స్వరాష్ట్రంలో స్వప్రజలతో కలిసిపోయామని సంతోషిస్తారని అభిప్రాయపడుతున్నాను. కాకినాడలో ఒకసారి ఎన్నికలు, యానాంలో మరొకసారి ఎన్నికలంటే తాము వేరుగా పరిగణింపబడుతున్నామనే భావంవారికి ఉంటుంది. ఇక్కడ సవరణ ఇవ్వడానికి అవకాశంఉందో, లేదో నాకు అనుభవంలేదు. కాని ప్రభుత్వము భాషా ప్రయుక్తరాష్ట్ర సూత్రాన్ని అంగీకరించిందికాబట్టి ఈ ప్రాంతాలను ఆయా భాషారాష్ట్రాలతో కలపడానికి చర్యతీసుకుంటారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్ష, మనముందు రెండు రాజ్యాంగ సవరణలున్నాయి. ఒకటి నాగాలాండును వేరే రాష్ట్రంగా ఏర్పాటు చేయడానికి సంబంధించినది. మరొకటి ఫ్రెంచి కాలనీలను మనదేశంలో కలిపేది. నాగాలాండు ప్రాంతంలోని ప్రజలలో ఇండియాకు వ్యతిరేకంగా ప్రచారం జరగడం, అల్లరులు జరపాలని ప్రయత్నం చేయడం వల్ల జవహర్లాలు నెహ్రూగారు స్వయంగా వెళ్ళి conventions జరిపి మీకందరకు భారతదేశంలో సమానస్థాయి ఉంటుంది. ప్రజాస్వామ్యమైన హక్కులుంటాయి అని వారికి వేరే రాష్ట్రం ఏర్పాటు చేయడం ప్రజాస్వామ్యం దృష్ట్యా చాలా సంతోషమైన విషయం. Border areas లో ఈ నాడు అనేక చిక్కులను చూస్తున్నాము. ఆ ప్రాంతాలకు

ఎంత self-contentment, సంతృప్తి ఇస్తామో అంత క్షేమంగా ఉంటాము. అట్టి రాష్ట్రాన్ని ఏర్పరచినందుకు అభినందించవలసి ఉంటుంది. మన ముఖ్యమంత్రిగారు కొన్ని సమస్యలను మన ముందు పెట్టారు. అవికూడ ఆలోచించవలసి ఉంటుంది. వెనుకటికి బ్రిటీషువాడొకడు ఇండియాలో ఎన్ని భాషలు ఉన్నాయంటే 1450 భాషలున్నాయని వ్రాశాడు. ఒకభాష ఎంతమంది మాట్లాడుతున్నారు అంటే ఒకరే మాట్లాడుతున్నారని వ్రాశాడు. అదే నవ్వువస్తుంది, కొందరు మాట్లాడితేనే భాషఅవుతుందికాని ఒక్కరే మాట్లాడేది భాషకాదు. Dialect, లిపి భాష వేర్వేరు. ఎల్లకాలం తమ Grip లో ఇండియాను పెట్టుకోవడానికి ఇంత ప్రచారంచేసేది, భాషాప్రయుక్తరాష్ట్రాలకు ప్రతికూలత్వం వ్యతిరేకించిన కారణంగా ఉద్యమంసాగి తిరిగి భాషారాష్ట్రాలకారణంతో జాతీయోద్యమం పునఃప్రతిష్ఠిత మైనది. సాధించుకున్నవాటిలో ఇక్కడికి వచ్చేటప్పటికి భాషాప్రయుక్తంగా చేసినదా అంటే నిజంగా పూర్తిగా ఆనడంలేదు. అక్కడ కూడా dialects లో కొన్నిమార్పులున్నాయి. ఆ dialects ఏమి చేయాలనేది సమస్య, దానికి Anthropology ప్రకారం చూడాలి. అధ్యక్ష తమకు తెలుసును. Handuras అనే ఆయన స్పెషలుగా పరిశీలన చేశారు. Father Elwinn అనే ఆయన ఇండియా మొత్తం ఆదివాసీజాతుల సమస్యను పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేశారు. వారు వ్రాసిన రిపోర్టులున్నాయి. అది పెద్ద రిపోర్టు. చాల కష్టపడి ఎంతో కృషిచేశారు. ఆ కృషి వృధాచేయకూడదు. వారిభాష, సంస్కృతి ఉంటుంది. అయితే ఒక గీతగీసి ఎల్లకాలం isolate చేస్తే దానివల్ల కూడా ప్రమాదం ఉంది. వారి భాషగాని సంస్కృతిగాని నష్టపడకుండా ఆధునికయుగంలో పాల్గొనేటట్లు చేసినప్పుడే ఉపయోగం ఉంటుంది. ఇప్పుడున్న రాష్ట్రాసెంబ్లీ కూడా వారికి యిచ్చారు. తాత్కాలికంగా 40 మంది సభ్యులతో ఏర్పడుతుందన్నారు. Constitution లో Regional Council యిదివరకే యిచ్చారు Regional Council లోని మెంబర్లెవరో దానిలో ఉంటారు గవర్నరు హైకోర్టుప్రత్యేకంగా ఉంటాయా అనే సమస్యవచ్చినప్పుడు అది అస్సాం రాష్ట్రంలో భాగంగా ఉండేటట్లు చేశాయి, దాని ఆదాయము లెక్కవేస్తే అయిదులక్షలు రూపాయలు మాత్రమే అగుపడుతుంది. దానితో నిర్వహించడం కష్టమే. 33 లక్షలు ఆదాయము వస్తుంది. ఖర్చుమాత్రము 10 కోట్ల 88 లక్షలు అవుతుంది. అని ఇండియా 1962 "అనే పుస్తకంలో వివరంగా వ్రాశారు. North West fontier Province కథ జ్ఞాపకం చేస్తున్నాను. ప్రతి సంవత్సరం కోటిరూపాయలు యిచ్చేవారు ఆ రోజులలో. కొన్ని పరిస్థితులలో యివ్వాలి. దీనిని తీసుకువచ్చినందుకు చాల సంతోషంగా ఉంది. కోన్నాళ్ళకు ఎన్నుకునే అవకాశం యిచ్చాము అన్నారు. దేశరక్షణ సమస్యతో వారందరికీ ఉత్సాహాన్నిచ్చి దేశాన్ని రక్షించుకోవలసిన అవసరముంది. ఈ తీర్మానం అందరికీ ఆమోదయోగ్యంగా ఉన్నది. రెండవ తీర్మానం French

territories కి సంబంధించినది. దేశంముఖంమీద రెండు కురుపులుండేవి, ఒకటి ఫ్రెంచిభాగం, రెండవది గోవా గోవాగురించి సవరణ బహుశావచ్చే సమావేశంలో వస్తుందనుకుంటాను. రెండు కురుపులు వదలినవి. మనం పరాయి ప్రభుత్వపు స్థలాలంటూ లేకుండా చేసుకున్నాం. మనకు మళ్ళా ఏమి సమస్య వచ్చిందంటే ఇంకోరి స్వాధీనం అవుతామేమోననే భయం పట్టుకుంది. Integrity of our territory ని రక్షించుకోవలసిన అవసరం వచ్చింది. ప్రాణాలైనా అర్పించి ఎట్లాఅయితే ఫ్రెంచి ప్రాంత పౌరులు మాతృదేశంలో కలిసిపోవటానికి నిరంతరం కృషి చేశారో అట్లాగే NEFA బోర్డరు నాగాలాండ్ వారితోసహా మనం దేశాన్ని రక్షించుకోవాలి. French territories ఇండియాలో కలిపినప్పుడు ప్రత్యేకంగా ఉంచడం జరిగింది. అది వివాదాస్పదమైన విషయం, కాని ఒక విధముగా చూస్తే వివాదాస్పదం కాదేమో అనిపిస్తుంది. మనం ఒకమాట యిచ్చినప్పుడు ఆమాట నిలబెట్టుకోవడం మినవిధి, ఇండియా మాటయిస్తే నిలబెట్టుకుంటుందనే పేరు ఇతర దేశాలలో రావాలి. Defacto మార్పు జరిగిందిగాని Dejure మార్పు రాలేదు. ఒక ఆక్టుద్వారా ఫ్రెంచి గవర్నమెంటు ఒప్పుకుంది. భారతదేశం ప్రత్యేకత ఏమంటే యిచ్చినటువంటి మాటను వెనక్కు-తిరిగి పోదు. ఆపేరు మనం నిలబెట్టుకోవాలి. అయితే నేను ఒకందుకు భాధపడు తున్నాను, యానాం పరిస్థితి చూడండి. వారు పిటిషన్ పెట్టుకోవాలంటే ఎక్కడికో తీసికొని వెళ్ళాలంటే ఆశ్చర్యంగాఉంది. దానికి మార్గం లేకపోలేదు. శ్రీ జవహర్‌లాల్ నెహ్రూగారు తమ ఉపన్యాసంలో clear గా చెప్పారు, చాలా నచ్చిందని మనవి చేస్తున్నాను.

"So far as Pondichery and these small territories are concerned, we have declared any number of times that they will remain a separate entity and there will be no change so long as it is not demanded and approved by the people there themselves."

అప్పుడు ఒకటికూడా నాకు జ్ఞాపకం ఉంది. యానాం లోని వారు కొందరు ఇండియాలో ఉండము, ఫ్రెంచిలోనే ఉంటాం అని ఆందోళన చేపినవారు కూడా లేకపోలేదు. దానిని ఉపయోగ పరచుకుని ఫ్రెంచి సామ్రాజ్యం ఉండాలని ప్రయత్నం జరిగింది. ఇతర దేశాలతో యుద్ధం చేసేటప్పుడు వినియోగపడేటట్లు ఫ్రెంచి టెరిటరీస్ naval bases గా పనికి వచ్చేటట్లు ఉన్నాయి. Hinter land లో వారి ప్రాంతాలు లేవు. ఫ్రెంచి ప్రాంతాలలో శ్రీ సుబ్బయ్య గారున్నారు. శ్రీ రామస్వామి రెడ్డిగారు కాంగ్రెసు తరపున ఉన్నారు. వారందరూ కూడా పాండిచేరి గవర్నమెంటు ఏర్పరచారు. గవర్నమెంటు ప్రజావిధముగా ఉందంటే త్రిపుర మాదిరిగా ప్రత్యేకంగా ఒక commissioned pro-

vince గా ఉంది. కమీషనరును వేశారు, సర్వాధికారాలు ఉంటాయి. శాసన సభ కూడా ఉంది. శాసనసభలో ఉన్నవారు రాసరి మంత్రులు అవుతారు. Proportional representation కాకుండా direct elections పద్ధతి ఉంది. ఆ ప్రాంతాలు భారతదేశంలో కలిసినందుకు సంతోషించాము భాషారాష్ట్రాలు ఏర్పడినందుకు సంతోషించాము. భాషారాష్ట్రాలు శాశ్వతంగా ఉంటాయి. దానిలో చినచిన్న పొరపొచ్చాలు వచ్చాయి. కొన్ని చోట్ల సర్దుకున్నాం. కొన్నిచోట్ల పెద్దవి చేసుకున్నాం. అందు వల్లనే చిక్కు వచ్చింది. లేకపోతే సమస్యలేదు. భాషారాష్ట్రాలు శాశ్వతంగా ఉంటాయి, అదిమాత్రం వెనక్కు పోవడం లేదు. పండిత నెహ్రూగారు ఒకసారి చెప్పారు. భాషారాష్ట్రాలవల్ల యీచిక్కు వచ్చిందంటే ఒప్పుకోను, దానితోవచ్చిన కొన్నిచిక్కులను సరిదిద్దుకోక పోవడంలో పొరపాటుజరిగింది, అంతేగాని భాషారాష్ట్రాలు వెనక్కుపోవడం అసంభవం అన్నారు అదిచాలాసంతోషం, భాషారాష్ట్రాలు వెనక్కు వెళ్ళడంలేదు. ఇంగ్లీషు చెరిటరీలలో ఇంగ్లీషుభాష కూడాలేదు. ఇంగ్లీషుభాష అధికార భాషకాదు. మాట్లాడుకోడానికి అలవాటు పడ్డారు కనుక పుస్తకాలు చదువు కొంటారు. Cultural activities కి వాడతారు. జనంఅంతా ప్రాంతీయమైన భాషే మాట్లాడతారు. వాటిని ఎందుకు కలపహోడదు అంటే మనకేంద్ర ప్రభుత్వం చూటయిచ్చింది గనుక, దానిలో ఒకమాట చెబుతాను ప్రజలయిష్టమైతే మార్చడానికి అభ్యంతరంలేదు. ఇవ్వాళ యూనంలో కాంగ్రేసు కమిటీ, ఇతర రాజకీయ పార్టీలు మునిసిపాలిటీ, జనంఅంతా యిదివరకు కాస్త అనుమానించేవారు యిప్పుడు ప్రతివారు సంతకం పెడతారు. ప్లెబిసైటు కావాలంటే తప్పకుండా ఒప్పుకుంటారు. కాకినాడకు పోతారు. ఆ విధముగా చేస్తేయిది చిన్నవిషయ మేమయినా ప్రపంచములో ఒక పెద్ద issue ని resolve చేసినట్లు అవుతుంది. ప్రజాస్వామ్యంలో ప్లెబిసైటు ద్వారా వారుపోతాంఅంటే ఇచ్చిన మాట వెనక్కు పోవడం అనే ప్రశ్నలేదు. ఆవైపున కృషిచేయడానికి ఏమీఅడ్డంరాదు, ఇవ్వాళ ఇంగ్లీషు చెరిటోరిమనకు వచ్చింది. ఇంకొక బిల్లుద్వారా గోవాచెరిటరీని కలుపుకున్నాము. భారతదేశంలోని విదేశ స్థావరాలు మరిలేవు. ఇతర దేశాలలో ఉన్నాయిగాని మనకులేవు. నేడుమన కర్తవ్యం ఏమంటే ప్రాణాలను అర్పించి అయినాసరే integrity of the territory చెడకుండా రక్షించుకోవాలి. అందుకోసం ప్రాణాలనైనా అర్పించాలనే కృతనిశ్చయం కలిగి ఉండాలని మనవి చేస్తూ యీ తీర్మానాలను బలపరుస్తున్నాను.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట) : అధ్యక్ష, సభానాయకులు తెచ్చిన తీర్మానాలు Constitutional amendments పార్లమెంటులో చేసిన చట్టానికి అనుగుణంగా శాసనసభ సాంప్రదాయాన్ని అనుసరించి వచ్చినవి. దానిలో అభిప్రాయాలు చెబితే అవి

re : The Consitution Thirteenth (Amendment) Bill, 1962

re : The Constitution (Fourteenth Amendment) Bill, 1962

కేంద్రప్రభుత్వ దృష్టికి, వారి పరిశీలనకు వస్తాయనే ఆలోచనతో చెప్పవచ్చు ననుకుంటాను. Naga Land నిర్మాణం యిదివరకు జరిగిఉంటే ఇంత రచ్చ వచ్చివుండదని కొంత మంది అనేవారు లేకపోలేదు. ఆ అభిప్రాయం నాకు ఉంది, Naga Land సమస్య మూలంగా అంతర్జాతీయంగా కొంతమంది మన జాతీయ ప్రభుత్వంమీద ఉన్న వ్యతిరేకత ద్వేషంకొలది ఉపయోగించు కొనడానికి చాలవరకు అవకాశం కలిగింది. యీ ఆలస్యం వలన అటువంటి అవకాశాలన్నీ ఈ నిర్మాణముతో పూర్తి అవుతాయని ప్రత్యేకముగా ఇటీవల ఏర్పడిన చైనా దురాక్రమణ, తదితర పరిస్థితులనుబట్టి ఈ సరిహద్దులలో వున్న చిన్నచిన్న రాష్ట్రాలయొక్క ప్రాధ్యానత ఎంతవున్నదీ ప్రత్యేకముగా చెప్పవలసిన పనిలేదు. నాగాలాండుతోవున్న సంస్కృతి, భాష, విజ్ఞానము అభివృద్ధిపరచడానికి అవకాశమిస్తూనే ఆ రాష్ట్రం స్వయం పోషకముగా వుంటూ తద్వారా మన జాతీయ ప్రభుత్వానికి పెట్టని కోటగా ఆండగా వుండేస్థితిని కల్పించు కొనడానికి కేంద్రప్రభుత్వము ప్రత్యేకమయినశ్రద్ధ వహిస్తోందని నా విశ్వాసం. దానియెడల జాగ్రత్త తీసుకొనడము అవసరమని ప్రత్యేకముగా మనవి చేయవలసిన పనిలేదు. ఫ్రాన్సుకు సంబంధించిన territories విషయము చెప్పవలసి వుంది. ఇవి రెండు సంవత్సరాల క్రితం జరిగిన వ్యవహారము. ఇంతవరకు అసందిగ్ధముగా వుండి పోవడము మన దేశానికి అంత మంచిది కాదేమో అని అనుకొంటాను. ఇచ్చినమాట నిలబెట్టుకొనే గౌరవము, ప్రతిష్ట వుంచుకోవలసినదే. దానితోపాటు అక్కడున్న ప్రజల అభిప్రాయ సేకరణకుగాను ప్రయత్నము చేస్తే ఈ సమస్యను పరిష్కరించడానికి అవకాశము వుంటుంది. పాండిచేరిలో వున్న ప్రజలు మద్రాసు రాష్ట్రములో చేరడానికి, యానాం ఆంధ్రప్రదేశ్‌లో విలీనము కావడానికి ఎలాంటి అభ్యంతరము వుండదని, అక్కడి ప్రజలు ఆ చిన్న రాష్ట్రాలద్వారా తమ సమస్యలు పరిష్కరించుకోడానికి తగిన అవకాశాలు వుండని కారణాలు వారు గమనించి వుంటారని నా విశ్వాసము. యానాం మన రాష్ట్రములో విలీనము కావడానికి ఇష్టము వున్నదా లేదా అనేది పరిశీలన చేయడానికి మన ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వముద్వారా ఏదయినా ప్రత్యేక కార్యక్రమము అవలంబించడానికి ప్రయత్నము చేస్తే బాగుంటుంది అని మనవి చేస్తూ ముఖ్యమంత్రిగారు తెచ్చిన ఈ తీర్మానములను స్వతంత్రపార్టీ పక్షమున బలపరుస్తున్నాను.

శ్రీ యస్. సంజీవరెడ్డి : అధ్యక్ష మహాశయా, నేను ప్రత్యేకముగా చెప్పగలిగినది ఏమీ లేదు. ఫ్రెంచి పొజిషన్సు గురుంచి విశ్వేశ్వరరావుగారు కొన్ని అనుమానాలు వెలిబుచ్చారు. వాటికి వావిలాల గోపాలకృష్ణయ్యగారు సరిగా సమాధానము చెప్పారు. అక్కడి ప్రజలు ఆయా రాష్ట్రాలలో చేరదలచుకొంటే ఎప్పుడయినా చేరవచ్చు. ఒక్కొక్కదానికి separate గా Plebiscite పెట్టరు. కరైక్కాల్, మాహే, యానాం, పాండి

చేరి లెజిస్లేటివ్ అసెంబ్లీలు అనండి లేక అక్కడి ప్రజలద్వారాగాని మేము మాభాషా రాష్ట్రాల లో కలిసిపోతాము అంటే ఢిల్లీ ప్రభుత్వము ఏమీ అడ్డుపెట్టదని జవహర్‌లాల్ నెహ్రూగారు చెప్పారు. అది క్రొంచి వారికిగాని, ఇతరులకుగాని ఆక్షేపణ వుండదు. మనము ఇచ్చిన హామీ అదే కాబట్టి ఏమీ ఆక్షేపణ వుండదు. ఢిల్లీప్రభుత్వము Development of that area కు చాలడబ్బు ఖర్చుపెడుతున్నది. వారికి వచ్చేఆదాయముమీద వాటి development ఆధారపడిలేదు. ఢిల్లీప్రభుత్వము డబ్బు ఖర్చుపెట్టి ఈ మధ్యనే పాండిచేరిలో Medical College ని start చేసినది. ఇక నాగాలాండ్‌కు ఒకలక్ష లేక రెండు లక్షలో ఆదాయము వస్తుంది. అక్కడ కొన్ని కోట్లరూపాయలు ఖర్చుపెడుతున్నారు. మిగిలిన union territories లో కూడ కేంద్రప్రభుత్వము డబ్బుఖర్చు పెడుతున్నది. కాబట్టి వారికి ప్రత్యేకమైన సౌకర్యాలు లేక పోలేదు. ఇలాంటి developmental activities ఇప్పుడే మనలో చేరిన దానికన్న వస్తున్నవి అనే భావం వారిలో వుంది. ఎప్పటికైనా మనలో అంటే మద్రాసులో గాని, ఆంధ్రలో గాని, కేరళలో గాని, చేరే అవకాశము వారు కల్పించకోడానికి స్వేచ్ఛవుంది. ఎలాంటి ఆక్షేపణలేదు. ఈ తీర్మానాలను ఏకగ్రీవముగా pass చేసి పంపిద్దాము. అక్కడి ప్రజలు వారి అభిప్రాయాన్ని తెలిపినాడు ఢిల్లీ ప్రభుత్వము తప్పకుండాచర్య వుచ్చుకొంటుందని నేను చెపుతున్నాను. కాబట్టి వీటిని ఏకగ్రీవముగా pass చేయవలసినదిగా కోరుతున్నాను.

Mr. Deputy Speaker: The question is:

"That this House ratifies the amendments to the Constitution of India, proposed to be made by the Constitution (Thirteenth Amendment) Bill' 1962, as passed by the two Houses of Parliament."

The Resolution was adopted.

Mr. Deputy Speaker: The question is·

'That this House ratifies the amendment, of the Constitution of India falling within the purview of the proviso to the Article 368 thereof, proposed to be made by the Constitution (Fourteenth Amendment) Bill, 1962, as passed by the two Houses of Parliament."

The Resolution was adopted.

Demands for Grants for Further Expenditure in the year, 1962-63
Demands for Grants for Excess Expenditure in the year, 1958-59

The Minister for Finance: (*Sri K. Brahmananda Reddy*): Sri, I beg to move that on the recommendation of the Governor, the following demands for Grants for the year 1962—63 for further expenditure be granted :

		Rs.
XIV.	Central Stores Purchase Department, Weights andMeasures, etc.	4,00,000
XVII.	Education.	500
XVIII.	Medical.	6,15,000
XIX.	Public Health.	1,03,86,400
XXV.	Community Development Projects, National Extension Service and Local Development Works.	3,01,100
XXIX.	Irrigation.	9,00,000
XXXI.	Public Works.	4,75,000
XXXVIII.	Miscellaneous.	1,25,000
XXXIX.	Local Administration.	5,00,000
XLII.	Capital Outlay on Improvement of Public Health.	80,00,000
XLIV.	Capital Outlay on Industrial Development.	61,20,300
XLVI.	Capital outlay on Irrigation.	1,57,33,000
XLVII.	Capital Outlay on Electricity Schemes.	1,38,20,000
XLVIII.	Capital Outlay on public Works.	32,85,100
LIII.	Loans and Advances by the State Government.	24,91,100
	Total	6,31,52,500

Mr. Speaker: Motion moved.

Now we shall take up cut motions.

Demand No. XIV Central Stores Purchase Department Weights and Measures, etc., Rs. 4,00,000

1. *Sri Vavilala Gopalakrishnayya*: Sir, I beg to move.

To reduce the allotment of Rs. 4,00,000 for Central Stores Purchase Department Weights and Measures. Etc., by. Rs. 100

To discuss the policy of the distribution of the free books.

Mr. Speaker : Cut motion moved.

Demand No. XVII - Education Rs. 500

Sri Vavilala Gopalakrishnayya : Sir, I beg to move

To reduce the allotment of Rs 500 for Education by Rs. 100

To criticise the Government for not providing sufficient grant for the Nuclear Physics section in the Andhra University and to the Sainik school, Korukonda.

Mr Speaker : Cut motion moved.

To reduce the allotment of Rs. 500 for Education by Rs. 100

To criticise the policy of distribution of milk powder and cornmeal and Vegetable oil.

Mr. Speaker : Cut motion moved.

Sri K. Ramachandra Reddy : Sir, I beg to move.

To reduce the allotment of Rs. 500 for Education by Rs. 100

1. విద్యాలయాల్లో ముఖ్యంగ హైస్కూళ్ళు, మిడిల్ స్కూళ్ళలో విద్యార్థుల సంఖ్యనుబట్టి అధ్యాపకుల ఏర్పాటు చేయకపోవటం, 2. పైన్సు, లెక్కలు, తెలుగు మొదలగు సబ్జక్టు చెప్పుటకు అధ్యాపకుల నియామకం జరపకపోవడం గురించి, 3. పరీక్ష ఫలితాలు ప్రతి సంవత్సరం పడిపోవటం గురించి చర్చించుట.

Mr. Speaker : Cut motion moved

Demand XVIII - Medical Rs. 6,15,000

Sri K. Ramachandra Reddy : Sir, I beg to move.

To reduce the allotment of Rs. 6,15,000 for Medical by Rs. 100

1. స్టేటులోని వైద్యశాలల్లో అత్యవసరముగ వుండాల్సిన అంబులెన్సుకార్లు, ఎక్స్‌రే ప్లాంట్సులేని కొరతను చర్చించుటకుగాను.

2. మందుల సరఫరా చేయుటలో వివిధ హాస్పిటల్సుల్లో జరుగుతున్న లోపాం చర్చించుటకుగాను.

3. నల్లగొండజిల్లా కేంద్రంలో టి. బి. హాస్పిటల్ మెటర్నటీ హవుస్, జనరల్ హాస్పిటల్ బిల్డింగ్సు నిర్మాణంచేసి విస్తృత వైద్యసౌకర్యాలు కల్పించక పోవడల గురించి చర్చించుటకుగాను,

Mr. Speaker : Cut motion moved.

Sri Poola Subbaiah : I beg to move.

To reduce the allotment of Rs. 6, 15,000 for Medical by Rs. 100

మార్కాపురం తాలూకా గవర్నమెంటు ఆస్పత్రిని వృద్ధిపరుచుట (Refresher Hospital) తాలూకాలో వైద్య సదుపాయాలు కల్గించుట.

Mr. Speaker : Cut motion moved.

Demand XIX - Public Health - Rs. 1,03,86,400

Sri Vanka Satyanarayana :

Mr. Speaker : Sir. I beg to move.

To reduce the allotment of Rs. 1,03, 86, 400 for Public Health by Rs. 100/-

ప్రథమంలో ఆంధ్ర ఏరియాలో నున్న ముఖ్యనగరమైన విజయవాడలో కలరా వ్యాపించిన సంగతి ప్రభుత్వానికి తెలిసినప్పటికి విజయవాడకు అటూ యిటూవున్న పశ్చిమగోదావరి తూర్పుగోదావరి గుంటూరు జిల్లాలలో ప్రివెంటివ్ చర్యలను తీసికోనందున.

To reduce the allotment of Rs 1,03,86,400 for Public Health by Rs. 100/-

ఈ సంవత్సరం ప్రబలంగా వ్యాపించిన కలరాను నివారించుటకు తగిన, 'వాక్సిన్' (కలరామందు) సప్లైచేయ లేనందులకు.

Mr. Speaker : Cut Motions moved.

Sri A. Sarveswara Rao : Sir I beg to move.

To reduce the allotment of Rs. 1, 03,86,400 for Public Health by Rs. 100/-

పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ డైరెక్టరేట్లు రెంటినీ కలిపి వేయనందువల్ల.

Mr. Speaker: Cut Motion moved.

Sri Vanka Satyanarayara Sir I beg to move.

To reduce the allotment of Rs. 1,03,86,400 for Public Health by Rs. 100/-

పశ్చిమ గోదావరిజిల్లాలో ముఖ్యంగా – తణుకు – నర్సాపురం - భీమవరం మారుచేరు - పెనుగొండ - తూర్పుఎప్పరుర్రి - అజ్జరం - దువ్వ - తేతలి - వడ్లూరు-అలమూరు - పెనుమండ్ర - అత్తిలి - రేలంగి - గ్రామములలో ఘమారు 600 మంది కలరా తగిలి మరణించినందున.

To reduce the allotment of Rs. 1,03,86, 400 for Public Health by Rs. 100 .

ఆంధ్రదేశంలో ప్రభలంగా వ్యాపించిన కలరావ్యాధిని సకాలంలో నివారించనందులకు

Mr. Speaker : Cut motions moved.

A. *Sri A. Narayana Reddy* : Sir I beg to move.

To reduce the allotment of Rs. 1,03,86, 400 for Public Health by Rs. 100/-

As the Public Health Department failed to use fine quality of D. D. T. for the eradication of Malaria in Warangal and Kareemnagar Districts.

Mr. Speaker: Cut Motion moved.

Demand No. XXV - Community Development Projects, National Extension Service and Local Development Works

Rs. 3,01,100.

Sri Vavilala Gopalakrishnayya: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 3,01,100 for Community Development Projects, National Extension Service and Local Development works by Rs. 100/-

To draw the attention of the Government to reshape and observe economy in view of emergency and to eliminate non-productive works

Mr. Speaker: Cut motion moved.

Sri Vanka Satyanarayana: Sir, I beg to move.

To reduce the allotment of Rs. 3,01,100 for Community Development Projects, National Extension Service and Local Devdlopment Works by Rs. 100/-

చింతలపూడి బి. డి. ఒ, ప్రాథమికోపాధ్యాయులను ఆర్డరు ప్రకారంగా ఉపాధ్యాయులను పైకక్షతో బదిలీలు చేయుటగురించి.

To reduce the allotment of Rs. 3,01,100 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs. 100

చింతలపూడి బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు - ప్రాథమికోపాధ్యాయుల నుండి తమ జాబితాలనుండి అదనంగా 3 రు. లు వసూలు చేసినందులకు ఉపాధ్యాయులు ఫిర్యాదుచేయగా - దీనిపై ప్రభుత్వం ఎటువంటి చర్యతీసి కోవందులకు.

Mr. Speaker. Cut motions moved.

Sri Poola Subbaiah: Sir, I beg to move.

To reduce the allotment of Rs. 9,00,000 for Irrigation by Rs. 100/-

కూటమపురం తాలూకాలోని దువ్వరేరు మాయాపురం వెళ్ళడానికి రోడ్డు, కంపారిబ్యాన్ క్రింద పాడే కాల్వల రిపేరిని గురించి చర్చించుట.

Mr. Speaker: Cut motion moved.

Sri Vavilala Gopalakrishnayya: Sir, I beg to move.

To reduce the allotment of Rs. 9,00,000 for Irrigation by Rs. 100/-

To impress upon the Government to implement the the Minor Irrigation Schemes effectively and expeditiously.

Mr. Speaker: Cut motion moved

Sri Kolla Appala Naidu: Sir I beg to move:

To reduce the allotment of Rs. 9,00,000 for Irrigation Rs. 100/-

As the Revenue Department failed to help the agriculturists in Visakhapatnam District by suggesting to the Government in the matter of repairs of small tanks though there are many breaches.

Mr. Speaker: Cut motion moved.

Demand No. XXXI - Public Works — Rs. 4,75,000.

Sri Vavilala Gopala Krishnayyah: Sir, I beg to move by

To reduce the allotment of Rs. 4,75,000 for Public Works by Rs. 100/-

To draw the attention of the Government to the worst condition of the Highways and Zilla Parishads and Panchayat Roads unworthy of transport.

Mr. Speaker: Cut motion moved.

Sri A. Sarveswara Rao: Sir, I beg to move.

To reduce the allotment of Rs. 4,75,000 for Public Works by Rs. 100/-

పశ్చిమ గోదావరిజిల్లా ఏలూరు తాలూకా శ్రీపర్రు గ్రామం ద్వారా కృష్ణాజిల్లా కైకలూరు తాలూకా కైకలూరును కాల్లేరు సరస్సుపై బ్రిడ్జి నిర్మించి రహదారులను కలుపనందుకు

Mr. Speaker: Cut motion moved

Sri Vanka Satyanarayana: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 4,75,000 for Public Works by Rs. 100/-

పశ్చిమ గోదావరిజిల్లా నిడదవోలునుండి పెరవలివరకు ఉన్న హైవేస్‌రోడ్‌పూర్తిగా చెడిపోయినవి - తిరిగి రోడ్డు నిర్మాణం చేయనందులకు

Sri Vanka Satyanarayana

To reduce the allotment of Rs. 4,75,000 for Public Works by Rs. 100/-

ఏలూరు, తాడేపల్లిగూడెంలో రైల్వేలెవెల్ క్రాసింగ్‌వద్ద ప్రభుత్వం నేటికి రైల్వేఓవర్ బ్రిడ్జిలు నిర్మాణం చేయలేనందులకు

Mr. Speaker: Cut Motions moved

Sri K. Ramachandra Reddy: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 4,75,000 for Public Works by Rs. Rs. 100/-

నల్లగొండజిల్లాలో రామన్నపేట తాలూకాలో నల్లగొండనుండి తూర్పురోడ్డు రామన్నపేట తాలూకా ప్రాంతంలో యింతవరకు పూర్తి చేయకుండ పని ఆగినందుకు

Mr. Speaker: Cut Motion moved.

A *Sri Bh. NagabhushanaRao.* Sir I beg to move

To reduce the allotment of Rs. 4,75,000 for Public Works by Rs. 100/-

Though the Government has sanctioned budget for an under-ground bridge at Warangal near Railway Station, the Ministry of Communications has failed to take up the work.

Mr. Speaker: Cut motion moved

Demand No. XXXVIII-Miscellaneous Rs. 1,25,000

Sri Poola Subbaiah: Sir I beg to move:

To reduce the allotment of Rs 1,25,000 for Miscellaneous by .... Rs. 100/-

మూర్కా-పురం తాలూకాలోని గిరిజనులకు సేద్యము చేసికొనుటకు గాను యెద్దులను కేటాయించుట, రద్దుచేయుటను గురించి చర్చించుట.

Mr. Speaker: Cut motion moved.

Sri Vavilala Gopalakrishnayya: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1,25,000 for Miscellaneous by .... Rs. 100/-

To impress upon the Government to try to extend the Air Services daily between Hyderabad, Vijayapuri, Vijayawada and Vizagpatam

Mr. Speaker: Cut Motion moved.

Demand No. XXXIX-Local Administration Rs. 5,00,000

Sri Vavilala Gopalakrishnayya :

To reduce the allotment of Rs. 5,00,000 for Local Administration by .... Rs. 100/-

To know the fuller details of Vizag Town Planning Trust

Mr. Speaker: Cut motion moved.

Sri A. Sarveswar Rao: Sir, I beg to move.

To reduce the allotment of Rs. 5,00,000 for Local Administration by .... Rs. 100/-

ఏలూరు మున్సిపాలిటీలో డ్రైనేజి స్కీము, మంచినీటి పరఫరా పధకాల నిర్వ హణలో అమితంగా జాప్యం జరుగుతూ ప్రజలు యిబ్బందులు పడటంవల్ల

Mr. Speaker: Cut motion moved.

Sri K. Ramachandra Reddy: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 5,00,000 for Local Administration by .... Rs. 100/-

నల్లగొండ జిల్లాలో రామన్నపేటలోను మున్సిపాల్టీ ఎన్నికలో 1962 డిసెంబరు 4—12—62 తేదీన జరిగిన ఎన్నికలనుండి హరిజనవాడను పూర్తిగా మినహాయింపు చేసి ఎన్నికలు జర్పినందులకు

Mr. Speaker: Cut motion moved.

Sri Harinarayana: Sir, I beg to move.

To reduce the allotment of Rs. 5,00,000 for Local Administration by ... Rs. 100/-

For not-planning wide roads in the Rajendranagar area, though the traffic in the capital is increasing and for discussing about the need of wide roads in the Capital City.

Mr. Speaker: Cut motion moved.

Demand No. XLII-Capital outlay on Improvement of Public Health—Rs 80,00:000.

Sri Vavilala Gopalakrishuayya: Sir I beg to move:

To reduce the allotment of Rs. 80,00,000 for Capital Outlay on Improvement of Public Health by Rs. 100/-

To impress upon the Government to expedite the Manjeera Water Works.

Mr. Speaker: Cut motion moved.

Demand No. XLIV - Capital Outlay on Industrial Development 61,20,300.

Sri Vavilala Gopalaksishnayya: Sir, I beg to move.

To reduce the allotment of Rs 61,20,300 for Capital Outlay on Industrial Development by Rs. 100/-

To impress upon the Government to whip up production in Singareni Colieries in view of National Emergency.

Mr. Speaker: Cut motion moved

Demand No. XLVI - Capital Outlay on Irrigation Rs. 1,57,33,000

To reduce the allotment of Rs 1,57,33,000 for Capital Outlay on Irrigation by Rs. 100/-

To impress upon the Government to expedite the work of Pochampadu Project and also to hasten the minor irrigation work.

Mr. Speaker. Cut motion moved.

Sri K. Ramachandra Reddy: Sir, I beg to move.

To reduce the allotment of Rs. 1,57,33,000 for Capital Outlay on Irrigation by Rs. 100/-

దేశ అత్యవసర పరిస్థితుల కారణంగా ఉత్పత్తి పెంచుటకుగాను మైవరు మధ్యరకం నీటిపారుదల పథకాలు అమలు జరుపుటకు అవసరమైన చర్యలు చర్చించుటకుగాను

To reduce the allotment of Rs. 1,57,33,000 for Capital Outlay on Irrigation by Rs. 100/-

రామన్నపేట తాలూకా నల్లగొండజిల్లాలో మాసాంపల్లి చెరువు గండిని మరమ్మత్తు చేయుట సర్వేచేసి నాల్గు, అయిదు సంవత్సరాలు గడిచినప్పటికి ప్రభుత్వం యింతవరకు పని ప్రారంభించనందులకు

విజయవాడ తాలూకా కనిజర్ల స్కీమునకు సత్వర చర్యలు తీసుకొనడంగురించి ప్రభుత్వ దృష్టికి తెచ్చుటకు

To reduce the allotment of Rs. 1,57,33,000 for Capital Outlay on Irrigation by Rs. 100/-

ధర్మారం గ్రామంలో (రామన్నపేట తాలూకా నల్లగొండజిల్లా) చెరువుయొక్క అడ్డు తొలగిపోయినందున నీరు నిల్వవుండకపోవడం, 150 ఎకరాల మాగాణీ సేద్యానికి రాకుండా పోతోంది. కనుక వెంటనే మరమ్మత్తు పూనుకొనవందున.

To reduce the allotment of Rs. 1,57,33,000 for Capital Outlay on Irrigation by Rs. 100/-

ఎన్నారం గ్రామం తాలూకా రామన్నపేట నల్లగొండ జిల్లాలో ఎన్నారంగ్రామచెరువు గండి మరమ్మతు గత సంవత్సరాలనుండి పని ప్రారంభించకజాప్యము చేస్తున్నందుకు

Mr. Speaker: Cut motions moved.

Sri Nagabhushan Rao: Sir, I beg to move.

To reduce the allotment of Rs. 1,57,33,000 for Capital Outlay on Irrigation by Rs. 100/-

To discuss the importance of Pochampad Project with regards to its early finalisation in the matter of constructing a reservior as per the 1951 inter state agreement.

Mr. Speaker: Cut motion moved.

Demand No. XLVII – Capital Outlay on Electricity Schemes, Rs. 1,38,20,000

Sri Vavilala Gopalakrishnayya: Sir, I beg to move.

To reduce the allotment of Rs. 1,38,20,000 for Capital Outlay on Electricity Schemes by Rs. 100/-

To impress upon the government to expidite Balimela, Guntwada, Srisilam and Nagarjun Sagar Hydro Electric Projects and thermal station, Nellore.

Mr. Speaker: Cut motions moved.

Sri Vanka Satyanarayana: Sir, I beg to move;

To reduce the allotment of Rs. 1,38,20,0000 for Capital Outlay on Electricity Schemes by Rs. 100/-

పశ్చిమ గోదావరిజిల్లా చింతలపూడి - తాడేపల్లిగూడెం కోవూరు తాలూకాలలో మెట్టప్రాంతపు రైతాంగానికి విద్యుచ్ఛక్తి సౌకర్యములు అందుబాటులో పరచలేకపోయినందున

Mr. Speaker: Cut motion moved.

Sri K. Ramachandra Reddy: Sir I beg to move.

To reduce the allotment of Rs. 1,38,20,000 for Capital Outlay on Electricity Schemes by Rs. 100

తెలంగాణాలో 1962 సంవత్సరంలో విద్యుచ్ఛక్తి పథకమును కొత్తగా విస్తరణ కార్యక్రమం ఆపినందులకు

Mr. Speaker: Cut motion moved.

To reduce the allotment of Rs. 1,38,20,000 for Capital Outlay on Electricity Schemes by Rs. 100

To impress upon the government the need for expediting the supply of Electricity to the rural areas for agricultural purposes.

Mr. Speaker : *Cut motion moved.*

Demand No. XLVIII - Capital Outlay on Public Works
Rs. 32,85,100

Sri Vavilala Gopalakrishnayya : Sir, I beg to move.

To reduce the allotment of Rs. 32,85,100 for Capital Outlay on Public Works by Rs. 100

To critieise the atitude of the officers in delaying the land acquisition and force the government to pay heavy compensation and interest for very long pending cases.

To reduce the allotment of Rs. 32,85,100 for Capital Outlay on Public Works by ... Rs. 100/-

To impress upon the government to choose a good design from Andhra Tradition architecture to National Theatre not like Ravindra Bharati.

Mr. Speaker : Cut motions moved.

A. Sri Bh. Nagabhushna Rao : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 32,85,100 for Capital Outlay on Public Works by Rs. 100-

As the trainees of Industrial training Institute Warangal, are not allowed for apprentice ship in the A. J. Mills Warangal, a semi government Institute.

Mr. Speaker : Cut motion moved

Demand No. LIII-Loans and Advances by the State Government-Rs. 24,91,000

Sri Vavilala Gopalakrishnayya: Sir, I beg to move.

To reduce the allotment of Rs. 24, 91, 100 for Loans and Advances by the State Government by Rs. 100/-

To impress upon the government to be cautious in giving loan to the institutions who have no substantial asets at there disposal.

Mr. Speaker : Cut motion moved.

Demand No. XIV Central Stores Purchase Department Weights and Measures, Etc , Rs. 4,00,000

Sri Bh. Nagabhushana Rao: Sir, I beg to move.

To reduce the allotment of Rs. 4,00,000 for Central Stores Purchase Department, Weights and Measures, etc., by .... Rs. 100/-

For the delay in the distribution of nationalised text books in all the areas of Andhra Pradesh

To reduce the allotment of Rs 4,00,000 for Central Stores Purchase Department, Weights and Measures., by .... Rs. 100/-

For not supplying science utencils-weights and measures to Middle-cum-High Schools in Telangana area.

Mr. Speaker : Cut motions moved.

Demand No. LIII-Loans and Advances by the State Government Rs. 24,91,100

Sri Bh. Nagabhushana Rao: Sir, I beg to move.

To reduce the allotment of Rs. 24, 91, 100 for Loans and Advances by the State Govt. by Rs. 100/-

As the sports council of Andhra Pradesh is not giving proper interest in coaching Hockey a National game, though the national standards are folling down.

Mr. Speaker : Cut motion moved.

Sri K. Brahmananda Reddy : Sir, I will move the demands for grants for excess expenditure in the year 1958-59 also so that the discussion may take place simultaneously.

On the recommendation of the Public Accounts Committee and with the approval of the Governor, I beg to move " That the Government be granted the additional sums not exceeding the amounts shown against the following demands for grants to make good the excess expenditure incurred in the year 1958-59.

		Rs.
Demand	VII Sales Tax Administration	2,87,203
Demand	VIII Other Taxes and Duties Administration	5,97,622
Demand	IX Irrigation	2,01,251
Demand	XII District Administration and Miscellaneous	37,36,242
Demand	XIII Admministration of Justice	49,166
Demand	XIV Jails	51,822
Demand	XV Police	16,70,618
Demand	XXIX Electricity	1,45,87,486
Demand	XXXI Territorial and Political pensions	18,762
Demand	XXXVI Local Administration	11,19,573
Demand	XXXVIII Compensation to Zamindars	31,955

Mr. Deputy Speaker : Motion moved.

శ్రీ వి. సత్యనారాయణ (పెనుగొండ) : అధ్యక్ష, మంత్రిగారు ఇదివరకు మాదిరిగానే ఈ సంవత్సరం కూడా అదనపు గ్రాంట్సు మనముందు వుంచారు. ఈ సంద ర్భంలో ముఖ్యమైన విషయాలు కొన్ని మీద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకు రాదలచు కొన్నాను. మనం కంపోజిట్ మద్రాసుస్టేటులో వున్నప్పుడు బడ్జెటులో డబ్బు కేటాయిస్తూ వుండేవారు. మన ఏరియాలకు సంబంధించిన డబ్బు దానిలో చాలా వుండేది. కాని దానిలో మన ఏరియాలకు తక్కువ ఖర్చుపెట్టి చివరకు వారి ఏరియాకు సంబంధించిన వాటికి ఎక్కువ ఖర్చు పెట్టుకొనేవారు. ఆ మాట మనం అనుకొంటూ వుండేవారము. ఇప్పుడు మన రాష్ట్రం మనకు ఏర్పడిన తరువాతకూడా ఆచరణలో ఆలోటు కన్పిస్తున్నది. 1958-1959 వ సంవత్సరంలో ఖర్చుపెట్టిన డబ్బు ఆడిట్ వారు సూచిస్తే ఈనాడు మన ఆమోదానికి ప్రభుత్వంవారు మనముందు ప్రవేశ పెట్టారు. ఒక శాఖకు కొంత డబ్బు కేటాయించి అది చాలక ఇంకా అవసరమయి ఖర్చుపెట్టి ఎసెంబ్లీ ఆమోదానికి వస్తే ఫరవాలేదు కాని ఒక శాఖకు కేటాయించిన డబ్బు దానికి ఖర్చుపెట్టక ఇతర శాఖలకు ఖర్చుపెట్టి తరువాత చాలా ఆలస్యంగా మన ఆమోదం పొందటానికి తీసుకు రావటంలో ఎసెంబ్లి యొక్క హోదాను తక్కువగా చూస్తున్నారని నాకు అనిపిస్తున్నది, ఈ పద్ధతిని మార్చుకోవాలని పెక్కుసార్లు చెప్పటం జరిగింది. అయినా ప్రభుత్వం పాత పద్ధతినే రిపీట్ చేస్తున్నది. ఈ సందర్భంలో ప్రభుత్వదృష్టికి రెండు ప్రధాన సమస్యలను తీసుకురావాలనుకొంటున్నాను. ఈ ఏడాది ప్రభుత్వం రెండు తీవ్రమైన సమస్యలను ఎదుర్కొవలసి వచ్చింది. మొదటిది మన రాష్ట్రంలోని చాలా జిల్లాలలో చాలా ప్రళయంగా కలరా వ్యాధి వ్యాపించింది. రెండ వది అధికవర్షాలు కురవటంవల్ల చాలాపంటలు దెబ్బతిన్నాయి. ముందుగా మన రాష్ట్రం లోని పెద్ద పట్టణమైన విజయవాడలో కలరా వ్యాపించింది. అక్కడ కొన్ని చర్యలు తీసుకోవటం జరిగింది. తరువాత ఈస్ట్ గోదావరి, వెస్ట్‌గోదావరి, గుంటూరు జిల్లాలకు ప్రబలంగా వ్యాపించింది. ప్రజలంతా చాలా దీనావస్థలో పడ్డారు. ఒక్క పశ్చిమ గోదా వరి జిల్లాలో తణుకులో 60 మంది మరణించారు. నర్సాపురంలో 60 మంది మరణించారు. దువ్వలో 40 మంది మరణించారు. దాదాపు వెయ్యిమంది వరకూ ఒక్క పశ్చిమ గోదావరి జిల్లాలోనే మరణించారు. కలరా రావచ్చు, కొందరు చనిపోవచ్చు, కాని విచారించ వల సిన విషయం ఏమిటంటే వాక్సినేషన్ లేకపోవటం, ప్రివెన్టివ్ మెడిసిన్ లేకపోవటం, హాస్పిటల్స్‌లో మందులు, సలైన్ వాటర్ లేకపోవటం జరిగాయి. హాస్పిటల్స్‌లో బెడ్స్ వున్నా చాలక నేలమీద పడుకొనేపరిస్థితి ఏర్పడింది. నర్సాపురం, దువ్వ ప్రాంతాలనుండి ప్రజలు వెళ్ళిపోవటం కూడా జరిగింది. ఆ సమయంలోనే మన ఆరోగ్య శాఖా మంత్రి గారైన చల్లపల్లి రాజాగారికి కలరా మంత్రి అనేపేరు వ్యాప్తిలోకి వచ్చింది. ఇంజ

క్షన్స్‌కు భయపడే ప్రజలుకూడా ఇంజక్షన్ చేయించుకొంటే తగ్గుతుందనేఆశతో ఇంజక్షన్స్ కావాలని హాస్పిటల్స్‌కు వెడితే మా దగ్గర మందులు లేవు,మేము పైకి తెలియచేశాము. అవి ఇంకా రాలేదు, అని అక్కడివారు సమాధానం చెప్పటం తప్ప మరోమాట లేదు.

ఆఖరుకు, కలరా వ్యాపించిన 15 రోజులకు పశ్చిమ గోదావరి జిల్లాకు మందులు రావటం జరిగింది, అదైనా sufficient గా రాలేదు. కొద్దికొద్దిగానే వచ్చింది. అట్లాగే తూర్పుగోదావరిలో, బెజవాడలోకూడ జరిగింది. మనము ప్రతిసంవత్సరం ఇంత డబ్బు ఖర్చుపెడుతున్నప్పుడు, కనీసం preventive medicines అయినా సరిగా supply చేయటంలేదు. పైగా కలరా వచ్చిన తరువాత, injection తీసుకొవడం ప్రారంభించామంటె, అది 9 రోజులకుగాని effect లోకి రాదు. అందుచేత అనేక మందికి ప్రాణాలు పోతూఉంటె, చూస్తూఉండడం జరిగింది. సకాలములో preventive medicines అందుబాటులోలేని కారణమున, ఆఖరకు ఆ area అంతా కలరా వ్యాపించడం జరిగిందన్నమాట. ప్రజలకు తిండిపెట్టడం విషయంలోగాని, ఇళ్లుఇచ్చే విషయంలోగాని ఉద్యోగాలిచ్చే విషయములోగాని, ఎలా ఉన్నప్పటికినీ, కనీసం ఇటువంటి రోగాలు వచ్చినప్పుడు, మందులు ఇవ్వలేనటువంటి పరిస్థితి ఏర్పడినదంటె, అది Public Health శాఖయొక్క అసమర్థతనే తెలుపుతుందన్నమాట. ఈ విషయాన్ని ప్రభుత్వంవారు జాగ్రత్తగా ఆలోచించవలసిందని కోరుతున్నాను. ఈ కలరావ్యాధి బెజవాడలో బయలుదేరింది ; అక్కడనుంచి ఏలూరు రాజమండ్రి మొదలగు ప్రాంతాలంతా వ్యాపించింది. ఈ వ్యాధి ప్రబలంగా వచ్చింది. Protected water supply schemes మనము అనేకము వేసుకొన్నాము. కాని, అది కనీసం పట్టణాలలో ఉన్న ప్రజానీకానికి అందరికి కూడా supply చేయలేక పోతున్నాము విజయవాడలో దాదాపు మూడులక్షల జనసంఖ్య ఉన్నది. ఈ మూడు లక్షల ప్రజానీకానికి వచ్చేవేసవికాలానికి protected water supply చేసి తీరుతామని గత అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో మంత్రివర్యులు సెలవిచ్చినారు. హామీ యిచ్చినారుకాని ఆ హామీ గాలిలో ఉండి పోయింది, నేటికికూడా అక్కడ నీళ్ళకొరత తీరలేదు. ప్రధానంగా protected water supply లేకపోవడం వల్లనే ఈ కలరావ్యాధి వస్తున్నదనే సంగతి గమనించ వలసిందని కోరుతున్నాను. విజయవాడలో, ఎప్పుడో 50 ఏళ్ళ క్రితం నీళ్లు supply చేయడంకోసం, పైపులు వేశారు. ఇప్పుడు ఆ పైపులపైన, 3, 4, అడుగులు వరకు పొరవేసుకు పోయింది. పైగా చాలా పైపులేమో జాంఅయిపోయినాయి, అవన్నీ rust పట్టిపోయినాయి. దీనివల్ల బెజవాడ పట్టణంలో కలరానే కాకుంటే, జాండిస్ కూడ విపరీతముగా పెరిగిపోతుంది. Water Pressure సరిపోవడంలేదు. దీనికి మీరు

అదనంగా ఏదైనా ఆలోచించ వలసిందని మేము చెప్పితే : కొన్ని ఎక్కువ pressure ఇచ్చేటటువంటి పంపులు మేము ఏర్పాటు చేస్తామని చెప్పారు. సరే అది సాధ్యమని అనుకొన్నాను. కాని ఒకటే ఒకపంపు వేసిచూచి అదికూడ తీసివేసినారు. అందుచేతనే మొన్నబడ్జెట్ సెషన్‌లో బెజవాడ ప్రజలు నీళ్లులేకుండా బాధపడినారో, ఇప్పుడుకూడ అదే పరిస్థితిలో ఉన్నారు. కాని 30, 40, చోట్ల Boring Pumps వేశారు. అవివేసిన 15, 20 రోజులకే,ఆ partsఅన్నీపోయి నీళ్లులేనటువంటి పరిస్థితి ఏర్పడింది. ఈ విధమైన మంచినీళ్ల పరిస్థితి ఒక బెజవాడ పట్టణంలోనేకాదు. రాజమండ్రి, కాకినాడ, గుంటూరు, భీమవరం మొదలగు మునిసిపాలిటీలన్నిటిలోకూడ protected water supply కొరతఅనేటటువంటిది ప్రధానంగా ఉండటంచేత, ఈ రోగాలు అక్కడ ప్రబలంగా వస్తున్నాయి. పట్టణాలలోనే కాదు, పెద్దపెద్ద major పంచాయితీ గ్రామాలలో అంతాకూడ ప్రధానంగా ఈ protected water supply లేకపోవడం చేతనే, ఆ వ్యాధి వచ్చి, వరదలకొలది జనము చనిపోవడం జరిగింది. అంటువేత ఇతర, amenities ఎలా ఉన్నప్పటికినీ, కనీసం త్రాగడానికి మంచినీళ్ల అయినా ప్రజలకు అందజేయలేననే విషయం దృష్టిలో పెట్టుకొని ఈ Plan తో గాని లేకపోతే ఇంకొక Plan లో గాని దానికి తగిన ఏర్పాటు చేయ వలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ రకంగా మంచినీటి వసతి లేకపోవడంచేతనే కలరా పోరిడిన్ వ్యాధులు వస్తూఉంటే, మొన్న Medical Director గా వాడు ఒక ప్రకటన చేశారు, ఈ చనిపోయిన పారంగతు కలవచ్చి చనిపోయినారని అనుకోవడం లేదు. మెడ్రైయన్ అనేటటువంటిమలిపి పాఠాలతో వేస్తున్నాడు, మరుటి సంవత్సరములో అది కొలవతలో ప్రవహించి, ఆ నీరు త్రాగడంచేత, టైమేరియా వచ్చి ఎక్కువమంది మరణించారని ప్రకటించారు. అయితే వ్యవసాయంకొరకు మంచినీళ్లు వాడే మొత్తము వేరు. ఈ వ్యాధివచ్చినప్పుడు time వేరు పెరిగినప్పుడు ఎంట్రెమెన్ వల్లనే మరణించారని చెప్పడం అనేది ధర్మంకాదు. ప్రభుత్వంవారికి ఈనాడు అందిన లెక్కలు ప్రకారంగా, గ్రామాలలో చని పోయినవారిలో 70 percent కలరావ్యాధి వల్లనే చనిపోవడం జరిగిందని తెలుస్తున్నది, కాబట్టి ఈవిషయాన్ని ముఖ్యంగా గమనించి ఇటువంటి రోగాలు రాకుండా ఉండేటందుకుగాను Prevention Medicines, vaccine మొదలైనటువంటివి మునిసిపాలిటీలలోను, major పంచాయితీలలోను విరివిగా supply చేస్తూ, కనీసం Protected Water Supply చేసే దానికోసమైనా తగినటువంటి చర్యలు తీసుకోవలసిన అవసరం ఏర్పడినదని మీ ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకొని వస్తున్నాను. ఇదే సందర్భంలో ఇంకొక విషయం కూడా ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను. ఈసారి వరదలు చాలా ప్రళయంగా వచ్చినాయి కేవలం వర్షాలు కురిసి. మొదటిసారి వర్షాలు చాలాతక్కువ

అవడంచేత పంటలు పండవేమోనని భయపడినాము. కాని nature విరుద్ధంగా, పుండడంచేత, అకాలంగా చాలా వర్షాలు కురిసి చాలాప్రాంతాలు మునిగిపోవటం జరిగింది. అందులో ప్రధానంగా విశాఖపట్టణం జిల్లాలోను, తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల లోను చాలా విపరీతమైన నష్టం సంభవించింది. శారదానది వరదలువచ్చి సుమారుగా 50 వేలు ఎకరాలకు నష్టం ఏర్పడింది. ఒక వెయ్యి ఎకరాలవరకు ఇసుకమేట వేసింది, మూడు వేల ఇళ్లు పడిపోయినాయి. 3 కోట్ల రూపాయల పంట నష్టంవచ్చింది. దీనికి ప్రభుత్వంవారు, మంత్రిగారు, local officers కొంత relief ఏర్పాటు చేసినప్పటికీ, ఈ శారదా నదికి వరదలు ప్రతి మూడేళ్ళకు repeated గా రావడం జరుగుతున్నది. కనుక దీనికి ఏవైనా Permanent measures తీసుకోకపోతే అక్కడి ప్రజలు విపరీతమైన కష్టనష్టాలకు గురికావడమేకాకుండా, వారికి remission ఇచ్చి సహాయం చేయడం ద్వారా ప్రభుత్వము ప్రతి సారి కనీసం 10 లక్షల రూపాయలు ఖర్చు పెట్టి వలసి వస్తుంది. అందుచేత ఒక Permanent measure గా ఆనదికి ఆనకట్ట కట్టవలసిన అవసరం ఉన్నది. అది ప్రభుత్వము గుర్తించాలని మనవి చేస్తున్నాను. ఇదే సందర్భంలో అక్కడఇళ్లు కూలిపోతే 30 రూపాయలు relief క్రింద ఇచ్చారు. అది ఏమాత్రం సరిపోవడంలేదు. ఆ గ్రామాలలో తాటిచెట్లు, bamboos కూడ supply చేయవలసిన అవసరం చాలాఉన్నది. రెండవది ఇంత devartation జరిగినప్పటికి కూడ, special remission ప్రకటించలేదు. దానికోసం, ప్రభుత్వం పారు తక్షణం చర్యలు తీసుకొని ఈ జమాబందిలోగానే రివిన్యూ తీపార్టుమెంటు ద్వారా సరియైన అంచనాలు వేయించి special remission ఇవ్వవలసిన అవసరం ఉన్నదని మనవి చేస్తున్నాను. అట్లాగే కొల్లేరు ముంపువిషయం ఉన్నది. కొల్లేరు మునిగిపోవడంవల్ల రెండవపంట పూర్తిగా నష్టపోయింది. అలాగే గోదావరి పొంగడంవల్ల తెంకలన్నీ కూడ పూర్తిగా దెబ్బతిన్నాయి. మురుగు కాలవలన్నీ ముంపువేయడంవల్ల, చందలకొలది, వేలకొలది ఎకరాలు దెబ్బ తిన్నాయి. వాటి విషయంలో ప్రభుత్వము తగిన శ్రద్ధ తీసుకొని వారికి remission ఇవ్వడానికి ప్రత్యేకమైన ప్రయత్నం చేస్తారని మీద్వారా విన్నవిస్తున్నాను. పోతే, ఇక జిల్లాపరిషత్తుల వ్యవహారం తీసుకొన్నప్పుడు, అక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయుల విషయం గురించి అనేక సందర్భాలలో ప్రభుత్వానికి తెలియపరచడం జరిగింది. ఎన్నికలు అయిపోయిన తరువాత, ఆ ఉపాధ్యాయులు elections లో కష్టపడి పనిచేయలేదనే అనుమానంతో చాలామంది ఉపాధ్యాయులను transfer చేస్తున్నారు. అందులో ముఖ్యంగా పశ్చిమ గోదావరిలో గతమూడు సంవత్సరాలలో పండితులైన ఉపాధ్యాయులను rule, rhyme లేకుండా, transfer చేయడం జరిగింది.

మంత్రిగారు (చెన్నారెడ్డిగారు) ఒక D. O. వ్రాసిపంపినప్పటికి, middle of the school year లో చాలామందిని Transfer చేయడం జరిగింది. ఒకేరోజున, ఒక Teacher ను 2, 3 సార్లు transfer చేసిన ఉదంతాలు కూడా మా జిల్లాలో ఉన్నాయి. అందుచేత ఏదో బ్రతకలేక బడిపంతులు ఉద్యోగము అన్నట్లు, ఆ ఉద్యోగము చేసుకొంటూ ఉంటె, వారిమీద ఈ రాజకీయ నాయకులు తమ బలాన్ని చూపిస్తే, ఇకవారు పిల్లలకు చదువేమి చెప్పుతారు? ఏ రీతిగా ఉద్యోగము చేయగలుగుతారు? అందువల్ల ఇటువంటి రాజకీయాలు విద్యావిధానంలోకి ప్రవేశించకుండా ఉన్నప్పుడే, కాస్త విద్యాభివృద్ధి చెందుతుందని, మీ ద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. ప్రభుత్వం వారు ఈ విషయాన్ని serious గా తీసుకొని, ఈ మూడు మాసాలలో ఏయే Blocks లో ఎన్నెన్ని transfers జరిగినాయని, enquiry చేయిస్తే బాగుంటుందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

తరువాత Minor Irrigation గురించి చెప్పదలచుకొన్నాను. ఇప్పుడు మనము చాలా క్లిష్టపరిస్థితులలో ఉన్నాము. దేశరక్షణకు ఎక్కువడబ్బు వినియోగించవలసిన పరిస్థితిలో ఉన్నాము. దేశరక్షణకు చాలా ముఖ్యమైనది ఆహారోత్పత్తి. అలాగే పరిశ్రమలు కూడా. అటువంటప్పుడు, మనము కేటాయించిన మొత్తము అంతాకూడా minor irrigation projects కు ఖర్చుపెట్టవలసిన బాధ్యత ప్రభుత్వముమీద ఉన్నది. మైనర్ ఇరిగేషన్‌వర్క్స్ అన్నీ మనం తీసుకొని, వాటిని త్వరలో అమలు జరపగలిగితే ఎక్కువ ఉత్పత్తి చేయుటకు అవకాశం ఉంటుంది. రెండవ ప్రణాళికలోని ప్రాజెక్ట్సు తెలంగాణా మూసీనది క్రింద, ఇంకా కరీంనగర్ జిల్లాలో ఖమ్మంజిల్లాలోగాని మైనర్ ఇరిగేషన్ వర్క్స్‌కు ఎస్టిమేట్సు, ప్లాన్సుశాంక్షన్ కాలేదు. అటుపశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, కృష్ణాజిల్లాలలోని మెట్టప్రాంతాల్లో మైనర్ ఇరిగేషన్ వసతులున్నవి. కొన్నింటికి ఎస్టిమేట్సు ఆమోదించటం జరిగింది, Execution ప్రారంభంకాలేదు. ప్రధానంగా మైనర్ఇరిగేషన్‌వర్క్స్‌కు ప్రభుత్వం ఎక్కువడబ్బు కేటాయించి త్వరగా అమలు జరిగేట్లు చూడాలి. తద్వారా ఎక్కువ పంటలు పండించటానికి అవకాశం ఇవ్వాలి.

విద్యుచ్ఛక్తి సందర్భంలో ప్లానులో ఖర్చు పెట్టవలసినది వాడేసుకొనుట జరిగింది. ఉన్నవి wind-up చేస్తున్నారు. వ్యవసాయానికి సంబంధించి విద్యుచ్ఛక్తి సరఫరా తగ్గించడం మంచిదికాదు. మెట్టప్రాంతాలలో నూతులనుంచి నీరుతోడి పంటలు పండిస్తున్నారు. ఇంజన్సు పెట్టి తోడితే మొత్తము పంటలో సగభాగం దానికే ఖర్చయిపోతుంది.

విద్యుచ్ఛక్తి అయితే అంత ఖర్చుకాదు. అందువల్ల మెట్ట ప్రాంతాలలో నూతులకు వ్యవసాయం కొరకు విద్యుచ్ఛక్తి సరఫరాకు Priority యివ్వాలని కోరుతున్నాను.

హైవేస్ విషయంకూడా ముఖ్యంగా ప్రభుత్వ దృష్టికి తేవలసి యున్నది. national highways ప్రయాణాల దృష్ట్యానేకాకుండ ఇప్పటి ప్రమాదపరిస్థితులనుబట్టి కూడ రోడ్లు వెడల్పుగా, సరైనస్థితిలో ఉండవలసిన అవసరంఉన్నది. కాని ఇప్పుడు రోడ్లు చాల దుస్థితిలోఉన్నవి. కార్లలో ప్రయాణంచేసే మంత్రులకుకూడతెలుసు. అటు ప్రాంతంలో వర్షాలు కురిసినప్పుడు వీరవల్లినుంచి హనుమాన్ జన్‌క్షన్‌కు ట్రాఫిక్ ఆగిపోయినది. ఇప్పుడు నర్దుబాటు చేశారు. పూర్తిగా ఆ ఏరియాలో ఉన్నరోడ్లు remodel చేయాలి. వర్షాలు వచ్చిన తరువాత పశ్చిమగోదావరి జిల్లాలో హైవేస్ పూర్తిగా పాడై పోయినవి. మనస్టేటులో 20 కోట్లు ఉంటేగాని రోడ్లన్నీ బాగుచేయించటానికి వీలులేదని మంత్రిగారన్నారు. కాని అంతవరకు Patchwork అయినా చేయించవలసిన అవసరం ఉన్నది. ఈ highways works చేసే కంట్రాక్టర్సు చాల దారుణంగా చేస్తున్నారు. వారంతా ఏకమై టెండర్సుకు పోటీరాకుండ ఒకే టెండరు వచ్చేట్లు చూచుకొని, ఆ ఎస్టిమేట్సు ప్రకారం కంకర తోలటం, తారువేయడం సరిగా చేయకుండ వారిష్టమువచ్చినట్లు రోడ్ల నిర్మాణం చేయుటవల్ల ఆ రోడ్లు, వేసిన ఆరుమాసాలలోనే పోయే ప్రమాదం ఏర్పడుతోంది. ఈ రోడ్లకు మనం కోట్లు ఖర్చుపెట్టుతున్నాము. కంట్రాక్టర్సు మన ఎస్టిమేట్సు ప్రకారం మెటీరియల్ వేస్తున్నారో లేదో, సక్రమంగా పనులు చేస్తున్నారో లేదో చెక్‌చేసే బాధ్యత తీసికొని, అందుకు తగిన యంత్రాగం లేకపోతే చాలమోసం జరుగుతోంది. వేసిన 6 మాసాలకే రోడ్లు పోతున్నవి. రోడ్ల నిర్మాణం విషయంలో రాష్ట్రంఅంతా కుంభకోణం జరుగుతోంది. అందుకు ప్రభుత్వం తగిన శ్రద్ధ తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

ఈ హైవేస్‌లో పనిచేసే వర్కర్సును 216 మందిని తీసివేసినట్లు కడపజిల్లాలో 70 మందిని తీసివేసినట్లు తెలుస్తోంది అసలే రోడ్లు అధ్వాన్న పరిస్థితిలోఉంటే రోడ్లను maintain చేసే workers ను తీసేస్తున్నారు. చాలారోడ్లను జిల్లాపరిషత్తులకు hand over చేయుడవల్ల వర్కర్సులో నిరుద్యోగ సమస్య పెరుగుతోంది. ఈ స్టాఫ్‌ను కూడ పరిషత్తులకు వప్పగిస్తే బాగుండేది. లేకపోతే స్కెలెమన్‌లా రోడ్లు తయారయి, హెచ్చు డబ్బు ఖర్చుపెట్టితేగాని బాగుపడవు, అందువల్ల వర్కర్సును రిట్రెంచ్ చేయుట మాన్పించి వారినందరినీ జిల్లాపరిషత్తులో absorb చేసేట్లు ప్రయత్నం చేయాలని మనవి చేస్తున్నాను.

కరప్షన్ సమస్య ఉన్నది. ఈ ముఖ్య మంత్రిగారు పదవిలోకి రాగానే ఒక ప్రకటన చేశారు — "Clean administration" కు కృషి చేస్తామని చెప్పారు.

దానికి మేమంతదరం హృదయ పూర్వకంగా ఆహ్వానించాము. ఆవిధంగా ఆచరణలో జరుగుతుందని ఆశించాము. నేను ఒక కరప్షన్ కేసు ప్రభుత్వదృష్టికి తెచ్చాను. ఇరగవరం గ్రామంలో కరణం, మున్సబు, డిప్యూటీ తాసీల్దారు, తాసిల్దారు కలిసి రెండో పంటకై ఎకరానికి రు 36/ Cess అదనంగా వసూలుచేశారు. ఆ గ్రామస్థులు అమాయకులై నందున చెల్లించారు. ఆ కరణం ఎకరానికి రు. 36/.చొ॥న రసీదు ఇచ్చాడు. ఆ రశీదులు తెచ్చి గత అసెంబ్లీ సమావేశం సమయంలో ముఖ్యమంత్రిగారికి పిటీషన్ పెట్టాను, అది రెవిన్యూమంత్రిగారికి పంపారు. రెవిన్యూమంత్రిగారికి పిటీషన్ పెట్టాను. అది రెవిన్యూ బోర్డుకు పంపారు. వారు ఎటువంటి చర్య తీసుకోలేదు. ఒక నెలయిన తర్వాత వచ్చి రెవిన్యూ మంత్రిగారిని, రెవిన్యూబోర్డును కలుసుకొన్నాను.—అయినా చర్య తీసుకోలేదు. తర్వాత D.O. letters మంత్రిగారికి 2, రెవిన్యూబోర్డుకు 3,జిల్లా కలెక్టరుకు 6. D.O.lettersవ్రాశాను. చర్యతీసుకోలేదు; మళ్ళీస్వయముగావచ్చికలిశాను; తప్పక చర్య తీసుకొంటామన్నారు. ఒకసారి R.D O. ను ఎంక్వైరీకిపంపారు; ఆయన ఎంక్వైరీ చేసి పైలు తన వద్దనే పెట్టుకొన్నారు మొత్తం 7 D.O. letters వ్రాస్తే R. D. O. ఏమీ చేయలేదు. క్రొత్త కలెక్టరు వచ్చిన తరువాత కలుసుకుంటే P. A. ను పంపి ఎంక్వైరీ చేశారు. ఎంక్వైరీలో ఉన్నది. ఈ విధంగా రెవిన్యూ ఆఫీసర్సు involve అయిన కేసు ప్రభుత్వదృష్టికి తెస్తే, నేను M. L. A. గా ఉంటూ అనేక లెటర్సు వ్రాస్తేనే ఈ విధంగా చేస్తుంటే ఒక సామాన్యుడికి ప్రభుత్వ యంత్రాంగంద్వారా అన్యాయం జరిగినప్పుడు అతనికి ఏ విధంగా న్యాయం చేకూర్చగలరు? తర్వాత రెండవ పంటకు వీరు యివ్వకూడదని, వారిమీద పెట్టిన పిటిషన్ withdraw చేసుకోండని, ఆ గ్రామముమీద గ్రామమునస్తు, కరణం, తాసిల్దారు pressure ఇస్తున్నారు. ఒక specific case ప్రభుత్వదృష్టికి తెచ్చినప్పుడు వెంటనే తగుచర్య తీసుకోని పరిస్థితులలో ప్రజలు ఎన్ని ఇబ్బందులకు గురిఅవుతున్నారో ఆలోచించమని కోరుతున్నాను.

Law and Order విషయంచూస్తే అన్ని జిల్లాలకంటె ప్రధానంగా వరంగల్ జిల్లాలో అయిదారు హత్యాలలో 10, 15, ఘర్షణలు జరిగాయి. పోలీసువారు కేసెస్ను conduct చేయు విషయంలోను evidence సేకరించుటలోను కేసెస్ను పాడుచేస్తున్నారని తెలుస్తోంది. ఈ విధంగా law and order పాడవటానికి కారణం ఏమిటి? రాజకీయాలు, గ్రూపిజమ్వల్ల పోలీసుయొక్క అసమర్థతా?— ఈ విషయం పీరియడ్గా విచారించవలెనని మనవి చేస్తున్నాను,

బడ్జెట్లో social welfare grants కూడ ఉన్నది. మేము అనేక సందర్భాలలో హరిజనుల, గిరిజనుల, ఇబ్బందులను ప్రభుత్వదృష్టికి తెచ్చాము. పశ్చిమ గోదావరి

తూర్పుగోదావరి జిల్లా డెల్టాప్రాంతాలలో హరిజనులు ఇళ్లలేక చాల ఇబ్బందులు పడు తున్నారు. వారి విషయములో పదిపన్నెండు సంవత్సరాలనుంచి పెండింగులో ఉన్న files ఉన్నవి. వారు తలదాచు కొనేందుకు ఇళ్ళవసతికి అదనపుసొమ్ము కేటాయించాలని. ఆ డబ్బును వారికి సక్రమంగా అందజేయాలని మనవి చేస్తున్నాను.

12 సంవత్సరాలక్రితం తణుకుతాలూకా ఆరవల్లి గ్రామంలో హరిజనులకు ఇళ్ళస్థలాలు, శాంక్షన్ అయినవి. ప్రభుత్వమువారు వచ్చారు, భూమి కొలిచారు. కాని ఇంతవరకు ఆ గ్రామ హరిజనులకు ఇళ్లస్థలాలు ఇవ్వబడలేదు. ఈ విషయం నేను అనేకసార్లు ప్రభుత్వదృష్టికి తెచ్చాను. కాని ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్స్ అమలులోకి రావటంలేదు. సోషల్ వెల్ఫేర్ కార్యక్రమాలు, హరిజనుల ఇళ్లస్థలాల కేటాయింపు కార్యక్రమాలు అమలు జరగటంలేదు కలరావస్తే ముందు ఎటాక్ అయ్యేది హరిజన పేటలలో, మశూచివస్తే ముందు ఎటాక్ అయ్యేది హరిజనపేటలలో, వారి ఇళ్లు ఒకదానిప్రక్కన ఒకటి చాలా ఇరుకుగా ఉంటాయి. ఆ ప్రాంతమంతా స్లమ్ఏరియా అవటంవల్ల ఏ జబ్బువచ్చినా ముందు ఎటాక్ అయ్యేది అక్కడే. కాబట్టి ఆ హరిజనులకు ఇళ్లస్థలాలు వెంటనే కేటాయించ టానికి ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలని. దానికి సంబంధించిన పేపర్స్ తొందరగా డిస్పోజ్ ఆఫ్ అయ్యేటట్లు చూడాలని, వారికొరకు ఖర్చుపెట్టబడేడబ్బు వారికి సక్రమంగా అందునట్లు చూడాలని కోరుతున్నాను. ఎస్టేట్స్ వారి చేతుల్లో చాలా అడవి ఉన్నది. ప్రభుత్వం ఎస్టేట్స్ తీసుకొన్న తర్వాత ఆ అడవి కంట్రాక్ట్‌కు ఇవ్వటం జరగలేదు. అందు వల్ల అక్కడి కోయలకు, కొండరెడ్లకు నిరుద్యోగ సమస్య ఏర్పడింది వారు పనులు లేకుండా చాలా ఇబ్బందులు పడుతున్నారు. వారికి ప్రభుత్వం వెంటనే పనులు చూపించాలి. ఎస్టేట్ ప్రాంతంలోఉన్న కోయ రైతాంగానికి 8 సంవత్సరాలనుండి బకాయిలు ఉన్నవి. ఆ బకాయిలు ఒకేసారి వెంటనే వసూలు చేయాలని ప్రభుత్వం రెవిన్యూ ఆఫీసర్స్‌కు తాఖీ దులు ఇస్తున్నారు. వారు 8 సంవత్సరాల బకాయి ఇవ్వాలంటే—వారి భూమి అమ్ముకొన్నా సరిపోదు. ప్రభుత్వం వారి బకాయిలు పూర్తిగా రద్దుఅయినా చేయండి. లేదా, దఫాల వారీగానైనా వసూలు చేయండి. వెనుకబడిన కోయజాతులవారు వ్యవసాయం చేసుకో టానికై ఎట్టి నీటి సదుపాయాలు కల్పింపబడటంలేదు. మైనర్ ఇరిగేషన్ పనులు చాలా కొద్దిగా చేయిస్తున్నారు, చెరువు కట్టలు తెగిపోయాయి. పంటలు పోయాయి. కాబట్టి వారినుండి ఒకేసారి బకాయిలు వసూలుచేసే పద్ధతిని ప్రభుత్వం మార్చుకోవలసి యున్నది. హరిజనులసమస్య, గిరిజనులసమస్య ప్రభుత్వం ముఖ్యంగా దృష్టిలో పెట్టుకొని పరిష్కరించాలని కోరుతున్నాను. రైతాంగం పండించే ధాన్యంధర నెమ్మదిగా పడిపోతున్నది.

బెల్లంధర పడిపోతున్నది. రైతులు కొనుక్కొనే వస్తువుల ధరలుమాత్రం పెరిగిపోతున్నవి. సైకిల్ సామానులు, బ్లేడ్స్, సబ్బులు, తదితర జీవితావసర వస్తువుల ధరలన్నీ పెరుగుతున్నవి. కారణం—యుద్ధం అంటున్నారు. నెల రోజులక్రితం వంకాయలు బెండకాయలు వీశ 1-8-0 నుండి 2 రు. ల వరకు అమ్మారు. యుద్ధవల్ల ఎఫెక్ట్ కలిగినా కలగకపోయినా, ధరలు పెంచటానికి యుద్ధాన్ని ఒక సాకుగా చెబుతున్నారు. ప్రభుత్వం ధరలు పెరగకుండా కట్టుదిట్టాలు చేయవలసి ఉంటుంది. తణుకులో కిరసనాయిల్ ధర నాలుగణాలు ఉన్నది. ఒక్కసారి ముప్పావలాకు పెంచారు, నేను, తహశీల్దార్ పోయి ధరలెందుకు పెంచారని వర్తకుడిని అడిగితే " ఇక సరుకురాదని చెప్పారు ; అందువల్ల అట్లా అమ్ముతున్నానని " అన్నాడు. ఆయనకు వార్నింగ్ ఇస్తే తిరిగి ధరతగ్గించి ఒక అర్ధణా, అణా, అదనంగా ధరకు అమ్ముకొన్నాడు. అందువల్ల ధరలు పెరగకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది. రైతులు తమకాళ్ళమీద తాము ఆర్థికంగా నిలబడ కలిగేటట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. గ్రాంట్ నెంబరు 31 పబ్లిక్ వర్క్స్‌క్రింద మంత్రుల ఇండ్లలో ఎలక్ట్రిసిటీ ఫిటింగ్స్ వర్క్స్‌కొరకు ఒక లక్ష 70 వేల రు. కేటాయింపు ఉన్నది. నేటి నేషనల్ ఎమర్జెన్సీని దృష్టిలో పెట్టుకొని అందరూ — ముఖ్యంగా మంత్రులు — ఖర్చులు తగ్గించుకోవాలని నెహ్రూగారు చెప్పిఉన్నారు. కేవలం మంత్రుల ఇండ్లలో ఎలక్ట్రిసిటీ ఫిటింగ్స్ కొరకు లక్ష 30వేలు ఖర్చుపెట్టటం కొంతఎక్కువ అయిన విషయమని మనవి చేస్తున్నాను. ఖర్చులు తగ్గించుకొని పొదుపుచేసే విషయంలో ముందు మంత్రులు ఆదర్శవంతంగా ఉంటే, వారిక్రింద ఉన్న ఆఫీసర్స్, ఎం. ఎల్. ఏలు ఇతర ప్రజానీకం కూడ తమ ఖర్చులు తగ్గించుకొని పొదుపు చేయటానికి వీలవుతుందని మనవిచేస్తూ, మొదట మంత్రులనుండి ఆ ఇనిషియేటివ్ బయలుదేరాలని కోరుతున్నాను.

శ్రీ ఎల్. లక్ష్మణదాసు (పాతపట్నం) : అధ్యక్ష, ఆర్థిక శాఖామాత్యులు ప్రవేశపెట్టిన సప్లిమెంటరీ డిమాండ్స్‌ను బలపరుస్తూ కొన్ని ముఖ్యమైన సూచనలు చేయదలచు కొన్నాను. విశాఖ, శ్రీకాకుళం జిల్లాల మెట్ట ప్రాంతాలలో మైనర్ ఇరిగేషన్ వర్క్స్ యీనాడు ఎంత అవసరమో ప్రభుత్వం గుర్తించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈనాడు యీ యుద్ధసమయంలో మనం హెచ్చు ఆహారధాన్యాలు పండించు కోవలసిన ఆవశ్యకత ఉన్నది ఎకరానికి ఒకబస్తా అదనంగా పండించుకొంటే, మనం ఇతర దేశాలనుండి ఆ హా ర ధా న్యా లు దిగుమతి చేసుకొనే పరిస్థితి లేకుండాచేసి, యీ యుద్ధకాలంలో దేశానికి ఎంతో సహాయపడిన వారము అవుతాము. ఈ నాడు పంట హెచ్చు పండించుకోవటం యీ మైనర్ ఇరిగేషన్ వల్లనే సాధ్యమవుతుందని మనవి

చేస్తున్నాను. మనం పెద్దపెద్దప్రాజెక్టులు కడుతున్నాము. వాటి ఫలితం మనకు రావటానికి పది, ఐదేళ్లు పట్టవచ్చును. కనుక వాటికొరకు ఖర్చుపెట్ట దలచుకొన్నది కొంత తగ్గించి యీ మైనర్ ఇరిగేషనుకు హెచ్చుడబ్బు పెట్టి, పి. డబ్ల్యు. డి కి చెందిన స్టాఫ్ అంతా గ్రామాలకు పోయి అక్కడున్న చెరువుల మరమ్మతు గురించి శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. శ్రీకాకుళం జిల్లాలో హెచ్చుభాగం మైనర్ ఇరిగేషన్ మీద ఆధారపడిఉంది. అది జమీందారి ఏరియా అవటంచేత అక్కడ చెరువుల మరమ్మతు జరగలేదు. అక్కడ మైనర్ ఇరిగేషన్ వర్క్స్, సమితులకు పరిషత్‌లకు ఇచ్చామన్నారు. ముందు ప్రభుత్వం వాటిని మరమ్మతు చేసినతరువాత, మెయిన్‌టెనెన్స్ కొరకు సమితులకు పరిషత్‌లకు ఇస్తే బాగుంటుంది. ఇప్పుడు వాటి మరమ్మతు సరిగా జరగటంలేదు. ఒక చెరువుక్రింద ఐదారు వందల రూపాయలు ఖర్చుపెట్టినంత మాత్రముచేత సరిపోదు. ఒక్కొక్క రెవిన్యూ డివిజన్ ఏరియాకు ఒక్కొక్క ఎగ్జిక్యూటివ్ ఇంజనీరునువేసి ఇతరచోట్ల ఉన్నస్టాఫ్ నంతా అక్కడకు తరలించి యీ మైనర్ ఇరిగేషన్ వర్క్సుకు ప్రత్యేకమైన ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నాను. ఏవో టెక్నికల్ కారణాలతో ఇనాము జమిందారీ గ్రామాలలోని చెరువులు మరమ్మతు చేయకుండా ఉన్నారు. ఏవో టెక్నికల్ కారణాలతో ఆ గ్రామాలలోని చెరువులు మరమ్మతు చేయటానికి వీల్లేని పరిస్థితులు ఉన్నవి అని చెప్పి— వాటి మరమ్మతు మానివేశారు. అటువంటి రూల్సు ఏమైనాఉంటే, వాటిని రిలాక్స్‌చేసి, ఇనాం జమిందారీ గ్రామాలలోని చెరువులు మరమ్మతు చేయించాలని కోరుతున్నాను అక్కడ కేవలం వర్షం మీద ఆధారపడిన గ్రామాలలో బావులక్రింద పంటలు పండించుకొనే అవకాశాలు ఉన్నాయి. అటువంటి గ్రామాలలో ప్రజలకు సబ్సిడీవెల్స్ ప్రభుత్వం హెచ్చుగా ఇప్పించాలని కోరుతున్నాను. శ్రీకాకుళంజిల్లాలో అనేకమైన చిన్న నదులు ఉన్నవి. వంశధార, నాగావళి, మహేంద్రతనయ, బాహుక మొదలైనవి చాలా చిన్న నదులు ఉన్నవి. వెలయేర్లు కూడ ఉన్నవి. కాబట్టి అక్కడ పంపింగ్ స్కీమ్సు ఎంకరేజ్ చేసి వీటి సరఫరా సౌకర్యములు కలుగ జేయాలని నేను ప్రభుత్వాన్ని ప్రార్థిస్తున్నాను. మానియోజకవర్గానికి సంబంధించినంతవరకు ఒక విషయం మనవి చేయదలచు కున్నాను. మా పాతపట్నం తాలూకాలో జమీందారులు వేసినరోడ్లు ఉన్నాయి. 50 మైళ్ళ రోడ్లు ఉన్నాయి. అసెంబ్లీలో 10 సంవత్సరాలనుంచి ప్రతి సంవత్సరము budget పైన మాట్లాడినప్పుడు చెపుతున్నాను నేను ఒక నిర్ణయము చేసుకున్నాను. ఈ వేళ ఈ Supplementary emands సమయంలోచెప్పి మళ్ళీ ఈ విషయం నేను ఎత్త కుండా ఉండాలని నిర్ణయం చేసుకున్నాను. ముఖ్యమంత్రిగారు వచ్చినప్పుకూడ అక్కడ ఉన్నమనవంటి Hrghways Departmentను పిలిచి proposals పంపించండి

అన్నారు, పంపించారు. అవి department కు వచ్చాయి. Department కు వచ్చిన తరువాత ప్రభుత్వం 10 years' scheme, 20 years scheme ఉన్నది అన్నారు. జమీందారులు వేసినటువంటి రోడ్లు అవి. అంతకుముందు కార్లుకూడ సక్రమంగా నడుస్తున్న రోడ్లు metal roads వాటిని ఈ నాడు అశ్రద్ధవల్ల పాడుచేసుకుంటున్నాము. 10 ఏళ్ళ క్రిందట 50 వేల రూపాయలతో కావలసినవి. ఈవేళ 8 లక్షలు, 4 లక్షల రూపాయలు ఖర్చుపెట్టవలసి వస్తున్నది. ఇంకా రెండు ఏండ్లు ఆగే టట్లయితే ఆ రోడ్ల స్వరూపమేపోయి గడ్డలరూపం దాలుస్తుందేమో, అందుచేత ఆ రోడ్ల విషయంలో అశ్రద్ధ చేయవద్దని నేను ప్రభుత్వానికి ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను. మాతాలూకా ప్రజల దురదృష్టం. ప్రభుత్వానికి ప్రత్యేకంగా అక్కడ చేయకూడదని తలంపు లేకపోయినా ఎందుచేతనో చేయడంలేదు. సమితులు అని, పరిషత్తులని, పరిషత్‌లనుండి highways అని ఈ విధంగా ఒక్కొక్క department నుంచి ఈ 8, 4 ఏండ్ల నుంచి తిరిగాయి. ఆఖరికి పరిషత్‌కు వచ్చేటప్పటికి డబ్బులేదు కాబట్టి మేము చేయలేము అని పరిషత్ చెప్పినది అటువంటప్పుడు Highways department కు ఎందుకు యివ్వకూడదు? రమారమి 10 లక్షల రూపాయల రాబడి ప్రభుత్వానికి వస్తున్నది. అలాంటప్పుడు ఆ జమీందారు విడిచిపెట్టినరోడ్లు మరమ్మతు చేయడానికి శ్రద్ధ తీసుకోక పోవడానికి కారణం ఏమిటి? దానిని గురించి ప్రభుత్వం యోచనచేసి వెంటనే estimates తయారు చేయించాలి. లేదు అంటే నేను ఒక్కటే యివ్వాళ మనవి చేస్తున్నాను. వచ్చే సంవత్సరం budget లో కొంత allotment యిచ్చి చేయలేకపోతే, తరువాత ఈ విషయం ప్రభుత్వదృష్టికి తీసుకురాకుండా ప్రజలచేతనే ఆ రోడ్లు వేయించే కార్యక్రమానికి పూనుకుంటానని ప్రభుత్వంతో మనవి చేస్తున్నాను. అక్కడ ప్రజానీకంయొక్క మనస్సునుకూడ దృష్టిలో పెట్టుకోవాలి. వాళ్ళు చేయరు అని కాదు చేయించగలము. సమితులద్వారానో, పంచాయితీ బోర్డులద్వారానో, ప్రజలచేతనో చేయించగలము. కాని 10 ఏండ్లనుంచి ఈ ప్రభుత్వం అశ్రద్ధ చేస్తున్నదనే వాళ్ళ కోపానికి గురికావద్దు అని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. నా నియోజకవర్గం, పాత పట్టణంలో ఒక్క మేజర్ పంచాయితీకూడ లేదు. అన్నీ మైనర్ పంచాయితీకీ పాతపట్టణం తాలూకా head quarters. అక్కడ తాలూకా office కూడ లేకుంటే ముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారు ఒకసారి వచ్చి అక్కడఉన్న పరిస్థితులు గమనించి తమ చేతులతో పునాది రాయి వేశారు. మంచి భవనం తయారైంది. అన్ని హంగులతో కూడుకున్న తాలూకా ఆఫీసు తయారైంది. కాని తాలూకా head quarters కు electricity లేదు. రమారమి 20 మైళ్ళ దూరంలో చెక్కలిలో ఉన్నది. 50 గ్రామాలకు అందుబాటులో ఉన్నది.

మేము అప్లికేషన్ పెట్టుకుంటే 10% కావాలి అన్నారు. 10% వచ్చింది. వాళ్ళు వ్యవసాయానికి ఉపయోగించుకొని బాగుపడతాము అంటేకూడ అటువంటి ప్రాంతాలకు electricity యివ్వడం లేదు, అక్కడ రోడ్లు లేనందువల్ల ఆ ప్రదేశాలు చూడలేకనో మరే కారణంచేతనో వాటియందు ప్రత్యేక శ్రద్ధ చూపలేకపోతున్నారు. Chief Engineer గారికి కూడ మెమోరాండముల ద్వారా ఈ విషయాలన్నీ తెలియజేశాము. 20 మైళ్ల దెక్కలి నుంచి పాత పట్టణం వరకు వేసేటట్లయితే ఈ మధ్యలో 50 గ్రామాలు cover up చేయడమే కాకుండా చిన్న గడ్డలలో నూతులలో pumping sets పెట్టుకొని వ్యవసాయం చేసుకోడానికి ఉపయోగపడుతుంది. ఈ కోరికను ప్రభుత్వం మన్నించాలని కోరుతున్నాను.

4 కోట్లు రానీ, 5 కోట్లు రానీ, రైతాంగంమీద క్రొత్తపన్ను వేసుకున్నాం. రైతాంగం యొక్క ఆర్థిక పరిస్థితి సక్రమంగా లేకపోయినా, దేశ క్షేమం గురించి, దేశంయొక్క ఆదాయ వృద్ధి గురించి, యింకా అనేక కారణాలను బట్టి దేశాన్ని రక్షిస్తున్న రైతాంగముమీద పన్ను వేసినప్పుడు యితర వర్గాలమీద పన్నులు వేయవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నది. భయపడవలసిన పనిలేదు. పట్టణాలలో ఒక్కొక్కరికి నూరేసి, యాభైయ్యేసి యిళ్లు ఉన్నాయి. వాటిమీద ఎంత అద్దె వస్తున్నది? ఎంత లాభాలు వస్తున్నాయి అని గమనించి వాళ్లమీద ఎందుకు పన్ను వేయకూడదని నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. Sales Tax విషయంచూచినప్పుడు అనేక విధాలుగా పోతున్నది. దానినిసక్రమమైన మార్గంలో పూర్తిగా వసూలు చేయడానికి ప్రయత్నం చేస్తే 4, 5 కోట్లరూపాయలు అధికంగా వస్తుందనే విశ్వాసం ఉన్నది, Towns లో వర్షాలు ఉన్నాయి. Towns లో స్థలాలధర పెరిగిపోవడానికి కారణం ఆ owner యొక్క తెలివితేటలుకావు. ప్రభుత్వం అక్కడ ఏదో క్రొత్త industry పెట్టడంవల్ల ప్రభుత్వం ఆ పట్టణానికి ప్రాముఖ్యం యివ్వడంవల్ల ఎకరా 100 రూపాయలు ఖరీదుగల భూమి యివ్వాళ 50 వేల రూపాయలు, లక్షరూపాయలవరకు పెరిగినప్పుడు ఆ అదనపు సొమ్మును ప్రభుత్వం ఎందుకు స్వాధీనం చేసుకోకూడదు అని అడుగుతున్నాను. Additional tax, towns మీద ఎందుకు వేయకూడదు? Plans లో చూసినా; budget లో చూసినా పట్టణాలకు యిస్తున్న సౌకర్యాలలో ఎన్నోవంతు పల్లెటూళ్ళకు యిస్తున్నాము అనేది గమనించుకుంటే చాల బాధగా ఉంటుంది. అందరము పల్లెలనుంచి వచ్చిన ప్రతినిధులం అని చెప్పుకుంటూ ఉండేవాళ్ళమే. పల్లెప్రదేశాల నుంచి వస్తున్నాము అనుకుంటున్నాము కాని ఇక్కడ తయారు చేసుకుంటున్న budget యొక్క ఫలితాలన్నీ పట్టణాలే అనుభవిస్తున్నాయి. Electricity దీపాలు వెలిగించుకోడానికి పట్టణవాసులకే ఈ సౌకర్యం కలిగించాలా? పల్లెలకు వచ్చే ఇప్పటికి 10% ఉండాలి. 15% ఉండాలి అంటారు, వెనకబడిఉన్న ప్రదేశాలకు యివ్వాళ

యిస్తే ప్రతివారు ఉపయోగించుకుంటారు. దీపాలగురించికాదు. సౌకర్యాల గురించికాదు. వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకోడానికి electric power ను ఉపయోగించుకొని తమ యొక్క ఆర్థిక పరిస్థితులను బాగుచేసుకోడానికి సంసిద్ధంగాఉన్న వెనుకబడిన ప్రాంతాలలో ఉన్న రైతాంగానికి యివ్వండి అంటే 10% 15% అంటున్నారు. Electricity వేయడంవల్ల ఈ ప్రాంతాలలో వ్యవసాయం అభివృద్ధి చెందడమే కాకుండా ప్రజానీకం యొక్క సౌభాగ్యానికి మేలు అవుతుంది అనుకునేటప్పుడు Percentage ని దృష్టిలో పెట్టుకోకుండా ఆ రైతాంగానికి వీలు అయిన సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తిచేస్తూ ఈ అవకాశం కలుగజేసినందుకు మీకు ధన్యవాదాలు అర్పిస్తూ యింతటితో విరమిస్తున్నాను.

శ్రీ కె. అప్పల నాయుడు : అధ్యక్ష, Supplementary Demands ప్రవేశపెట్టిన సందర్భంలో కొన్ని విషయాలు తమద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువస్తున్నాను. ఈ అత్యవసర పరిస్థితులలో రాష్ట్రంలో వ్యవసాయరంగాన్ని చాల అభివృద్ధి చేయవలసి ఉన్నది. దీనికి minor irrigation పనులు శ్రద్ధతో, త్వరలో చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. మా విశాఖ పట్టణం జిల్లాగురించి కొన్ని విషయాలు మనవి చేయక తప్పదు. ముఖ్యంగా 4 తాలూకాలు శృంగవరపు కోట, విజయనగరం, భీమునిపట్టణం, విశాఖపట్టణం తాలూకాలు. ఈ ప్రాంతానికి ఒక ప్రాజెక్టు కావాలని గత 15 సంవత్సరాలనుంచి మేము చెప్పడం జరుగుతోంది. ప్రకాశం గారిని, సంజీవరెడ్డిగారిని, సంజీవయ్య గారిని కూడ తీసుకొనివెళ్ళి ఈ ప్రాజెక్టు తాలూకు స్థలం చూపించడం జరిగింది. వారు చూచి ఈ పని చేయడానికి మేము పూనుకుంటామని హామీ యివ్వడం జరిగింది. తామరపు వద్ద కడకొండగట్టు కావాలని మేము కోరుతున్నాము. దానిని గురించి యింత వరకు investigation కూడ జరగలేదు. నేను, భాట్టం శ్రీరామమూర్తిగారు ఇరిగేషన్ మినిస్టర్‌గారిని కోరినప్పుడు తప్పకుండా నేను estimate తయారు చేస్తాను. అని వారు శెలవివ్వడం జరిగింది.

నా నియోజకవర్గమునకు సంబంధించినంతవరకు కనీసం ఆరులక్షల రూపాయలు గనుక ఖర్చుపెట్టినట్లయితే 30 గ్రామాలకు పుష్కలంగా నీరు పుష్కలంగా చేయడం జరుగుతుంది. మాదలపల్లి సిస్టమ్‌కు సంబంధించి ఎస్టిమేట్సుకూడ తయారుచేశారు. లక్షముప్పయి అయిదువేల రూపాయలతో ఆ స్కీము పూర్తి అవుతుంది. దీనికి దిగువ 14 గ్రామాలకు నీరు పుష్కలంగా అందుతుంది. దీనిని గమనించి వెంటనే ప్రభుత్వం వెంటనే యీపనికి పూనుకోవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా తాటికోరు, పాలంకి మొదలగు గ్రామాలకు చెందిన వేలాది ఎకరాలకు పుష్కలంగా నీరు అందుతుంది. భీమునిపట్నం

తాలూకాలో దిలోదాచనక అనే గడ్డవుంది. ఆ బానవమేట పట్టణంవలన అక్కడి రైతాంగం చాలా యిబ్బందులకు గురిఅవుతున్నారు. ఈ విషయం ప్రభుత్వదృష్టికి తీసుకావడం జరిగింది. కుశలవాడ, బాకురపాలెంవద్ద రెండుకొండలున్నాయి. ఆ రెండుకొండల నడుమ గజ్జనగడ్డ అనే ఒకగడ్డ ప్రవహిస్తున్నది. ఆ ప్రక్కనవున్న గ్రామాలవారికి యింత వరకు చోడి, జొన్న, గంటితప్ప వరి తెలియదు. రెండులక్షల రూపాయలతో అక్కడొక ప్రాజెక్టు నిర్మించవచ్చునని అంచనావేశారు. దానిని గూర్చి కూడ పరిశీలించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇంతకుముందు నేను చెప్పినట్లుగా లక్ష, లక్షయాభైవేల రూపాయలతో పూర్తి అయ్యేప్రాజెక్టులు నాలుగైదు వున్నాయి. వాటిని యీ మూడవపంచవర్ష ప్రణాళికా కాలములోగా పూర్తిచేయవలసిందిగా కోరుతున్నాను. ప్రభుత్వం నుండి గ్రాంట్లువచ్చే విధానములో జమీందారీ ప్రాంతాలకు కొంత యిబ్బంది కలుగుతున్నది. అక్కడ కొంతవరకు ప్రత్యేకంగా చూడవలసి వున్నదని మనవిచేస్తున్నాను. వందల సంవత్సరాలగా రిపేర్లు చేయని వనరులు అనేకం అక్కడ వున్నాయి. వీటిని గూర్చి ప్రత్యేకంగా ఆలోచించి ఎక్కువ డబ్బుల కేటాయించవలసిందిగా మరొకసారి ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. వున్నయ్య (చీపురుపల్లి) : అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు ప్రతిపాదించిన సప్లిమెంటరీ డిమాండ్సును బలపరుస్తూ, యీ సందర్భములో రెండు ముఖ్య విషయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకురాదలచుకున్నాను. మన ఆంధ్ర యూనివర్శిటీ యొక్క ప్రాముఖ్యము అందరికీ తెలిసినదే. సైంటిఫిక్ రిసెర్చి విషయములో ఆంధ్ర యూనివర్శిటీ ముందంజ వేసినది. భారతదేశములోని ముఖ్యమైన యూనివర్శిటిలో యీ విషయము యీ రంగమునకు సంబంధించి, ఎంతో పేరు ప్రఖ్యాతులు సంపాదించినది ఆంధ్ర యూనివర్శిటీ. ఇక్కడ సూక్లియర్ రిసెర్చి లాబ్స్‌కును, డెవలప్ మెంటుకు సంబంధించి సప్లిమెంటరీ డిమాండ్సులో ప్రొవిజన్ కల్పించినందుకు నా సంతోషాన్ని తెలియజేస్తున్నాను. అలాగే యితర విషయాలకు సంబంధించి కూడ ఆంధ్ర యూనివర్శిటీకి ఎక్కువగా గ్రాంటులను ప్రభుత్వం యివ్వాలని కొంతమంది సెనేటర్స్ అభిప్రాయ పడుతున్నారు. ఇరతవరకు మనం ఇస్తున్నది చాలదు. ఆంధ్రయూనివర్శిటీ అభివృద్ధివిషయములో ప్రభుత్వం యింకా శ్రద్ధ తీసుకోవాలని, ఇతోధికంగా గ్రాంట్లను యివ్వాలని మనవిచేస్తున్నాను.

ఈమధ్య ముఖ్యమంత్రిగారు శ్రీకాకుళం జిల్లాకు పర్యటనకు వచ్చారు. అప్పుడు వారు గవర్నమెంటు ఆర్ట్స్ కాలేజీని సందర్శించారు. హాస్టల్ ఏర్పాటు చేసుకొన వలయని అక్కడి విద్యార్థులు, ఉపాధ్యాయులు ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేశారు. దానికి

ప్రత్యేకమైన ప్రొవిజన్ ఏర్పాటుచేయడం అవసరమని మనవిజేస్తున్నాను. వారికి అక్కడ ఇదివరకే ఒక లక్షరూపాయలు వుంది దానిని హాస్టల్ నిర్మాణానికి వినియోగించ వచ్చు వని ప్రభుత్వం పర్మిషన్ యిస్తే సరిపోతుంది. ముఖ్యమంత్రిగారు యీ విషయములో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వెంటనే వారికి పర్మిషన్ యిస్తే వచ్చే సంవత్సరానికైనా అక్కడ విద్యార్థులకు హాస్టల్ వసతి కలుగుతుంది. ప్రభుత్వం దీనిని వెంటనే దృష్టిలోనికి తీసుకుంటుందని ఆశిస్తున్నాను.

ఆ సమయంలో ముఖ్యమంత్రిగారు గవర్నమెంటు గరల్స్ హైస్కూలునుకూడ సందర్శించారు. అక్కడ విద్యా విషయాలను చూసి వారు సంతృప్తిని వెలిబుచ్చారు. అక్కడ వారికి ఒక బిల్డింగులేదు. ముఖ్య మంత్రిగారికి వారు తమ అవసరాన్ని తెలియ జేసుకున్నారు ముఖ్యమంత్రిగారు కూడ వారికి వాగ్దానం చేశారు. వచ్చే విద్యా సంవత్సరం లోపల ఒక భవనం వారు నిర్మించుకునే విధంగా తగు ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం కలగ జేయవలసినదిగా కోరుతున్నాను.

ఇంకా శ్రీకాకుళం డిస్ట్రిక్టు హెడ్‌క్వార్టర్సు హాస్పిటల్ విషయమున్నది. ఆ హాస్పి టల్‌కు సంబంధించి సరియైన ప్రొవిజన్ ఏమీ బడ్జెట్టులో చూపించడం లేదని హాస్పిటల్ అధికార్లు అంటున్నారు. లాండ్ ఎక్విజిషన్ పని జరుగుతున్నట్లున్నది గాని భవనాల నిర్మాణానికి సంబంధించి బడ్జెట్టు ప్రొవిజన్ కనబడడం లేదని, హాస్పిటల్ అధికార్లు చెబు తున్నారు. దీనికి సంబంధించి యథార్థపరిస్థితి ఏమీ మాకు తెలియదు. ఇప్పటినుండి అయినా ఆ విషయంలో ప్రభుత్వం తగు శ్రద్ధ తీసుకుని తగుబడ్జటు ప్రొవిజన్‌కల్పించి కృషి సాగించ వలసినదిగా ప్రార్థిస్తున్నాను. ఇంతకుముందు మిత్రులు అనేకమంది ఎలిమెంటరీ పాఠశాల ఉపాధ్యాయుల గూర్చి చెప్పారు. శ్రీకాకుళం జిల్లాలోని ఎలిమెంటరీ పాఠశాల ఉపాధ్యాయు లకునంబంధించి మాత్రం అటువంటి ట్రాన్స్‌ఫర్స్ ఏమీ జరగడంలేదని మనవి జేస్తున్నాను. వారు కోరిన ప్రకారమే అక్కడ ట్రాన్సఫర్స్ జరుగుతున్నాయి. మా జిల్లా పరిషత్తు పనిచేయడం ప్రారంభించి నప్పటినుండి అటువంటి వేమీ జరగడం లేదని జిల్లా పరిషత్తు తరపున ఇక్కడ మనవిజేస్తున్నాను అయితే సమితులకు సంబంధించి కొన్ని చిక్కులు ఏర్పడుతున్నాయి. అక్కడక్కడ కొన్ని ఆర్‌బిట్రరీ ట్రాన్స్‌ఫర్స్ జరుగుతున్నట్లుగా తెలుస్తు న్నది. ప్రభుత్వంకూడ వీటికి ఏమీ చేయలేని నిస్సహాయ పరిస్థితిలో వున్నది. విద్యా శాఖాధికారులకు, సమితి అధికారులకు కోఆర్డినేషన్ లేకపోవడంవల్లన ఇటువంటివి జరుగు తున్నా యనుకొంటున్నాము. ఆవిధంగా గాకుండా అన్ని విషయాలను దృష్టిలోపెట్టుకొని కో-ఆర్డినేషన్ చేస్తూ జాగ్రత్తగా పరిపాలన సాగించవలసిందిగా విద్యాశాఖవారికి ఉత్తర్వుల్లు

యిస్తే బాగుంటుంది. ఈమధ్య నేను డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్‌తో మాట్లాడి నప్పుడు వారు యిందులో తామేమీ చేయలేక పోతున్నామన్నారు, కో-ఆర్డినేషన్ సాధించ డానికి ప్రయత్నించాలి. మేము ఏమి చెప్పినప్పటికి వాటికి ప్రాధాన్యత వుండడం లేదని విద్యాధికార్లు అంటున్నారు. ప్రభుత్వం యీ విషయాన్ని జాగ్రత్తగా గమనించి తగు చర్యలు తీసుకొన వలసినదిగా కోరుతున్నాను.

శ్రీకాకుళం జిల్లా పరిషత్తువారు ఎలిమెంటరీ పాఠశాలల నిర్మాణం సందర్భంలో శ్రద్ధ తీసుకున్నారు. చాలభాగం సమితులు ఏర్పడినా యింకా కొన్ని నాన్‌బ్లాక్ ఏరియాస్‌గానే వున్నాయి మూడు సంవత్సరాలక్రిందట ఎలిమెంటరీస్కూలు బిల్డింగు నిర్మాణం కోసం గట్టి శ్రద్ధ తీసుకొని కార్యక్రమం ప్రారంభించడానికి పూనుకున్నారు. నగంవరకు బిల్డింగ్సు కట్టేటప్పటికి యికమీదట కట్టడానికి వీలులేదని ప్రభుత్వంనుంచి ఉత్తరువులు వచ్చాయి. కొత్తబిల్డింగులు కట్టడంలేదు. కాని నగంవరకు కట్టినవికూడ కంప్లీట్ చేయకపోతే జిల్లా పరిషత్తుకు డిస్కౌంటిట్ వస్తుంది. కంప్లీట్ కాబోతున్న స్టేజిలో వాటిని ఆపేయడం బాగా లేదు. దీనిని గురించి జిల్లాపరిషత్తువారు ప్లానింగు డిపార్టుమెంటుకు తెలియజేయడం, దానికి సంబంధించిన మంత్రులతోకలసి మెమోరాండాలుకూడ సమర్పించడం జరిగింది. ముఖ్య మంత్రిగారికికూడ జిల్లాపరిషత్తు తరపున మెమోరాండం సమర్పించడం జరిగింది. ఆపిన బిల్డింగ్స్ కంప్లీట్ అయ్యేవరకైనా గ్రాంట్సు యిప్పిస్తే బాగుంటుంది. ముఖ్యమంత్రిగారు తగు శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. సెకండరీ ఎడ్యుకేషను విషయంలోగాని, ఎలిమెంటరీ ఎడ్యుకేషను విషయంలోగాని—బిల్డింగ్స్ కంప్లీట్ చేయడానికి తగు ఎలాట్‌మెంటు చేయాలని కోరుతున్నాను.

రూరల్ వాటర్ సప్లయి స్కీమ్‌క్రింద శ్రీకాకుళం జిల్లాలో డ్రింకింగ్ వాటర్ సప్లయి వుండేది. ఆ స్కీమ్ క్రిందనే ఆ జిల్లాలో నూతులు ఎక్కువగా వచ్చాయి. శ్రీకాకుళం జిల్లాలో కొంత ఉద్దానం ఏరియావుంది, కొంత సీ కోస్ట్ వున్నది. అక్కడ నూతులు ఏర్పాటు చేయటానికి వీలులేదు. ఒక్కొక్క నూతికి 30, 40 వేలు అయితేగాని మంచినీటి సదుపాయం జరుగదు. సమితిగాని, జిల్లాపరిషత్తుగాని ఆ కార్యక్రమం చేపట్టడానికి వీలులేదు. ప్రభుత్వం యీ విషయం ప్రత్యేకంగా దృష్టిలో వుంచుకొని ఒక ప్రత్యేకస్కీమ్ ఏర్పాటుచేసి ఉద్దానం, కొండల ఏరియాకు డ్రింకింగ్‌వాటర్ సప్లయి చేయించాలని కోరుతున్నాను. మైనరు ఇరిగేషనుగురించి మిత్రులు లక్ష్మణదాసుగారు చెప్పారు. ముఖ్య మంత్రిగారికి మా జిల్లాలోని పరిస్థితులు తెలుసు. ఎస్టేటు ప్రాంతం అది. డైవర్షన్స్ కూడా ఎక్కువగా పండించవలసిన ఆవసరం వుంటుంది. మైనరు ఇరిగేషన్ ఫెసిలిటీస్

—టాంక్ రిపేర్సు జరిపించాలి. సమితి ఆ కార్యక్రమం తీసుకోవాలంటే సంవత్సరానికి 4—5 వేలకుమాత్రమే ప్రొవిజను యిచ్చారు. ఒక్కొక్క టాంకు రిపేరుకు 1—2 వేల రూపాయలవుతుంది. కాబట్టి మైనరు ఇరిగేషన్ అలాట్‌మెంటు ఎక్కువ చేయాలి. మైనర్ ఇరిగేషన్ ఛానల్స్‌కు బడ్జెట్ అలాట్‌మెంటు జరిగివున్నది. అదికూడ యింకా హెచ్చు చేస్తే చాల సంతోషం. టాంక్సు రిపేర్సు విషయంలో శ్రద్ధవహించాలి. శ్రీకాకుళం జిల్లాలో మైనర్ ఇరిగేషన్ ఛానల్స్ నిర్మాణంకూడ సక్రమమైన పద్ధతిలో జరిపించటంలేదు. కొన్ని కాంప్లికేషన్స్ వస్తున్నని. అందుకు సంబంధించి ప్రభుత్వం ప్రత్యేకమైన ఉత్తరువులు జారీచేసింది. అందుకు నా సంతోషం వెలిబుచ్చుతున్నాను. పూర్వంవలె కాకుండా కొన్ని జోన్స్ ఏర్పాటుచేసి వర్క్ డిస్ట్రిబ్యూట్ చేశారు, చాల సంతోషం. ఇకమీద నెనా డబ్బు ఎక్కువగాయిచ్చి, యీ కార్యక్రమం యితోధికంగా ముందుకు తీసుకు పోవడంలో శ్రద్ధ తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ. జి. లచ్చన్న : అధ్యక్ష సప్లిమెంటరీ డిమాండ్సు ప్రతియేటా వస్తూనే వుంటాయి, ఇప్పటికి మనకు స్వాతంత్ర్యమొచ్చి 15 సంవత్సరాలైంది. రెండు పంచవర్ష ప్రణాళికలు పూర్తి చేసుకున్నాము. బడ్జటులు, సప్లిమెంటరీ బడ్జటులు పాస్ చేసుకుంటున్నాము, ఆంధ్రప్రదేశ్ మనదేశం మొత్తంలో ధాన్యాగారమని పేరుపొందినది. కాని వరదలువచ్చి పదహారణాల పంటపండే మంచి భూములుకూడ దెబ్బతినడం, మరి కొన్నిప్రాంతాలలో సెలయేర్లు లున్నప్పటికీ కూడ వీరు అందని పరిస్థితులువుండి పంటలు దెబ్బతినడం జరుగుతూనే వుంది. ఫ్లడ్స్ గురించి యీనాడు రూలు 74 క్రింద కొంతమంది గౌ. సభ్యుల ప్రశ్నలు, మంత్రిగారిచ్చిన సమాధానాలు వున్నాయి. వరదల గురించి ప్రతి సంవత్సరం కొన్నిలక్షలు ఖర్చు అవుతూనే వుంది. ఛానల్లు ఛచ్చినప్పుడు చక్కగా పండే ప్రాంతాలలోని పంట దెబ్బతినకుండా వ్యుండడానికి ఒక స్థిరమైన కార్యక్రమం ఏర్పాటు చేసుకొని అమలు చేయడానికి ప్రయత్నించక పోవడం చాల విచారకరమైన విషయం. ప్రభుత్వం శ్రద్ధ తీసుకొని యిట్టిపని చేస్తే ప్రతిసంవత్సరం ఫ్లడ్ రిలీఫ్, డామేజస్‌కు యిచ్చే నష్టపరిహారం మున్నగు ఖర్చులు తగ్గుతాయి. ఈ రికరింగ్ ఎక్స్‌పెండిచర్ ప్రభుత్వానికి లేకుండాపోతుంది, అయితే డబ్బు ఎక్కడనుంచి ఒకసారి తెచ్చిపెట్టగలము అన్నవాళ్ళు ప్రభుత్వం అంటున్నదని కాదు, నిజంగా డబ్బు సమస్య వున్నది. కాని దానిని పరిష్కారం చేసుకోడానికి కొన్ని మార్గాలాలోచించాలి. చిన్న చిన్న మధ్యతరగతి ప్రాజెక్టుల్ను మైనర్ ఇరిగేషను, డెవలప్‌మెంటు ప్రాజెక్టులు కల్పించినట్లయితే ఆ ప్రాంతాలకు చెందిన రైతులు ఒకశ్మ్రుక్రింద లోన్స్ యివ్వమంటే తప్పకుండా యిస్తారు. క్రొత్తగా వీటివనర్లిచ్చినప్పుడు ప్రభుత్వం ఒక పాలసీగా డెవలప్‌మెంటు ట్యాక్సు వేస్తూనేవుంది.

ఆవిధంగా వా రంగీకరించినప్పుడు ఆ స్కీమ్ను చేకవ్ చేస్తున్నాము, ఇటువంటి స్కీము ప్రవేశపెట్టినట్లయితే వేగంగా అభివృద్ధి చేసుకోడానికి వీలుంటుంది. క్రిందటి బడ్జటు సమయంలోకూడ నేనీ విషయం మనవి చేశాను. ప్రభుత్వం దానిని గురించి యింతవరకు తగిన శ్రద్ధ తీసుకోకపోవడం విచారకరం. దేశంలో అత్యవసర పరిస్థితు లేర్పడ్డాయి. దేశ రక్షణకు మిలిటరీ కార్యక్రమాలు ఎంత అవసరమో అంత కనీసం ఆ తరువాత ప్రధాన అవసరం అధిక ఆహారోత్పత్తి అని కేంద్రప్రభుత్వం పదేపదే ప్రచురణ చేస్తున్నది, ప్రచారం చేస్తున్నది, ప్రకటనలు చేస్తున్నది.

ఇటువంటిసందర్భంలో కేంద్రప్రభుత్వంద్వారా అధికాహారోత్పత్తికి ఎంతవరకు వీలయితే అంతవరకు మనంసహాయంపొందాలి. అవసరమయితే ఇరిగేషన్ అభివృద్ధికి అయ్యే ఖర్చును మనం రుణరూపంలో ప్రజలనుంచి తీసుకుని దాని తీర్మానం క్రింద డెవలప్ మెంటు పన్నుగావచ్చే డబ్బును ముదరాఇచ్చే పద్ధతిలో వ్యవహారంచేస్తే ఉపయోగంగా ఉంటుందని మరొకసారి మనవి చేస్తున్నాను, మైనర్ ఇరిగేషన్కు సంబంధించి responsibility జిల్లాపరిషత్తులను పంచాయితీ సమితులకు transfer చేయడంలో కొన్ని బాధలున్నాయనే విషయం మేము గమనించినామని క్రిందటిసారి బడ్జెటు చర్చలలో మంత్రిగారు సెలవిచ్చారు. ఉన్నాయనే విషయాన్ని గుర్తిస్తూ దానిని సంస్కరించడానికి ఇంతవరకు ప్రయత్నం చేయలేదు. రెవెన్యూ కలెక్షన్లు చేయడం ప్రభుత్వం చేతుల్లోఉంది. మేజర్ పి. డబ్ల్యు. స్కీములకు వేరే ప్రభుత్వ డిపార్టుమెంటు ఉంచి Taken over estates లో పి. డబ్ల్యు.- డిపార్టుమెంటువల్ల సకాలంలో పని జరగడంలేదని ప్రభుత్వం అంగీకరిస్తూనే ఉన్నది. దానికి కారణాలు ఏవో చెబుతున్నారు. మైనర్ ఇరిగేషన్ వ్యవహారాలలో పంచాయితీ సమితులకు జిల్లాపరిషత్తులకు responsibility ఇచ్చినప్పటికి అక్కడ ఏర్పాటు చేసిన ప్రొసీజర్వల్ల కేటాయించిన నిధులవల్ల నూటిలో ఒక అంశమైనా బాధ్యతలను నిర్వహించ లేకపోవడం, అధికాహారోత్పత్తికి దెబ్బతగలడం జరుగుతున్నది. దానిని సంస్కరించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయకపోవడం విచారకరం. అటువంటి ప్రయత్నం చేయాలి. లాండ్ రివెన్యూ కలెక్షన్లకు సంబంధించి మైనర్ ఇరిగేషన్కు నీటి వనర్లకు సంబంధించి responsibility ఒక్కరి చేతులలోఉంచేనే కారణంకు న్యాయం జరగడానికి అవకాశం ఉంటుంది. లేకపోతే లాండ్ రివెన్యూ కలెక్టు చేసేవాళ్ళు మాకు బాధ్యతలేదు, రిపేర్సుతో మాకు నిమిత్తంలేదు. ఇస్తావా లేకపోతే జప్తుచేయనా అని చెప్పే సంఘటనలు, ఆందోళనలు మన రాష్ట్రంలో జరుగుతూనే ఉన్నాయి. రెండు responsibilties ఒకరిచేతుల్లో ఉండేటట్లు తగినచర్య తీసుకోవాలని మనవి చేస్తున్నాను. ఎలక్ట్రిసిటీ విషయంలో మిత్రులందరు చెప్పారు. ప్రత్యేకంగా మేము

ఏదైనా శ్రీకాకుళంజిల్లా గురించి చెబితే ప్రతిపక్షంలోని లచ్చన్న చెప్పేమామూలు మాటలే అని ఆర్థికమంత్రిగారు అనవచ్చు. ముఖ్యమంత్రిగారు అనవచ్చు. ఇప్పుడే విన్నారుకదా లక్ష్మణ దాసుగారు, పున్నయ్యగారుచేసిన వుపన్యాసాలు, వారు ప్రతిపక్ష సభ్యులుకారు. అధికార పక్ష సభ్యులు; అనాదినుంచి భక్తి విశ్వాసాలతో అధికార పక్షంలో ఉన్న వారుకూడా చూ పనులు జరగడం లేదు, అన్యాయం జరుగుతోంది అని మొరపెట్టుకుంటుంటే ప్రభుత్వాన్ని విమర్శించడానికి చెప్పే మాటే అని మంత్రిగారు అనడానికి ఆస్కారంలేదని మనవిచేస్తున్నాను. తాలూకా కేంద్రాలన్నింటికి ఎలక్ట్రిసిటీ సప్లై చేయాలనేది ఈనాటిది కాదు. వెనుకటి ఆంధ్రరాష్ట్రం నుండి ఉంది. హైడ్రో ఎలక్ట్రిసిటీ సప్లయి చేయడానికి అవకాశంలేని తాలూకా కేంద్రాలకు డీసెలు ఇంజన్లద్వారా అయినా సప్లయిచేయాలని పాలసీ పెట్టుకుంటే, లక్ష్మణదాసుగారు పది సంవత్సరాలైనా పూత పట్టణానికి దిక్కూ మొక్కూ లేదని చెప్పుకోవలసిన అవసరం వస్తోందంటే ఉపేక్ష ఉందోలేదో పరిశీలించాలని కోరుతున్నాను. ఉపేక్ష ఉంది; లేకపోలేదు. ఎలక్ట్రిసిటీ విషయంలో కొంచెం ఉదారంగా ఆలోచించాలి. దానికికూడా డబ్బుసమస్య ఉంది. ఇవి ఆదాయం వచ్చే స్కీమ్సు. కేంద్రప్రభుత్వం అలాట్ మెంట్లు ఇవ్వలేక పోవచ్చును. మనవద్దకూడా ఆస్కారం లేకపోవచ్చు. ఇరిగేషన్ విషయంలో చెప్పినట్లుగానే ఎలక్ట్రిసిటీ డెవలప్‌మెంటుకు కూడా ప్రజలనుంచే కొంత వడ్డీకి అప్పు తీసుకుని అందువల్ల వచ్చే ఆదాయం నుంచి రుణం తీర్చే ఏర్పాటుచేస్తే ఇరిగేషన్‌కు మాదిరిగానే ఎలక్ట్రిసిటీ డెవలప్ మెంటుకు అవకాశం ఉంటుందనే నా విశ్వాసం. దానిని గురించి ఆలోచన చేయాలి. డబ్బులేదనే కారణం చేత ఇరిగేషన్, ఎలక్ట్రిసిటీ అభివృద్ధిని కొరత కానివ్వకుండా, ప్రత్యేకంగా ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ముఖ్య మంత్రిగారు రెండవదఫా ముఖ్యమంత్రి కాగానే clean-administration ఇస్తామని పార్టీ విభేదాలకు మురాతత్వాలకు ఆస్కారంలేని విధంగా నిష్పాక్షికమైన పరిపాలనా పద్ధతిని ఆచరణలో పెట్టడానికి సర్వ విధాలా ప్రయత్నం చేయగలనని చెప్పారు. మూడుకోట్లమంది ప్రజలు ఉత్సాహంతో మురాతత్వాలు, పార్టీతత్వాలు పరిపాలనా విధానంలో పోతాయని సంతోషించారు. ప్రకటన ప్రకటనతోనే ఉండిపోయింది. కాని ఆచరణలోనికి రాలేదని చెప్పడానికి విచారిస్తున్నాను. ఉదాహరణలు చెప్పాలంటే చాలా ఉన్నాయి. నాకు ఇచ్చినది కొద్ది time. మచ్చుకు శ్రీకాకుళం జిల్లా పరిషత్తు వ్యవహారం చెబుతున్నాను. గుంటూరుజిల్లా పరిషత్తు చైర్మెన్ విషయంలో క్రొత్తగా ఎన్నుకోబడాలని ఆర్డరు వేసారు. శ్రీకాకుళంజిల్లా విషయంలో ఎన్నుకోబడతుండానే ఆర్డరు వేసారు. దానిపై హైకోర్టులో writ ఉంది. కాబట్టి చర్చించడానికి అవకాశం లేదు. ఆగస్టులో stay ఇచ్చారు. వైస్‌చైర్మెన్ కాంగ్రెసుపార్టీవారే. ముఖాతత్వం

ఎక్కడ వచ్చింది అని అనవచ్చును. మురాతత్వం ఉందోలేదో నేను చెబితేవారికి కష్టంగా ఉండవచ్చు. Stay order ను vacate చేసుకోడానికి జరిగే ప్రయత్నాలలో వైస్ చైర్మెన్‌కు చార్జి ఇవ్వకుండా పరిపాలన స్తంభింపచేశారు. ఉపాధ్యాయులులేక పిల్లల చదువులు దెబ్బతిన్నాయి. ఈ విషయంలో నేను ఒక మెమోరాండంను ముఖ్యమంత్రిగారికి అందచేశాను. మురాతత్వంతో వ్యవహరిస్తున్నారనుకునే అవకాశం ప్రజలకు కలుగుతోందా లేదా అనేవిషయం ప్రభుత్వం దీర్ఘంగా ఆలోచించవలసి ఉంది. చెప్పాలంటే అనేకం ఉన్నాయి. ఇటీవల సోంపేట తాలూకాలో వరదలవల్ల చాలా నష్టం కలిగింది. 300 కు పైగా ఇండ్లు కూలిపోవడం, నాలుగువేల ఎకరాలకు పైగా పంటవస్తున్న పొలాలు మూడునాలుగు రోజులు నీటిలో మునిగిపోయి రుషిగడ్డ గ్రామాలలో చేలు కుళ్ళిపోయి కంపుకొట్టడం, చివరకు పశువులకుకూడా పనికిరాకుండా పోయేపరిస్థితి ఏర్పడింది. Relief ఇవ్వడానికి ప్రభుత్వం రిపోర్టులు అడగడం జరిగింది, కాని relief తొందరగా అందటానికి తగిన ప్రయత్నం జరగడంలేదు. Famine relief code గురించి పరీక్ష చేస్తున్నట్లు ఇటీవల పత్రికలలో వచ్చింది. 16 సంవత్సరాలై మనకు స్వతంత్రం వచ్చింది. Famine reliefకు కాకుండా famine రాకుండామనం Code సవరించుకోవలసిఉంటుంది.అందుకు తగిన చర్యలు తొందరగా తీసుకోగలరని అనుకుంటున్నాను. ముఖ్యమంత్రిగారు Social Welfare Portfolio తీసుకోనందువల్ల దీనికి కొంత ప్రాముఖ్యత వస్తుందని ఉమ్మడి మద్రాసు రాష్ట్రంనుంచి వస్తున్న దీనికి ఎవరినో ఒకరినివేస్తే చాలుననే భావం పోతుందని ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధ తీసుకుంటుందని ఆశించాము. ఫలితం సమానంగాను అభివృద్ధి లేదు సరికదా ఉన్నదికూడా తరిగిపోతోంది. ప్రస్తుత ముఖ్యమంత్రిగారు అధికారంలోనికి రాగానే కమ్యూనల్ జి.వోను నేను గౌరవిస్తాను, ఆచరణలో పెడతాను అని ప్రత్యేకంగా స్పష్టమైన statement ఇచ్చారు. ఈ రోజున ప్రశ్నలలో 559 జి. వో గురించి ప్రశ్నిస్తే ఎన్ని ప్రమోషన్లు అయినవని అడిగితే కొన్ని డిపార్టుమెంటులలో అయినవని తెలియచేసి all those promoted have since been reverted అని చెప్పారు. ఇక్కడ రెండేపాయంట్లు ఉన్నాయి, జి. వో. న్యాయంగా ఉందా లేదా అనేది ఒకటి, జి. వో. ఉండగానే దానివల్ల లాభం పొందినవారికి లాభంలేకుండా చేయడానికి ప్రత్యేకమైన చర్యతీసుకోవడం రెండవది. ప్రమోషన్లు అనేవి అర్హతఉన్నవారికే ఇస్తున్నారు కాని back ward class అయినంత మాత్రాన ప్రతివారికి ప్రమోషన్లు స్కాలర్‌షిప్పులు ఊడిపడడంలేదు.

Backwand Class విద్యార్థి అయి ఉండి ఆయన తగిన పరీక్షకు తూర్పుని అవసరమైన మార్కులూ తెచ్చుకొని పాసైతే పేదవాడు అనే సర్టిఫికేటు తెచ్చుకుంటే

యిస్తారు. అర్హత ఉన్నవారికి ప్రొమోషను ఉందిగాని అర్హతలేనివారికి కాదు. అర్హత ఉందని రుజువు చేసుకున్నవారికి backward class కాబట్టి ప్రత్యేకంగా ప్రోత్సాహం యివ్వాలనే ఉద్దేశ్యములో ప్రొమోషను యిచ్చి దానివల్ల అన్యాయం జరుగుతున్నదని భావించినప్పుడు ఆ జీఓను రద్దుచేయండని వినయపూర్వకంగా మనవిచేస్తున్నాను. సోషల్ జస్టిస్‌ను ప్రొవైడ్ చేయడానికి యిచ్చిన జీఓను అడ్డుపెట్టేబదులు దానిని పూర్తిగా రద్దు చేయడం మంచిదని మాత్రం మనవి చేస్తున్నాను. ఆసుపత్రులు, ఇండస్ట్రియల్ డెవలప్ మెంటు గురించి మనవిచేశాను. మూడు కార్పొరేషన్లు ఏర్పాటుచేసి మేజరు, మీడియం, స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్‌లో చివరదానికి సంబంధించినంతవరకు బాగా వెనుకబడిన ప్రాంతాలను దృష్టిలోపెట్టుకొని ఏ ప్రాంతంలో ఏ చిన్న పరిశ్రమ పెట్టడానికి వీలుంటుందో వాటికి స్కీములు తయారుచేసి phased programmes ఏర్పాటుచేస్తే దానివల్ల ఎక్కువ ఉపయోగం ఉంటుంది. భారత ప్రభుత్వం వెనుకబడిన ప్రాంతాలలో పారిశ్రామిక అభివృద్ధికోసం కొంత మొత్తాన్ని కేటాయిస్తున్నారని తెలిసింది. దానిని అన్ని ప్రాంతాలకు అందేటట్లు చూడాలి. కొబ్బరి, జీడి పరిశ్రమ శ్రీకాకుళం ప్రాంతంలో ఎక్కువగా ఉంది. North east corner లో ఉన్న జిల్లాలవి. అక్కడ కొబ్బరి, జీడి పరిశ్రమను ఆధునిక పద్ధతిలో అభివృద్ధిచేయడానికి ప్రత్యేకమైన స్కీములను ఏర్పాటుచేయాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. రామలింగం (జనగామ్) : అధ్యక్ష, ఆర్థికమంత్రి గారు ప్రవేశపెట్టిన డిమాండులను బలపరుస్తూ కొన్ని సూచనలను యిస్తున్నాను. ముఖ్య మంత్రిగారు మార్చి నెల అయిన తరువాత బడ్జెటును ప్రవేశ పెట్టినప్పుడు హరిజన శాసన సభ్యులను పిలిపించి స్కాలర్షిప్పులు, సోషల్ సర్వీసెస్ డిపార్టు మెంటువారియొక్క డిమాండుకు సంబంధించిన వాటి విషయాలు చర్చించి కొన్ని సవరణలను తీసుకొని వస్తామని చెప్పారు. నేను మొన్న సోషల్‌సర్వీస్ డిపార్టుమెంటుకి పోయినప్పుడు backward classes వారికి P. U. C. P. O. C., B. A. చదువుకునే పిల్లవారికి స్కాలర్షిప్పులు యీ సంవత్సరం దొరకడం లేదని చెప్పారు. అందుచేత వారి పరిస్థితులలో కొంతస్తబ్ధత ఏర్పడినది. కాబట్టి ఈ నందర్భంలో మన రాష్ట్రప్రభుత్వం భారత ప్రభుత్వం వారికి సిపార్సుచేసి backward classes వారి పిల్లలకు తప్పకుండా స్కాలర్షిప్పులు రావడానికి ప్రయత్నం చేయాలని మనవి చేస్తున్నాను. అదేకాకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెనుకబడిన తరగతులకు రాష్ట్రస్కాలర్షిప్పులు కూడా కొన్ని యిస్తున్నారు. వాటిలో P. U. C. P. P. C. చదువుకున్న పిల్లలకు token గా 100 రూపాయలు 110 రూపాయలు కేటాయించి యిస్తున్నారు ఇది చాలా తక్కువ. కాబట్టి చదువుకున్న పిల్లలకు భారత ప్రభుత్వం

స్కాలర్షిప్పులు దొరకనితీరుగా యింతకుముందు జరిగింది. కనీసం హాస్టల్సులో బోర్డర్సుగా లేనివారికి కొంతడబ్బు కేటాయించి యివ్వకపోతే వారి జీవితం కుంటుపడుతుంది. చదువు లేకుండాపోతారు. అదేకాకుండా తెలంగాణాలో హరిజన హాస్టల్సు చాల తక్కువ ఉన్నాయి. ఈవిషయం ముఖ్యమంత్రిగారికి మనవిచేసుకున్నప్పుడు తప్పకుండా చేస్తామన్నారు. కాని మార్చినెల దాటి డిసెంబరులోకి వచ్చినప్పటికీ యింతవరకు తెలంగాణాలోని హాస్టల్సు పెంచలేదు కనీసం ఉన్న హాస్టల్సులో పిల్లలసంఖ్యకు 20%, 10% ఎక్కువ పిల్లలనైనా చేర్చుకొనడానికి ఆదేశమైనా ప్రభుత్వంనుంచి రాలేదు. ఈ విషయంలో సోషల్ సర్వీసెస్ డిపార్టుమెంటువారు తగు శ్రద్ధతీసుకుంటారని ముఖ్యమంత్రిగారు ఆలోచిస్తారని నాకు ఆశ ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో చర్మ పారిశ్రామికులు చాలమంది ఉన్నారు. రెండు సంవత్సరాల క్రిందట ఒక బోర్డుపేస్తామని హరిజన శాసనసభ్యులను ఒక కమిటీవేసి దేశం అంతా త్రిప్పారు, తొమ్మిదివేల రూపాయలు ఖర్చయినది. రెండు పంవత్సరాలనుంచి Khadi and Village Industries Board వంటి బోర్డును వేసి ఒక కోటి రూపాయిలు కేటాయించి దేశంలోని చర్మపరిశ్రమను పూర్తిగా చర్చించిన తరువాత యింతవరకు ఒక పైసకూడా ఖర్చుపెట్టలేకపోయినాం. మొన్న మొన్న మరల అది ఒక అడ్వయిజరీ బోర్డుగా మారింది. అడ్వయిజరీబోర్డు అంటే వారికి పవర్సు ఉండవు. ప్రభుత్వం తోక్యం కలిగించుకోవచ్చు. ఇంతకుముందు 1960-61 లో ఒక బిల్లు ప్రవేశపెట్టడానికి అప్పటి ముఖ్యమంత్రిగారు ఆలోచించారు, దానికి రీజియనల్‌కమిటీ కూర్చుంటే ఆదినం బిల్లు పూర్తిగా పాసయ్యేది. ఒక Statutory body ఉంటే సక్రమంగా పోయి గ్రామాల తిరిగి దేశంలో ఉన్న చర్మపరిశ్రమను క్షుణ్ణంగా బాగుచేస్తారని ఆశఉండేది. మరల అడ్వయిజరీ బాడీని వేస్తే non-officials కు సమయం చిక్కదనే అనుమానం ఉంది. కాబట్టి త్వరలోనే ఒక Statutory body ని తీసుకువచ్చి బాగుచేస్తారని నాకుఆశ ఉంది. Hand loom Industry కి 3 కోట్ల 50 లక్షల రూపాయలు మూడవప్లానులో యిస్తామన్నారు. దానికి ఒక అడ్వయిజరీబాడీని వేసి సంవత్సరం మూడునెలల తరువాత మొన్న విన్నది ఏమంటే మరల ఒక అడ్వయిజరీబోర్డును వేశారంటున్నారు. కొంతమంది హరిజనులకు ప్రాతినిధ్యం యిచ్చారు. హరిజనులు చాలవరకు వల్లగొండ, ఆదిలాబాదు కరీంనగర్, కర్నూలు, కడప, అనంతపురం జిల్లాల్లో ఉన్నారు. వారిసగటించి మూడుకోట్లు ఖర్చుపెడుతున్నప్పుడు వారిప్రాతినిధ్యం లేకపోతే నష్టం కలుగ తుంది. కాబట్టి ఈ విషయం ధర్మంతో క్షుణ్ణంగా ఆలోచించవలసినదిగా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. సోషల్ సర్వీసెస్ డిపార్టుమెంటుకి వెళ్ళినప్పుడు మీకు మూడవప్లాను క్రింద ఉన్న స్కీములను పూర్తిగా Cut చేస్తున్నారని, స్కాలర్షిప్పులు ఏమీ లేకుండా చేస్తున్నారని విన్నాను. దేశంలో

బీదతనం పూర్తిగా హరిజనులలోనే ఇమిడి ఉన్నది. భారతప్రభుత్వం 15 సంవత్సరాల నుంచి ఎక్కువడబ్బు కేటాయించి వారిని ముందుకు తెస్తున్నది. దానిని కుంటుపరిచితే ముందంజ వేయలేము. అంతాకలిసికోటి రూపాయలు ఖర్చుపెడుతున్నాం. అది పెద్దది కాదు. కాబట్టి వారికిచ్చేది cut చేయకూడదు. ఆ విధముగా వారి ఆర్థికస్థోమతు పెంచాలి. హరిజనులు కొన్ని చిన్నపరిశ్రమలు పెట్టుకొనడానికి చర్మపరిశ్రమ, చేనేత పరిశ్రమలు కూడా వారికే సహాయం చేస్తారని నాకు ఆశఉంది. సోషల్‌సర్వీసు డిపార్టు మెంటుకు సంబంధించినవన్నీ సమితుల, పరిషత్తుల క్రిందవుండి పనిచేయాలని అంటు న్నారు. Land Acquisition కు సంబంధించి ఒక్క land కూడ acquire కాలేదు. ఈ land వుండాలని ఒక పెద్దమనిషి అంటాడు. ఇంకొక land వుండాలని ఇంకొక పెద్దమనిషి అంటాడు. వారే ప్రెసిడెంటు, వారే సెక్రటరీ. 4 గురు మెంబర్సు వుంటారు. వీరంతా ఆ land వారికి సంబంధించినదని చెపుతూ వీలులేదని ఆనడముచ ఇవి acquire కాకుండా పోతున్నవి, కనుక ఆ డిపార్టుమెంటును పుంచి హరిజనులకు మేలు చేస్తారని అనుకొంటున్నాను. భూముల పంపిణీ మరల కుంటుపడుతున్నది. భూమి మీద కబ్జావున్నవారు ఖాస్‌చేస్తున్నట్లయితే అటువంటి భూములు హరిజనులకు ఇవ్వ డానికి ప్రయత్నము చేయాలని నా మనవి. పహానీ అమలు చేయకుండా పెట్టేదానిలో వీరి పేరు లేకపోతే తీసివేస్తారు. ఒకవైపున production ను ఎక్కువ చేయాలని చెపు తున్నారు. 10 సంవత్సరాల క్రిందట ఏకుసాలు ఖాన్ క్రింద భూములు ఇచ్చాము, అలాగే ప్రభుత్వము ఇప్పుడు కూడ ఆలోచించాలని మనవి చేస్తున్నాను. నా నియోజకవర్గములో 35 సంవత్సరాల క్రితము ఒక మొరంరోడ్డు వేశారు. Metal చేయలేదు. జనగాం నుంచి సిద్దిపేటకు కలుస్తుంది. ఆ రోడ్డుమీద బస్సులు ఎలానడుస్తున్నవో అర్థము కావ డములేదు. ఆ బస్సులలో ప్రయాణముచేస్తే మరునాటికి వీపు కాచుకోవలసి వుంటుందని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్ష, అదనపు కిస్తు విధించినపుడు కొంత ఆందోళన చేశాము. కాని దేశములోవున్న ప్రమాద పరిస్థితులవలన విరమించాము. ఈ సందర్భముగా రేపల్లెలో పరుచూరు వెంకటరత్నంగారు ఉపవాసము చేస్తున్నారు. ఉప వాసము విరమించాలని వారిని ఈ సభద్వారా కోరుతున్నాను. ఆంధ్ర యూనివర్సిటీలోమా క్లియర్ ఫిజిక్సుకు సంబంధించిన ఒక కొత్తశాఖను ప్రారంభించడానికి 25 లక్షలు కావలసి వస్తుందేమో, ఎంత కావలసి వచ్చినా మొత్తము మీద రు 100/— లు token grant గా అడిగినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. కేంద్రప్రభుత్వము దీనిలో సగము వరకు ఇస్తుందేమో, దాని కొరకు ప్రయత్నము చేస్తారని నా విశ్వాసం. మనకు వచ్చేటప్పుడు

ఎవరు ఊరుకొంటారు ? కాబట్టి దానికికూడ ప్రయత్నం చేయాలని నా మనవి. ఇండియాలో ఇంకొక రెండు ఆటమిక్ పాంట్సు పెట్టాలని నిర్ణయించారు. హయర్ కమిటీవారు శ్రీశైలం చాల ముఖ్యమైన కేంద్రము అని అన్నారు. కాని నిర్ణయాలు ఇంకొకవిధముగా జరిగినవేమో అనే భయంగా వుంది. కేంద్ర ప్రభుత్వము మీద పత్తిడితెచ్చి ఒక ఆటమిక్ ప్లాంటు శ్రీశైలం ఏరియాలో పెట్టడానికి ఆమోదమును సాధించాలని కోరు తున్నాను. దేశములో వచ్చిన అవసర పరిస్థితులదృష్ట్యా industrial development జరుగు తున్నది. మనము భారతదేశానికి మధ్యలోవున్నాము. ఏ ప్రమాదమురాదు. కనుక మనకు ఎక్కువ ఇండస్ట్రీస్ వచ్చేదానికి ప్రయత్నం చేయాలని నా మనవి. Diesel Engine Factory విషయము ఏమి అయినదో తెలియదు, అదికూడ ప్రయత్నం చేసి తీసుకొని రావాలని మనవి చేస్తున్నాను. సైనిక పారశాలలను ఎక్కువ చేస్తున్నాము అని అన్నారు. రక్షణకోసముచేసే ప్రయత్నాలను బలపరచడమే కాకుండా త్యాగాలుకూడ చేస్తారని నా విశ్వాము. దేశభక్తితో పనిచేసే వారందరిని రక్షణ కమిటీలలో చేర్చుకొనే దానికి ఆ కమిటీలను విస్తృత పరచాలని కోరుతున్నాను. National Integration సమయములో కృష్ణా గోదావరి నీటి వివాదము తీసుకొంచే దేశములోని ఆవేశము మరొక దారిన పడుతుంది. కనుక మూడవ ప్రణాళికలోవున్న కార్యక్రమాలను అమలు జరుపుకొని గుల్హాతీ కమీషన్ రిపోర్టును యుద్ధానంతరం వరకు నెట్టివేస్తే బాగుంటుందని మన ముఖ్య మంత్రిగారు చెప్పారు. సంతోషించాము. ఎందువల్లనో తెలియదుకాని మైసూరు ముఖ్య మంత్రి విజలింగప్పగారు పెద్ద స్టేటుమెంటు ఇచ్చి basic point కి వెళ్ళారు. 1951 ఒడంబడిక చెల్లటానికి వీలు లేదు అని అన్నారు. దానిమీద మన ముఖ్యమంత్రి గారు ఇతర విషయాలకన్న ఈ విషయము చెప్పడము చాల ఆశ్చర్యముగా వున్నదని అన్నందుకు వారికి అభినందనలే కాకుండా పూర్తిగా వారివెంట వున్నాము అని మనవి చేస్తున్నాను. మైసూరు ప్రభుత్వము 1250 కూసెక్కుల నీరు అడిగినది. కాని కృష్ణలో వున్న నీరు 1715 T. M. C. feet. గోదావరిలోవున్న నీరు 2500 T. M. C feet. కృష్ణకు నీరు గోదావరి నుంచి తీసుకొని రమ్మనమని సలహాలు చెప్పారు. ఆ విధముగా తీసుకువచ్చి 1000 T. M C. అయినా వారికి ఇవ్వవలసినదని చెప్పారు. ఇది అంతా గులాహ్వతీ కమీషన్ రిపోర్టుమీద ఆధారపడి చెప్పారు. కాని ఇచ్చంపల్లి దగ్గర 65 T. M. C. ని గోదావరి నుంచి 211 T. M. C. ని మొత్తము 300 T.M.C. ని తీసుకొని రమ్మనమని అన్నారు. అవకాశముఉందా లేదా అనేది వేరు. వారికి మొత్తము 1000 T. M. C. feet ఇస్తే ఇతర రాష్ట్రాలవారికి ఎమీ లేకుండా పోతుంది. ఆశవుండ డము న్యాయమే. కాని అది నిరాశఅవుతుందేమో అని మనవి చేస్తున్నాను. తక్కువ

రాష్ట్రాలు దెబ్బతింటాయి. సముద్రములో నీరు కలపవద్దు అని చెప్పారు. అదే మనము చెప్పాము. వివాదముతో అన్ని రాష్ట్రాలు వచ్చినపుడు తమ అభిప్రాయము చెప్పలేక reference కోసము జంకి వెనుకకు పోయారు. ఇవాళ కమిటీని వేశారు. 225 T.M C feet కృష్ణనీరు అరేబియా సముద్రములో కలుస్తున్నదని, 21 T M. C. feet Bay of Bengalలో కలుస్తోందని గుల్జారీలాల్ నందా చెప్పినది దానిని ఆపడానికి ఆంధ్రప్రభుత్వము మైసూరుతో కలుస్తున్నది. కాని ఇది అంతా మహారాష్ట్ర ప్రభుత్వము చేస్తున్నది. ఎప్పుడూ పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలి. ఇంకా నీరు ఉంటే electricityకొరకు ఉపయోగించవచ్చు, వృధాచేయ కూడదని ఒప్పుకొంటున్నాను. ఇంకా "Schemes Which contemplate diversion of Krishna Basin water for purposes of power generation into the Arabian Sea also have to be dropped so long as there is no sufficient water for irrigation, for the thirsty and famine ... ." అని అన్నారు. అందుకు తప్పకుండా ప్రయత్నించమనండి. ఆంధ్రాస్టేటు పూర్తిగా వారి వెంట వుంటుంది. "So long as there is no sufficient water for irrigation in the first year in the famine stricken areas, it is not morally justified to make the position worse by diverting the wather into the sea" అనే మాటలను మేము ఒప్పుకొంటున్నాము. కేస్‌ఫర్ బాక్‌వర్డ్ ఏరియాస్ (case for backward areas) అని వారే అన్నారు. "The Chief Minister observed that the fact that certain States have had the advantage of history and that they commenced their irrigation projects earlier than ours should not permanently damage the interests of the peoples and prosperity of the thousands of people living in the backward famine stricken areas." అని అన్నారు. Famin stricken areas అని సెంట్రల్ గవర్నమెంటు ఒక జాబితా తయారుచేసి అన్నిరాష్ట్రాలకు పంపింది. దానిలో ఆంధ్రలో వైశాల్యంలో 60 పర్సంటు జనాభాలో 50 పర్సంటు బాక్‌వర్డ్ ఏరియాఅని చెప్పారు. మైసూరు వైశాల్యంలో 33 పర్సంటు జనాభాలో 35 పర్సంటు బాక్‌వర్డ్ ఏరియా అని, మహారాష్ట్ర వైశాల్యంలో 20 పర్సంటుఅని, జనాభాలో 16 పర్సంటు అనిచెప్పారు. అలా చూచినప్పటికీ ఆంధ్రప్రాంతంలోవున్న బాక్‌వర్డ్ ఏరియాకు ప్రయారిటి ఇవ్వవలసినా అది ఆంధ్రప్రాంతానికే చెందవలసివుందని మనవిచేస్తున్నాను. వారు బీజాపూరుకు అన్యాయం జరిగిందని చెబుతున్నారు. బీజాపూరుకు అన్యాయం జరిగినా అందుకు కారణం ఆంధ్రులు మాత్రంకారు. అది ఎవరు జరిపారో చెబుతాను. వారినే జ్ఞాపకం చేసుకోవల

సిందని కోటుతున్నాను. బాంబేస్టేటు విభజన అయి బీజాపూరు ఏరియా మైసూరు స్టేటులోనికి వెళ్లినప్పుడు మైసూరుస్టేటులో కొయినా ప్రాజెక్టుకు కావాలని కృష్ణనీటిని వాడారు. అలా వాడినప్పుడు ఎవరినీరు పోతుందని అడిగిలే మైసూరు ఇంజనీర్లు, మహారాష్ట్ర ఇంజనీర్లు ఇద్దరూ కూర్చుని ఈ క్రింది మాటలు చెప్పారు. "The Bombay Engineers stated that the water to be stored in the Koyna dam will have to come out of an allocation of Krishna water to the Mysore State." మైసూరు ఇంజనీర్స్ ఎగ్రీడ్ (Mysore Engineers agreed) అని అన్నారు. మైసూరు ఇంజనీర్లు వెళ్ళి మహారాష్ట్రికు కావలసిన నీరు మేము ఇస్తున్నామని చెప్పి ఇప్పుడు మనం అన్యాయం చేశామనటం న్యాయంకాదు. వారు ఔట్ ఆఫ్ ది ఎలోకేషన్ ఆఫ్ కృష్ణావాటర్ (Out of the allocation of Krishna water) అని అన్నారు. అంచె మహారాష్ట్రివుండంగా ఇచ్చిననీరు 1951 ఎగ్రిమెంటు ఒప్పుకొంచేకాని ఎలోకేషన్ అనేది రాదు, అయితే వారు మైసూరు రాష్ట్రం అసలు ఒడంబడికను ఒప్పుకోలేదు అని చెప్పారు. మైసూరు రాష్ట్రానికి నీటికి మొట్టమొదటి రోజుల్లో సంబంధం లేదనేది జ్ఞాపకం పెట్టుకోవాలి. వారు చెప్పిన దానిలో "Hon. Sri K. C. Reddy, Chief Minister of Mysore stated that so far as the Krishna river basin was concerned, Mysore had certain agreement with the Madras and Hyderabad. The new Government might take note of the ... ..." అని ఉన్నది. ఇదివరకు కృష్ణ పై నిర్మించుటకు ఒప్పుకొన్న ప్రాజక్టులు, తుంగభద్ర మొదలైనవి ఒప్పుకొంచే మేముకూడ ఒప్పుకొంటామని అన్నారు. కాని అందుకు వారికి అవకాశంలేదు. తరువాత అవి రిఆర్గనైజేషన్ సమయంలో పోయాయి. మూడవ పంచవర్ష ప్రణాళిక ప్రకారం ప్రస్తుతం ఇంతవరకూ ఒప్పుకొందాము అని మన ముఖ్యమంత్రిగారు చెప్పిన సలహామీద వారు ఎందుకు అభ్యంతరము చెబుతున్నారు అంచే వారుచెప్పిన ఇబ్బంది ఏమిటంచే భద్ర మాలప్రభ ఈ రెండు మాత్రమే ఇవాళ మూడవ పంచవర్షప్రణాళికలో వున్నాయి. అది మన తప్పుకాదు. ఆరోజు చెప్పలేదని అంటున్నారు. హైదరాబాదు స్టేటు వుండగా కర్నాటకులయొక్క ప్రయోజనాన్ని హైదరాబాద్ ప్రభుత్వం ఆలోచించలేదు అన్నారు. అది నిజమా కాదా అనికాకుండా పోనీ అదే ఒప్పుకొందాము. వీరికి వచ్చిన తరువాత ఒక్క ఎగువ కృష్ణమాత్రం ఇచ్చారు. ఆనాడు హైదరాబాదుస్టేటు ఎగువ కృష్ణ దిగువ కృష్ణ ఒప్పుకొన్నారు. ఎగువ కృష్ణ ఇప్పుడుకూడా వుంది. ఎగువ కృష్ణగురించి వారు ఆడిగినప్పుడు ప్లానింగ్ కమీషన్ ఒకమాట లాస్ట్ మినిట్‌లో చెప్పింది. (New multi-purpose major irrigation schemes in the Third five year plan) అని వ్రాసిన లిస్ట్‌లో 415 వ పేజీలో చివర నోట్ అని పెట్టి ఇలా వ్రాశారు.

"The question of inclusion of Upper Krishna project Mysore in the Third Plan is under consideration" కన్సిడరేషన్‌లో వుందని అంటే అది రాదనే నమ్మకం ఎందుకువచ్చిందంటే వారు అడిగిన దానికంటె అధికంగావుంది కనుక, దానికోసం 51 ఎగ్రిమెంటును భగ్నం చేయాలని కాని, లేకపోతే అసలుసమస్య లేకుండా చేయాలనికాని కాదు. ఇవాళ అంతర్జాతీయ సమస్యలను ఎదుర్కొనే ప్రమాద పరిస్థితిలో దేశం ఉన్నప్పటికి 51 ఎగ్రిమెంటుకు వెనక్కు పోకూడదని ప్రభుత్వము శాసనసభ నిర్ణయించుకొన్నాయి. అసలు గుల్జాతి కమీషన్ వేయటం తప్పు అని మనం చెప్పాము. కాని ఇప్పుడు దేశం ప్రమాద పరిస్థితిలో వున్నప్పుడు దీని గురించి ఆలోచిస్తే వత్తిడిచేస్తే అనేకమైన ఎమ్మోషన్స్, అంతరాష్ట్రీయ వివాదాలు వస్తాయి కనుక దానిని దూరంగావుంచి వున్నదానితో పంచవర్ష ప్రణాళికను జయప్రదంగా నడుపుదామనే ఉద్దేశంతో వున్నాము. అందువల్ల నేను చేప్పేది నిజలింగప్పగారు చెప్పేది తప్పని, 51 వ ఒడంబడికను భగ్నం చేయటానికి వారు ప్రయత్నిస్తే మేమంతా డిఫెన్స్, దేశరక్షణ అనే సమస్యలనుంచి ప్రక్కకు తొలగాల్సివస్తే ఆ భాధ్యత మైసూరు ప్రభుత్వం తీసుకోవలసి వస్తుంది కనుక కేంద్రప్రభుత్వం ఈ విషయం ఆలోచించి దేశంలో ఈనాడు వున్న పరిస్థితి వల్ల 51 వ ఒడంబడిక అట్లాగే వుంటుందని, గుల్జాతి కమీషన్ రిపోర్టును విచారించమని ప్రకటిస్తూ మన ముఖ్యమంత్రిగారు చెప్పిన దానిని అమలు చేయవలసినదని కోరుతూ సెలవు తీసికొంటున్నాను.

శ్రీ పి. గున్నయ్య : అధ్యక్ష. ఈసప్లిమెంట రీగ్రాంట్సును నేను హృదయ పూర్వకంగా బలపరుస్తూ మంత్రిగారికి కొన్ని విషయాలు తెలుపదలచుకొన్నాను. గ్రాంటులలోని చెఱువులను మరమ్మతు చేయించటానికి ప్రభుత్వం సమితులకు డబ్బు ఇస్తున్నా సమితులు చెరువులను మరమ్మతు చేయించటం లేదు. సమితి అధ్యక్షులు, ఇంజనీర్లు జీపులలో తిరుగుతూ మరమ్మత్తులు చేయించకుండా చేయించినట్లుగా బిల్లులు తయారు చేస్తున్నారు. ఒక కమిటీని వేస్తే నా ఏరియాలో అటువంటివి ఎన్ని జరిగాయో రుజువు చేస్తాను. నా ఏరియాలో పది చెరువులకు మరమ్మత్తు చేయకుండానే బిల్లులు పాస్ చేయించుకొన్నారు. ఆ విషయంలో జిల్లా పరిషద్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుకు, నాకు మాటలుకూడా వచ్చాయి. కనుక ప్రభుత్వం తానుఇచ్చే ప్రతి నయాపైసా దుర్వినియోగం కాకుండా చూడాలని ప్రార్థిస్తున్నాను. లేదా ప్రభుత్వమే స్వయంగా చెరువులన్నింటిని బాగుచేయించి ఆ తరువాత సమితులకు అప్పగిస్తే బాగుంటుంది. నా ప్రాంతంలో బళ్లారి ఎర్రగడ్డ రిజర్వాయర్ వుంది. దానికి 2 లక్షల రూపాయలు ఖర్చు చేస్తే 5, 6 వేల ఎకరాలు రెండవపంట వస్తుంది. ఆ విషయం గురించి తప్పకుండా చేస్తామని ఆర్థిక మంత్రిగారు హామీ కూడా ఇచ్చారు. వారు వచ్చే

వెల మా ఏరియాకు వస్తున్నారు. అప్పటికి ఆ ఎర్రగడ్డ పని అంతా పూర్తిచేయించి మా ఏరియాలో పర్యటన చేస్తారని ఆశిస్తున్నాను. అంతేగాక మా ఏరియాలో వడ్డంగి గెడ్డ. ములిగి మానిగెడ్డ అనేవికూడా వున్నాయి వాటికి 60 వేల రూపాయలు ఖర్చుచేస్తే అక్కడవున్న భూమి అంతా సాగులోకి వస్తుంది. భూమిని కొండలోయ గడ్డకు 60 వేల రూపాయలు ఖర్చుచేస్తే 2 వేల ఎకరాలు సాగవుతుంది. హత్తికొత్తూరు, కొత్తచెరువుకు 30 వేలు ఖర్చుచేస్తే 3 వేల ఎకరాలు, మర్రిపాడు దగ్గర నాగులకూడుకు ఒక రిజర్వాయర్ కడితే ఇంకా చాలా ఎకరాలభూమి సాగులోనికి వస్తుంది. కనుక వాటన్నింటిని మైనర్ ఇరిగేషన్ క్రింద బాగు చేయించాలని కోరుతున్నాను. లక్ష్మణదాస్‌గారు రోడ్లవిషయంలో చాల నిరుత్సాహ పడ్డారు. వాటిని త్వరగా బాగుచేయించాలని కోరుతున్నాను.

అధ్యక్ష, మరోముఖ్యవిషయం మనవి చేయాల్సి వున్నది నేను మొన్న సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంట్ డైరెక్టర్ గారి వద్దకు వెళ్ళాను. నాతోపాటు శాసనసభ్యులు పాపారావుగారు, బి. శ్రీరామ్మూర్తి గారుకూడా వున్నారు. గత శాసనసభా సమావేశంలో నేను మాట్లాడుతూ ఆ డిపార్టుమెంటు సరిగా పనిచేయటం లేదు, దానిలో హెచ్చుమంది ఉద్యోగస్తులు వున్నారు. ఆ ఆఫీసులో సుల్తానా బజార్‌లో వున్నంతమంది మనుష్యులు వున్నారు. కాని ఏమీ పని జరగటం లేదని చెప్పాను. అదినేను అన్నానని మొన్న ఒక సందర్భంలో నేను ఒక representation వెళ్ళినప్పుడు, అయ్యా మిమ్ములను శాసన సభలో కూర్చో పెడితే, మీరు ఈవిధంగా మమ్ములను అనటం. ఇదేమి మర్యాదగా వున్నదని అడిగారు. అడిగితే నేను చెప్పాను, అయ్యా ఇదేమిటి, నేను శాసనసభలో మాట్లాడటం ఏమిటి, మీరు ఇప్పుడు అడగటమేమిటి, ఇది మంచిది కాదని నేమ అంటె, అయితే నాకుకూడా శాసనసభలో మాట్లాడడానికి హక్కు ఉన్నదని అన్నాడు. పూజ్యులు ముఖ్యమంత్రిగారు ఇప్పుడు ఇక్కడ ఉన్నారు కాబట్టి, వారిదృష్టికి ఈవిషయం తెస్తున్నాను. ఇది breach of privilege క్రిందికి వస్తుందేమో నాకు ఆ rules సరిగా తెలియవు. అందువల్ల ఇది వ్రాసి యివ్వలేదు.

మిష్టర్ స్పీకర్ : గున్నయ్యగారూ, మీరు భాట్టం శ్రీరామమూర్తిగారిని consult చేయండి, వారు ఆ విషయం గురించి చెప్పుతారు. Privilege issue అయితే నోటీసు ఇవ్వండి.

శ్రీ పి. గున్నయ్య : అధ్యక్ష, మరి నేను ఈవిషయం శాసనసభలో చెప్పినందుకు అది వృధా పోకుండా, కనీసం అతనిని transfer అయినా చేయవలెనని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. లేకపోతే, ఆ ఆఫీసుకు వెళ్ళి నేను పనిపాట్లు ఎలా చేయగలను.

శ్రీ ఎం. రామగోపాలరెడ్డి : అధ్యక్ష, ఇప్పుడు కమ్యూనిస్టుపార్టీ మంత్రుల జీతాలు భత్యాలు తగ్గించ కావాలని కోరినారు. వారి సిద్ధాంతరీత్యావారు ఆవిధంగా ఆడిగితే నాకు అభ్యంతరం ఏమీలేదుగాని, వారు దీనిని emphasis చేస్తే మాత్రం నాకు అభ్యంతరం ఉన్నది. అన్నిపనులు చేసేది మంత్రులే. అటువంటివారికి అన్ని సౌకర్యాలు ఉండాలి. మంచి జీతాలు ఉండాలి. motor కారు ఉండాలి. అన్ని వసతులు ఉండాలి. వారికి ఏ లోటు లేకుండా ఉన్నప్పుడే, వారు తదేక ధ్యానంలో పనిచేయగలుగుతారు. అయితే మంత్రులకు ఒక విజ్ఞప్తి చేయదలచుకొన్నాను. వారు ప్రయాణం చేసేటప్పుడు వారిమోటారు speed 60 నుంచి 40 కి తగ్గించి పోయినట్లయితే, రెండు గంటలలో ప్రయాణం చేసేది. 3 గంటలలో చేస్తారు. ఆ విధంగా ఒకగంట slow గా పోతూ, దారిలో ఎక్కడెక్కడ పంటలు ఏ విధంగా ఉన్నాయి. ఎక్కడెక్కడ ఎటువంటి పరిస్థితులు ఉన్నాయి. అవి నోట్ చేసుకొని, ఆ mile stone సంబర్లు కూడా నోట్ చేసుకొని, దానికి సంబంధించి ఒక చిన్ననోటు ఆయా ఆఫీసర్లకు పంపించినట్లయితే దానివల్ల చాలా ప్రయోజనం ఉంటుంది.

తరువాత ఎవరో నిరాహారదీక్ష పూనినారని, వారు చాలాప్రమాద పరిస్థితిలో ఉన్నారని మిత్రులు గోపాలకృష్ణయ్యగారు చెప్పినారు. అసలు ఇప్పుడు ప్రాణాలకే విలువ లేకుండా పోతున్నది. ఎందరో దేశరక్షణలో బలిదానం అయిపోతున్నారు. అటువంటప్పుడు, ఈ చిన్నచిన్న విషయాలను గురించి మంత్రులు శ్రద్ధవహించకూడదని నేను కోరుతున్నాను, ఇప్పుడు అతను గనుక చనిపోతే, అది starvation death క్రిందికి రాదని మనవి చేస్తున్నాను. ఒకవేళ అది suicide క్రిందికివస్తే, ఇకముందు ఎవరైనా suicide చేయదలచుకొన్నట్లయితే, అది legalise చేయాలి. If this world is not good, let him go to the other world.

తరువాత, ఉత్పత్తిని పెంచాలని, ప్రతి సంవత్సరము 6 percent పంట ఎక్కువగ పండించాలని ఒక సిద్ధాంతం పెట్టుకొన్నాము. ఇప్పుడు 71 లక్షల టన్నులు ఉత్పత్తి అవుతున్నది. ప్రతి సంవత్సరం 5 లక్షలు పెరగాలని అనుకొంటున్నాము. కాని అంత ఉత్పత్తి పెరగడంలేదు. ఏవో figures పటేలు పట్వారీలు వ్రాసుకొని వస్తున్నారు. ఆ figures మనము print చేస్తున్నాము. వాటిని శాసన సభ్యులందరు ఒప్పుకుంటున్నారు. కాని గ్రామాలలో పోయి నిరుడు సంవత్సరం వెయ్యి సంచులు పండితే, ఈ సంవత్సరం 1060 పండాలని, వచ్చే సంవత్సరం 1120 పండాలని, ఇంకొక సంవత్సరం 1180 పండాలని చెప్పినట్లయితే, వాళ్ళుమాత్రం ఆ మాట ఒప్పుకొనడంలేదు. ఏమిటండీ, శాసన సభ్యులు కాకముందు చాలామంచిగా మాట్లాడుతూ ఉంటారు. ఇప్పుడేమో figures

ఈ విధంగా చూపించుకొంటూ పోతున్నారని హాస్యాస్పదంగా మాట్లాడుతున్నారు. నిజంగా అక్కడ ఎక్కువపంట జరగడంలేదు. మనకు 6 percent అని అనుకొన్నా, విజానికి 2, 3 percent మాత్రము జరుగుతున్నది. తరువాత Nizam Sugar Factory లో ఉత్పత్తి పడిపోతున్నది. 1960-61 లో 6లక్షల 51 వేల సంచులు అయితే, 1961-62లో 5 లక్షల, 76 వేల సంచులు మాత్రం వెళ్ళినాయి. అంటె 75 వేల సంచులు తక్కువ అయినాయి. దీనివలన ప్రభుత్వానికి 30 లక్షల రూపాయలు tax తక్కువగా వచ్చింది. ఈ విధంగా 30 లక్షల రూపాయలు ప్రభుత్వానికి నష్టం వచ్చినందుకు, ఎవరు బాధ్యులు. ఈ నిర్లక్ష్యం ఎందుకు జరిగిందని ఆడగకపోతే వారు ఏమిచేసినట్లు? ఒకవెయ్యిటన్నులు crushing capacity పెరిగినగాని, ఈ సంవత్సరం 6 లక్షలు టన్నులకు మించడం లేదు. వచ్చే సంవత్సరం 5 లక్షల, 50 వేలుకంటే ఎక్కువ అయ్యేటట్లులేదు.

శ్రీ పేట బాపయ్య (తిరువూరు) : అధ్యక్ష, ఆర్థిక శాఖామాత్యులు ప్రవేశ పెట్టినటువంటి Supplementary Demands ను నేను బలపరుస్తూ, తమద్వారా నా నియోజకవర్గములోని కొన్నివిషయాలు మనవి చేస్తున్నాను. ధాన్యాగారం అనబడే కృష్ణాజిల్లాలోనే ఉన్నప్పటికి నా నియోజకవర్గం చాలా వెనుకబడినటువంటి ప్రాంతముగా ఉన్నది. అంతేకాకుండా అక్కడ గ్రామాలన్నికూడా taken over estates కు సంబంధించినటువంటివి. అవైనా పెద్ద estates అయితే ఒకరకంగా ఉండేవి. కాని, అవి రెండువేలు, మూడువేలు వచ్చేటటువంటి చిన్నచిన్న estets. ముకాసాదార్లు జమీందార్లకు సంబంధించి నటువంటివి కాబట్టే వీటిలో అభివృద్ధి ఏమీలేకుండా పోయింది. మేము మొట్టమొదటినుంచి కూడా minor irrigation మీదనే ఆధారపడి ఉన్నాము. అయితే నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రారంభం అయిన తరువాత ఎడమకాలువ వస్తుందని ఆశపడ్డాము. కాని, ఇపుడు ఈ కృష్ణా, గోదావరి నదీ జలాల వివాదం గుల్హాటీకమీషన్ రిపోర్టు చూచిన తరువాత, ఆ ఆశ కూడా లేదనే భయం కూడా కలుగుతున్నది. అయితే, ఈ minor irrigation sources అనేవి అక్కడ చిన్న చిన్న చెరువులు, కుంటలు అయినందువలన ఇవన్నీ ఎప్పుడో జమీందారు నాటి కాలములో తయారుచేసినటువంటివి కావడంవల్ల ఆ కుంటలన్నీ ఇపుడు మెరకవేసిపోయినాయి. ఆ supply channel సరిగాలేదు. అంతేకాకుండా, ఇప్పుడు 200 ఎకరాల లోపు ఆయకట్టుగల minor irrigation చెరువులన్నీ సమితికి స్వాధీనపరచారు. 250 ఎకరాలకు పైన ఉండే వాటి పనులు P. W. D. వారు చేస్తున్నారు. కాని నా నియోజకవర్గములో ఉన్న చెరువులు ఇప్పుడు 250, 300 ఎకరాల ఆయకట్టు కలిగి ఉన్నాయి. వాటికి ముందుఎప్పుడో 50 ఎకరాలు, వంద ఎకరాలు registered ayacut అని ఉండటంవలన

అవన్నీ 200 ఎకరాల లోపుగా ఉన్నట్లే పరిగణించి సమితికి అప్పజెప్ప బడినాయి. కాని వాటి ఆయకట్టు క్రమేపి develop అయి, ఇప్పుడు 300 ఎకరాలు, 400 ఎకరాలు ఉన్నప్పటికి, minor irrigation క్రిందనే వస్తున్నాయి. ఈ చెరువులు సమితివారు చేయలేరు, వారు అంత ఖర్చు పెట్టలేరు. కాబట్టి ఇప్పుడు ఉన్న ఆయకట్టు యొక్క పరిమాణాన్ని బట్టి వాటిని P. W. D. కి అప్పజెప్పి వాటియొక్క మరమ్మతులు వెంటనే చేయించవలసిందిగా కోరుతున్నాను. ఈమధ్య నీటిపారుదల శాఖామాత్యులు మాట్లాడుతూ ఇక ఎప్పుడుకూడా చెరువులు మరమ్మతులు లేకుండా ఉండవు. అన్ని చెరువులు repair చేసేందుకు schemes అన్ని తయారు చేస్తున్నాము. Minor Irrigation కు ఎక్కువడబ్బు ఖర్చు పెడతామని కూడా చెప్పారు. అందుకొరకు ప్రతి జిల్లాలోను 1, 2 రోజులు పర్యటన చేసి, అక్కడ ఉద్యోగస్తులందరిని పిలిపించి అవన్నికూడా నేను చూస్తానని అన్నారు. పోయిన general elections లో మా పార్లమెంటు సభ్యులు, వారు పెద్ద ఇంజనీరు కాబట్టి వారు వచ్చి ఆ ప్రాంతమంతాకూడా తిరగడం తటస్థించింది. అక్కడ ఉన్న చిన్న చిన్న నీటివనరులన్నీ వారు చూచి, ఇవన్నీ స్కీములు చేసుకొంటె, డెల్టా ప్రాంతంకంటె బాగా అభివృద్ధి అవుతుందని, ఆ స్కీములన్నీ కూడా తీసుకోవాలని చెప్పారు. అక్కడ పార్లమెంటు జరుగుతూ వుండడంవల్ల, వారికి ఇంకాతీరుబడి కాలేదు అనుకొంటాను. ముఖ్యంగా electricity విషయంలో చాలా కష్టంగా ఉన్నది. మా తాలూకాకు electricity వచ్చింది సంతోషమే. మొట్టమొదట ఏ 15 గ్రామాలకు మాత్రమే electricity ఇచ్చారు. 1959—60, 1960—61, 1961—62 లో అసలు ఏమీ అభివృద్ధే లేకుండా పోయింది. అప్పుడు ఇచ్చిందే తప్ప మరల డబ్బు లేదంటున్నారు. ఆ గ్రామాలలో అప్పుడు 4, 5 బావులకు electricity పెట్టుకొంటామంటె మొదట ఇచ్చినారు. ఆ తరువాత, ఇతరులు కూడా మా పొలాలకు కూడా కావాలి, మేము కూడా మా బావులకు పెట్టుకొంటామంటె కూడా ఇవ్వడంలేదు. దానికొరకు వారు సమితి నుంచి loan తీసుకొని, engines కొనుక్కున్నా electricity రాకుండాఉన్నది. కనుక అక్కడ కొంత electricity సౌకర్యం కలుగచేస్తే పంటలు అభివృద్ధి చేసుకొనే దానికి అవకాశంఉంటుందని మనవిచేస్తున్నాను. తరువాత మా తాలూకాకు సంబంధించి Munsif's Court మూజివీడులోఉంది. అది మా పార్టీస్‌కు చాలా దూరమవుతుంది, కనుక తిరువూరులో ఒక Munsif's Court ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ విఠల్‌రెడ్డి (అదిలాబాద్) : అధ్యక్షా, సప్లిమెంటరీ డిమాండ్లపైన చాలమంది గౌ. సభ్యులు మాట్లాడినారు. నేషనల్ ఎమర్జెన్సీ దృష్ట్యా ప్రతిరంగంలోను ఉత్పత్తి పెంచవలసిన బాధ్యతలు అదనంగా పడినవి. అయితే ప్రభుత్వం తగిన వసతులుకూడా

కలిగించాలి. మైనర్ ఇరిగేషన్ విషయంలో మెదక్ జిల్లాలో చాల అధ్వాన్నంగా ఉన్నది. చెరువులు, గుంటలు, గండ్లు పడినవి, రిపేర్లు చేసేవారులేరు. ఈ మైనర్ ఇరిగేషన్ వర్క్సుకు అదనంగా డబ్బు కేటాయించాలని మనవి చేస్తున్నాను.

పోరంబోకులు, గైరాన్‌భూములు పెద్దపెద్ద భూస్వాముల చేతులలో ఉన్నవి. అవి బీదరైతులకు, కష్టపడి దున్నుకునేవారికి ఇస్తే ఉత్పత్తి పెరుగుతుంది.

ఎరువులుకూడ సకాలంలో దొరకటంలేదు. నాట్లు వేసేటప్పుడు ఎరువులు సప్లై కావటంలేదు. దానివల్ల ఉత్పత్తి కుంటుపడుతోంది.

రైతులు పండించే పంటలకు ధరలు పడిపోయినాయి. వరిపంటచూస్తే రు 60/-లు క్వింటల్ ఉన్న బియ్యం ఈనాడు రు 35/-లు అయినది. బెల్లంధర, తోటలు ఆరంభించక ముందు క్వింటల్ రు. 60.00, ఉంటే ఇప్పుడు రు. 30.35. ఉన్నది. కాని రైతులకు దొరికే వస్తువులకు ధరలు విపరీతంగా పెరుగుతున్నవి. రైతులు అమ్మే వస్తువులకు ధరలు విపరీతంగా తగ్గిపోతున్నవి. ఈ విధంగా ధరలు పడిపోతున్నందున రైతులుపెట్టే పెట్టుబడికి వారికి పంటలవల్ల వచ్చేడబ్బు సరిపోవుటలేదు కనుక ధరల విషయంలో ప్రభుత్వం చాల జాగ్రత్తగా ఆలోచించాలని మనవి చేస్తున్నాను.

ఎలక్ట్రిసిటీ విషయంలో మెదక్ జిల్లాలో గ్రామాలకు ఇతర జిల్లాలలో కంటె చాల తక్కువ యిస్తున్నారు. నరసాపూర్‌లో ఒకచోట యిచ్చినారు. ఇతర గ్రామాలకు సప్లై చేయలేదు. దాని విషయం ప్రభుత్వం తొందరగా ఆలోచించి తగిన సప్లై చేయాలని మనవి చేస్తున్నాను.

చైనా దురాక్రమణ ఫలితంగా మూడవ పంచవర్షప్రణాళికను కేంద్రప్రభుత్వం కొంత తగ్గిస్తోందని వార్తలు వస్తున్నాయి. కేంద్రప్రభుత్వం తగ్గించినా మహారాష్ట్ర ప్రభుత్వం చేపట్టి ఈ ప్రణాళికలను జయప్రదంగా చేసేందుకు ఎక్కువ తోడ్పడాలి. మన వ్యవసాయ భూములమీద 5 కోట్ల రూపాయలు అదనంగా పన్ను వేశారు. మనరాష్ట్రంలో ప్రొహిబిషన్ తీసివేస్తే 15 కోట్ల రూపాయలు అదనంగా వస్తుంది. ఆ ఆదాయంద్వారా మన ప్లాన్సును జయప్రదం చేసుకునే అవకాశం వున్నది. దీనిని తప్పక ఆలోచించాలని మనవి చేస్తున్నాను.

హెల్త్ విషయంలో చాల హాస్పిటల్సులో డాక్టర్సు లేకుండ ఉన్నారు. డాక్టర్సు ఉన్నచోట్ల మందులులేవు. డాక్టర్సు వద్దకుపోతే ఇంజెక్షన్సుకు, మందులకు బజారులకు చీటీవ్రాసి ఇస్తున్నారు. వాటిని దుకాణంలోకొని తెచ్చుకోవలసి వస్తోంది. హాస్పిటల్సులో

మందులకు ఎక్కువ కేటాయించాలని మనవి చేస్తున్నాను. నర్సాపూర్ హాస్పిటల్‌లో ప్రతి సంవత్సరం మందులకు రెండువేలకంటె ఎక్కువ ఇవ్వరు. అక్కడజనానికి ఆ మొత్తం సరిపోదు; కనుక వారికి ఇంకా ఎక్కువ కేటాయించాలని కోరుతున్నాను.

ఎడ్యుకేషనల్ విషయంలో ప్రతిగ్రామంలో స్కూలు అవసరం. అయితే ఈమధ్య ఒక జి.ఓ. వచ్చింది. కంపల్సరీ ఎడ్యుకేషనుకు వేసిన టీచర్సును తీసివేయాలని ఆర్డర్సు వచ్చినాయి. టీచర్సును తీసివేస్తే మన ఎడ్యుకేషన్ పరిస్థితి ఇంకా అధ్వాన్నంగా తయారవుతుంది. దీని విషయంలోకూడ ప్రభుత్వం ఆలోచించాలని మనవి చేస్తున్నాను. నాకు ఈ సమయం ఇచ్చినందుకు తమకు ధన్యవాదములు అర్పిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ వి.కె. ఆదినారాయణరెడ్డి (గుత్తి) : అధ్యక్షా, ఈ రోజున మన ప్రభుత్వ పన్నుల విధానంగాని, మన పద్దుల ఖర్చులలోగాని ఆలోచిస్తే, దేశంలో రెండేళ్లక్రిందటి పరిస్థితికి, ఈ రోజు పరిస్థితికి మార్పులేదనట్లుగా కొనసాగుతోందా అనేది కనపడుతోంది. అది విచారించవలసిన విషయం. మొత్తం దేశంలో వుత్పత్తికి చాల ప్రాముఖ్యత ఇవ్వటం దానికి అనుగుణంగా, అభివృద్ధికి కావలసిన మార్పులతో బడ్జెటులో మొత్తాలు కేటాయింపు చేస్తారని, ఆ విధంగా ఖర్చు చేస్తారని ఆశించాము. కాని ఈరోజుకుకూడ అనేకమైన దుబారాఖర్చులు, తక్షణం అవసరంలేని ఖర్చులు పెద్ద మోతాదులో సాగుతున్నాయని చెప్పటానికి విచారిస్తున్నాను. ఈ మధ్య గుత్తి సమితిలో ఒక చర్చ వచ్చింది. పైరులకు విపరీతమైన తెగుళ్ల పళువులకు వ్యాధులు వచ్చినవి. సమితిలో ఫండ్సు కోళ్లకు ఇచ్చిన కేటాయింపు పళువుల రోగాలకు మందులకు, ఆగ్రికల్చర్‌కు కేటాయించిన మొత్తం పైరుల తెగుళ్లు నివారించటానికి కేటాయించాలని—మొత్తం సమితి సభ్యులందరు గట్టిగా పట్టు బట్టినా—వారు చెప్పినదేమంటే—"మా డిపార్టుమెంటు ఈ మొత్తం కోళ్లకు తప్పితే ఇంకొక దానికి ఖర్చుపెట్టటానికి వీలులేదని, పళువులు చచ్చిపోయినారే మందులకు యివ్వటానికి వీలులేదు" అని చర్చలు సాగాయి. కోళ్ళకు కేటాయించిన డబ్బు ఇంకొకదానికి కేటాయించటానికి వీలులేదన్నారు. అది దుబారాఖర్చని సమితి సభ్యులందరూ అన్నప్పటికీ లాభంలేక పోయింది. అట్లాగే ఈమధ్య హిందీ ప్యాస్ కావాలని డిపార్టుమెంటల్ టెస్టు పెట్టారు దానికే అనంతపురం జిల్లాలోని staff కొంతమందిని హైదరాబాదుకు పిలిపించి టెస్టు పెట్టటం, దానికి కొన్నివేల రూపాయలు దుబారాఖర్చు పెట్టటం జరుగుతోంది. అనంతపురంలో ఫిషరీస్ డిపార్టుమెంటు ఉన్నది. అసలు అక్కడ త్రాగటానికీ వీరులేదు; ఫిషరీస్‌ను పెంచేవారెవరూ ఉండరు. ఇటువంటి దుబారాఖర్చులు తగ్గించి ఉత్పత్తిని ఎక్కువ చేసే విధానానికు ఖర్చుపెట్టాలి.

ఈ మధ్యనే నేను తుంగభద్ర ఏరియాకు పోయాను. మనకున్న ఎలక్ట్రిసిటీ జనరేటింగ్ కెపాసిటీనంతా వాడుతున్నానూ అంటే లేదు. అక్కడిక్లర్క్స్, సూపర్‌వైజరీ స్టాఫ్ నన్ను వేసిన మొదటిప్రశ్న ఏమిటంటే—రాయలసీమలో ఎలక్ట్రిసిటీ లేదంటారేమండి? 8 మెగావాట్స్‌పవర్ జనరేటర్‌ను మేము ఏ పరిస్థితులలోను వాడటంలేదు. 4, 5 మెగావాట్స్‌కంటె ఎక్కువ పవర్ ఉత్పత్తి చేయటంలేదు; సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 8 గంటలవరకు మాత్రం 7 మెగావాట్స్‌పవర్‌ను వాడుతున్నాము. తప్పితే మిగతాకాలం అంతా అండర్ కెపాసిటితో వర్క్‌చేస్తూ ఉంది. విద్యుచ్ఛక్తి కావలసినంత రాయలసీమ ప్రాంతంలో అందించటానికి వీలైన ప్రొడక్షన్ కెపాసిటీ యీ మిషన్స్‌కు ఉంది. అయినా మీరు ఉత్పత్తి ఎక్కువ చేయించకుండా ఉన్నారు: ఉన్న కెపాసిటీ వాడకుండా, కొరతకొరత అని కేకలు వేస్తున్నారేమిటి? అని నన్ను అడిగారు. నేను అక్కడి సూపర్‌వైజర్స్‌ను విచారించాను. అక్కడ ఫంక్షన్ చేసే మెథడ్ అంతా చూశాను. సాయంత్రం 6 గం. నుండి రాత్రి 8 గం.వరకు మాత్రమే 7, 8 మెగావాట్స్‌పవర్ కెపాసిటీతో ఫంక్షన్ చేస్తున్నాయి. మిగతా కాలమంతా 4 మెగావాట్స్ కెపాసిటీతో పనిచేస్తున్నవి. రాయలసీమలో కరువు పరిస్థితులున్నవని, అక్కడి బావులకు ఎలక్ట్రిసిటీ ఇమ్మనమని ఆ ప్రాంత ప్రజలు గోలపెడుతున్నారు, రాయలసీమలో బావులకు సరఫరా చేయటానికి వీలైనంత ఎలక్ట్రిసిటీ అక్కడ ఉన్నదని మనవి చేస్తున్నాను. న్యూజనరేటర్స్ వస్తున్నవి. న్యూప్లాంట్స్ అక్కడ అమలు పెట్టబోతున్నారు. నేను అక్కడకు వెళ్ళేటప్పటికి చాలా భాగం వచ్చాయి. ఇప్పటికి అన్నీ వచ్చి ఉంటాయి. కాని అక్కడ వాటర్ సప్లయికి ఏర్పాట్లు సూత్రం లేవు. ఇప్పుడు హంపీ పవర్‌స్టేషన్స్‌లోని రెండు జనరేటర్స్‌కు మాత్రమే నీరు సప్లయి చేయబడుతున్నది. మూడవ జనరేటర్‌ను అక్కడ ఏర్పాటుచేస్తే దానికి సప్లయి చేయటానికి వాటర్ లేదు. దానిని గురించిన ఏర్పాట్లు చేయటానికి ఎక్కడా ఆలోచన జరగటంలేదు. దానిని గురించి జాగ్రత్తగా ఆలోచించాలని కోరుతున్నాను. ఈ రోజు విద్యుచ్ఛక్తి మెటీరీయల్స్ విపరీతంగా దొంగిలించబడుతున్నవి. టౌన్స్‌లో స్థంభాలు ఎక్కి బల్బులు ఎత్తుకు పోతున్నారు. డిపోనుండి అనేక వైర్స్ పోతున్నవి. బల్బులు పోతున్నవి. అనేకం పోతున్నవి. వీటిని ఆరికట్టటానికి మార్గాలు ఇంతవరకు ఎలక్ట్రిసిటీబోర్డు ఆలోచిస్తున్నట్లు అగపడదు. ప్రక్క రాష్ట్రాలలో ఎలక్ట్రిసిటీబోర్డుకు సంబంధించిన సామానులపై ఎలక్ట్రిసిటీ బోర్డు గుర్తు వేస్తున్నారు. ఎక్కడైనా దొంగతనంగా అమ్మటానికి ప్రయత్నం చేసినపుడు, ఆ గుర్తువల్ల ఆధారం దొరికి సులభంగా పట్టుకోటానికి వీలవుతుంది. ఈ విధమైన చర్యలు తీసుకొని, ఇప్పుడు జరుగుతున్న దుబారా ఖర్చులను అరికట్టితే,

ఇంకా అనేక గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయటానికి వీలవుతుంది. బాగా అభివృద్ధి అయిన పెట్టుబడిదారీ దేశమైన అమెరికాలోగూడ కట్టె స్థంభాలు వాడుతున్నారు. మనం ఫారిను ఎక్స్చేంజ్ లేదంటున్నాము; ఇనుము కొంతగా ఉన్నదంటున్నాము. అంచేవల్ల మనం కట్టె స్థంభాలు వాడితే చాలా తక్కువ ఖర్చుతో ఎలక్ట్రిసిటీ సరఫరా చేయగలము. నల్లమలై అడవులలో, మరి ఇతరచోట్ల కట్టె ఎంతో ఉన్నది. ఈ గ్రామాలకు ఎలక్ట్రిసిటీ సప్లయి చేస్తామంటే అయా ప్రాంత ప్రజలు వారంతటవారే కలప స్థంభాలు తయారు చేసుకోటానికి సిద్ధంగా ఉన్నారు. వారి ఉత్సాహాన్ని, ప్రోత్సాహాన్ని ప్రభుత్వం ఉపయోగించుకొని హెచ్చుగా విద్యుచ్ఛక్తి సరఫరా చేస్తే బాగుంటుందని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తుంగభద్ర ఎగువకాలువవల్ల వెనుకబడ్డ రాయలసీమ ప్రాంతానికి మరింత ప్రయోజనం చేకూరుతుంది. నేను విన్నది కొంతమంది ఇంజనీర్స్‌తో చర్చించి తెలుసుకొన్నది ఏమిటంటే — మనకు మైసూర్‌కు ఉన్నటువంటి జాయింట్ కాల్వ మెయిన్ కెనాల్ 68 కు ముగుస్తుందని, 68 తర్వాత మైసూరు ప్రాంతంలో ఆ నీటిని వాడుకోటానికి అవసరమైన తగిన వాతావరణం ఏర్పడుతుందని, ఆంధ్రప్రాంతంలో మాత్రం యీనాడు మనం కొనసాగిస్తున్న పని విధానం ఫలితంగా 65 వ సంవత్సరానికిగాని మన ఆంధ్రప్రాంతంలో మైసూర్ జాయింట్ కెనాల్‌నుండి వాటర్ వాడుకోలేనటువంటి పరిస్థితిలో మనం ఉండబోతామని తెలుస్తున్నది. ఒకటి మాత్రం సంతోషించ తగిన విషయం. రాయలసీమకు అదనంగా డబ్బు కేటాయించటంద్వారా అక్కడ తర్వగా పనులు చేయాలనే అతుశత మంత్రివర్గంలో కనుపిస్తున్నది. కాని జాయింట్ కెనాల్ 68 సంవత్సరంతో అయిపోతున్నది. మన ప్రాంతంలో కాలవ నిర్మాణం వెంటనే పూర్తిచేయలేకపోతే మనం వెంటనే రైతులకు నీరు అందించలేని పరిస్థితి ఏర్పడుతుంది. కాబట్టి ప్రభుత్వం ఇంకా హెచ్చుగా అయినా ఇందుకు డబ్బు కేటాయించి, 1963–64 కే అక్కడి రైతాంగానికి నీరు అందించటానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : అధ్యక్ష, చాలామంది గౌరవసభ్యులు యీ సప్లిమెంటరీ డిమాండ్స్‌పై బడ్జెట్ జనరల్ డిస్కషన్ మాదిరే చర్చలు జరిపివారు. అంతే గాక — కొంతవరకు అసందర్భముగా ఉన్నప్పటికీ మళ్లీ ప్రభుత్వదృష్టికి అనేక విషయాలు తీసుకువచ్చారు. చాలా సంతోషము. నేను ప్రతిపాదించిన సప్లిమెంటరీ డిమాండ్సులోని ప్రతి ఐటమ్ గౌరవసభ్యులు దయతో చిత్తగించినట్లయితే ప్రతిఒక్క ఐటమ్ విరాశేషణీయమని తెలిసిపోతుంది. చివరకు మాట్లాడిన ఆదినారాయణ రెడ్డిగారు గత పది సంవత్సరాలకు ఇప్పటికి పరిస్థితులలో మార్పు ఏమీ లేదన్నారు. అది విచారకరమైనే మాటం వారు

సరిగా గమనించలేదేమో. ఏదో కోళ్ల పెంపకం గురించి పదేపదే చెబుతూవచ్చారు. ఇది వరకు గౌరవసభ్యులు ఇక్కడ చేసిన విమర్శ ఫలితంగా నైతేనేమి, మరేకారణంవల్లనైతే నేమి, ముఖ్యమంత్రిగారు—మంత్రివర్గములోని సభ్యులందరూ ప్రతి ఒక ఐటమ్‌ను శ్రద్ధగా పరిశీలించి, ఎక్కువ ఉత్పత్తి ఫలితాలు వచ్చే ఐటమ్స్‌పై ఎక్కువడబ్బు కేటాయించాలని నిర్ణయించటం జరిగింది. ప్లానులో మనం ఇదివరకు ఎలాట్‌చేసినటువంటి కార్యక్రమాలను కొంత రివైట్ చేసుకొని వివిధ ఐటమ్స్‌కు తిరిగి కేటాయింపులు చేసుకోవటం జరిగిందని మనవి చేస్తున్నాను. న్యూక్లియర్ ఫిజిక్స్ ఆంధ్రయూనివర్శిటీలో బోధించటానికి ఏర్పాటు చేసుకొన్నందుకు అందుకు మనం యీ సంవత్సరం 5 లక్షల రూపాయలు ఇవ్వాలను కొన్నందుకు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు సంతోషం వెలిబుచ్చారు. ఆంధ్ర యూనివర్శిటీకి ఎక్కువడబ్బు కేటాయించాలన్నారు విజమే; అన్ని యూనివర్శిటీలు అడుగుతున్నవి. అవి ప్రభుత్వం ఆలోచనలో ఉన్నవనుకోండి. సైనికస్కూల్స్ మనం పెంపొందించుకొని 1964 వచ్చేటప్పటికి 525 మంది స్టూడెంట్స్‌కు అక్కడ శిక్షణ జరిగే టట్లు రూపొందించుకొన్నాము. దానికొరకు కావలసినడబ్బు మనం కేటాయించు కొన్నాము. వంకా సత్యనారాయణగారు మాట్లాడుతూ పబ్లిక్ హెల్తు గురించి చెప్పారు. మలేరియా ఎరాడికేషన్ చాలా ముఖ్యమైన ప్రోగ్రాము. ఈ సంవత్సరం 50 లక్షలతో యీ కార్యక్రమం చేయాలని కోరిక ఉన్నప్పటికి—ఇందుకు అదనంగా 100 లక్షలు కేంద్ర ప్రభుత్వం ఇస్తామన్నారు. 50 లక్షల 70 వేల ప్రోగ్రామ్‌ను 150 లక్షల 70 వేలు ప్రోగ్రాంగా మనం మార్చుకొన్న సంగతి గౌరవసభ్యులకు జ్ఞాపకం చేస్తున్నాను. విశాఖపట్నం పెద్దటౌన్. చాలా అభివృద్ధి అవుతున్నది. అక్కడ ఇండస్ట్రీస్‌కూడ వస్తున్నాయి. అంచ వల్ల అక్కడ పోర్ట్ ట్రస్ట్‌ను పెట్టుకొంటే మంచిదని అనుకొన్నాము. మద్రాసులో టౌన్ ప్లానింగ్ట్రస్ట్ అని ఎట్లాగైతే ఉన్నదో, అదే మాదిరి పెట్టుకొంటున్నాము. దానికి 5 లక్షల రూపాయలు గ్రాంటును మనం శాంక్షన్ చేయటమును అందరూ—అందులో విశాఖపట్నం నుండి వచ్చిన మిత్రులు సంతోషిస్తారని అనుకొంటున్నాను.

నేను ప్రతిఒక్క item లోకి పోననిచెప్పాను. తుంగభద్ర ఎగువకాలవకు ఈ సంవత్సరం 110 లక్షల రూపాయలు కేటాయించుకున్నాము. కమ్యూనిస్టుపార్టీసభ్యులు, కాంగ్రెసుపార్టి సభ్యులు యిది చాలదు అని అన్నప్పుడు 178 లక్షల పై చిల్లరకు మనం పెంచుకోవడం జరిగింది. ఈ సంవత్సరం ఉన్న 110 లక్షల రూపాయల కేటాయింపుకు అదనంగా రు. 68,18,000 యిస్తున్న సంగతి నేను జ్ఞాపకం చేస్తున్నాను. ఆదేమాదిరిగా పెండియాల pumping scheme కు, బైవారం scheme కు పెంచుకున్నాము. పోచంపాడుకు 1962–63 లో కేటాయించుకొన్న రు 11,48,000 కు అదనంగా 40 లక్షల

యివ్వాలని నిర్ణయించుకున్నాము. దీనికి కూడ Supplementary Estmate ఉన్న సంగతి జ్ఞాపకం చేస్తున్నాను. Hydro Electric Schemes కు మనకు ఉన్నటువంటి Power Stations లోనే ఫ్లూ ఛానల్ ఏదో improve చేస్తే అదనంగా 5 వేల కిలో వాట్ల శక్తిని ఉత్పత్తిచేయడానికి అవకాశం ఉంటుంది. అంటే దానికి 8 లక్షల రూపాయల పైచిల్లర కేటాయించుకున్నాము. నెల్లూరు థర్మల్ స్టేషన్‌కు యివిపరకు రు. 51, 36,000 పైచిల్లర కేటాయించుకుంటే అది చాలదు, అదనంగా రు. 50 లక్షలు కావాలని Electricity Department కోరితే రు. 50 లక్షలు అదనంగా ఈ సంవత్సరం కేటాయించడం జరిగిందని మనవిచేస్తున్నాను. బలిమెల డామ్‌కు రు. 25 లక్షలు, శ్రీశైలానికి యిదివరకు ఏర్పరచుకున్న రు. 24 లక్షలు కాకుండా అదనంగా 55 లక్షల రూపాయలు కేటాయించుకోవడం జరిగింది. విశాఖపట్టణం comprehensive water supply scheme నిమిత్తం implements కు రు. 16, 41, 000 పైచిల్లర ఉంటే అదనంగా రు. 16,41,000 యివ్వడం జరిగింది. ఉదాహరణకు పెద్ద పెద్ద items మాత్రమే మనవిచేశాను ఇవన్నీ అభివృద్ధి కార్యక్రమాలు కావా ?

వంక సత్యనారాయణ గారు మాట్లాడుతూ కలరా విషయం చెప్పారు. కలరా వచ్చినమాట నిజమే. కొంతమంది చనిపోవడం జరిగింది. వారి కుటుంబాలకు మన అందరి సానుభూతి ఉన్నది. తగిన action తీసుకోలేదుఅని వారు చెప్పినారు. అది నిజమైన విషయం కాదు. Cholera Vaccine ను supply చేయడం జరిగింది. మనం ఉత్పత్తిచేసే vaccine మాత్రమేకాకుండా King Institute of Guindy, Madras నుంచి, Bombay Institute నుంచి తెప్పించి supply చేయడం జరిగింది. Anti - cholera inoculation, isolation wards యివన్నీ ఏర్పాటు చేయడం జరిగింది. ప్రభుత్వం తగు శ్రద్ధ తీసుకోవడానికి ప్రయత్నం చేసినదని మనవి చేస్తున్నాను. It is under control. Protected Water-Supply schemes అనేక towns లో చేస్తూ వున్నాము. దానితోపాటు గ్రామాదులలో కూడ చేయాలి. Drinking Water Supply programme కు ప్రాధాన్యం యివ్వాలని, Local Development Works క్రింద వచ్చే డబ్బు ప్రతి వయాపైన కూడ దీనికే వాడాలని, Equalization fund లో ఉన్న డబ్బు ఎక్కువ భాగమో, దాదాపు మొత్తం భాగమో, ఆ water supply కే ఉపయోగించాలని మనం అనుకుంటున్నాము. మనకు కోట్లకొలది అవసరాలు ఉన్నాయి. మనకు ఉన్న డబ్బు తగినంతగా లేదన్నసంగతి వేరే చెప్పనవసరంలేదు. ఉన్నంతలో తగుశ్రద్ధచేసి ఆ కార్యక్రమం జరుపబడుతున్నదని మనవి చేస్తున్నాను. Minor Irrigation సంగతి

చాలమంది గౌరవసభ్యులు చెప్పినారు. లక్ష్మణదాస్‌గారు, పున్నయ్యగారు, గున్నయ్యగారు అప్పలనాయుడుగారు అనేకమంది minor irrigation కు ఎక్కువ శ్రద్ధ వహించాలని చెప్పినారు. ఇది ప్రతి సమావేశంలో వింటున్న విషయమే. Minor Irrigation programme కు ఎక్కువగానే ఖర్చుపెడుతున్నామని మనవి చేస్తున్నాను. 1962–63 సంవత్సరానికి 470 లక్షల రూపాయలు కేటాయించుకున్నాము. మనం ఈ సంవత్సరానికి రు. 3 కోట్లు పైచిల్లర కేటాయించుకున్నప్పటికీ, సెంట్రల్ గవర్నమెంటు యిచ్చిన సహాయాన్ని చేర్చుకుంటే 62–63 ఆఖరికి ఖర్చుపెట్టేటటువంటి మొత్తం రు. 470 లక్షలు. ఈ programme ను యింకా ఎక్కువ చేయాలి. Plan లో పెట్టుకొన్నటువంటి రు. 28 కోట్ల పైచిల్లర ఖర్చుపెట్టాలి. 1963–64 సంవత్సరానికి షుమారు 700 లక్షల రూపాయలను మనం ఖర్చు పెట్టుకోబోతున్నాము. దేనిలో cut వచ్చినప్పటికీ minor irrigation programme లో ఏ మాత్రం cut రాదని వీలైతే యింకాకొన్ని లక్షల రూపాయలు యివ్వటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని నేను ఈ సభావేదికనుంచి గౌరవసభ్యులకు హామీ యిస్తున్నాను. ప్రస్తుతం నాకు వ్యవధి తక్కువగా ఉన్నది. Minor Irrigation Programme లో detailed గా జిల్లా పరిషత్‌లు ఎట్లా చేస్తున్నవి అనే ఆ కార్యక్రమాలలోకి నేను యిప్పుడు వెళ్ళవలసిన అవసరం లేదు రెవెన్యూ డిపార్టుమెంటు క్రింద మామూలుగా జరిగేటటువంటి minor irrigation repairs కాకుండా plan programme క్రింద ప్రతి సంవత్సరం చెరువులు త్రవ్వడానికి గాని, minor irrigation scheme restoration చేయడానికి గాని, 70, 80 లక్షలు కేటాయిస్తున్నాం అనే సంగతి గౌరవ సభ్యుల దృష్టికి తీసుకు వస్తున్నాను. లచ్చన్నగారు చాల మాట్లాడిన విషయాలు మాట్లాడినారు. వారు సరిగా చూడకనో ఏమో ఒక పొరపాటు విషయం చెప్పినారు. Communal G. O. గురించి ముఖ్య మంత్రిగారు చెప్పినారు, మళ్ళీ దానికి వెనక్కు పోయినారు అని చెప్పినారు. ఈ రోజున యిచ్చిన statement నే వారిని పరిశీలించమని చెపుతున్నాను. Categorise చేసి ఎవరెవరికి promotions వచ్చినాయి, ఎవరెవరికి regularisation వచ్చింది అన్న సంగతి దీనిలో యిచ్చినాము. చివర ఒక item ను చదివి మొత్తానికి apply అవుతుంది అని చెప్పడం సబబు కాదు. వారు సరిగా చూడలేదు అనుకుంటాను. మళ్ళీ చూస్తే సరిపోతుంది. Statement లో Planning and Local Administration Department లో ఏమిజరిగింది, General Administration Department లో ఏమి జరిగింది. Agriculture Department లో ఏమిజరింది, Finance Department లో ఏమి జరి

గింది, Law Department లో ఏమి జరిగింది అని ప్రతి item కు ఎదురుగాఉన్న remarks column లో చిత్తగించినట్లయితే వారికి తెలిసేది. 5 వ column లో ఉన్న "pending consultation of Government" అనే దానిని తీసుకొని యివన్నీ చేసినారు కాబట్టి ఏమిలాభం అని చెప్పడం పొరపాటైనప్పటి. అది వారు దిద్దుకుంటారని నేనుఅనుకుంటున్నాను. రామలింగంగారు మాట్లాడుతూ Leather Board కు యింతడబ్బును Third Plan లో కేటాయించుకున్నారు. Statutary Leather Board ను వేయలేదు అని చెప్పినారు. అని ఆలోచించకపోలేదు, ఇప్పుడు Advisory Board ను వేసుకోవడం జరిగింది. ప్రస్తుతానికి చట్టంలేదు. చట్టం చేయాలనే నిర్ణయంతో Government of India వారికి వ్రాయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వాలు ఈ చట్టం చేయవద్దు. Comprehensive Legislation మా Contemplation లో ఉన్నది. మేముచేస్తున్నాము. కాబట్టి మీరు చేయడానికి వీలులేదని వాదుచెప్పడంతో దానిని ఆపినాము. చట్టం కాకపోయినప్పటికి కార్యక్రమంముందుకు నడపాలి. కాబట్టి Leather Board పెట్టుకొని కార్యక్రమం జరిపించు కుందామని అనుకుంటున్నాము. వారు యింకొక సలహాకూడ చెప్పినారు. Hand Loom Board నియామకం అయినదోలేదో నాకు తెలియదు. దానిలో హరిజనులు కూడా ఉన్నారు. వారికి ఇందులో స్థానం యివ్వమని చెప్పినారు. Hand Loom Board, constitute కాకపోతే తప్పకుండా ఒకరిద్దరిని వేసే అవకాశం కలిగించ వచ్చునని కూడ నేను మనవి చేస్తున్నాను. టెక్స్‌టైల్ మెంట్ లెవీ గూర్చి మాట్లాడుతూ రైతులవద్దనుండి అప్పులు సంపాదించ వచ్చునని చెప్పారు. ముందుగా టెక్స్‌టైల్ మెంట్ లెవీ వేసి అప్పుగా తీసుకొనడానికి వీలులేదని నేను మీద్వారా గౌరవసభ్యులకు మనవి జేస్తున్నాను. ఇంకా కొన్ని అవసరమైన మాటలను గూడా వారు చెప్పారనుకోండి. ఆ విషయాలలోనికి నేను యిప్పుడు వెళ్లదలచు కొనడం లేదు. అంధ్రకు సమయంలేదు. గోపాలకృష్ణయ్యగారు యాటమిక్ ప్లాంట్ గూర్చి చెప్పారు. కమిటీ వచ్చి అనేక ప్రదేశాలను పరిశీలించటం జరిగింది. శ్రీశైలం ప్రాంతమును కూడా వారు చూడడం జరిగింది. ఈ విషయాలను ఎప్పటికప్పుడు మన ప్రభుత్వం కేంద్రప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నదని మనవి జేస్తున్నాను. డిఫెన్స్ కౌన్సిల్స్ ఎక్‌స్టెండ్ చేయాలన్నారు. దానికి ఇంతకుముందే ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పారు. ఇంతకుంటె నేను ఎక్కువగా చెప్పవలసిన అవసరం లేదు. గుల్జారీ కమీషన్ గురించి కూడా ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఈ సమయములో దానిని గూర్చి ఆలోచించడం కాయినా చేయడం కూడదని చెప్పారు. నిజలింగప్పగారు ఎక్కడనో స్టేట్ మెంట్ ఇచ్చారని చెప్పారు. వారు ఏ సందర్భములో, ఏమి చెప్పారో నాకు తెలియదు.

తరువాత, గున్నయ్యగారు మైనర్ ఇరిగేషన్ స్కీములగూర్చి చెప్పారు. బత్తిలి, ఎర్రగడ్డ విషయం చెప్పారు. నిజమే.

రామగోపాల్ రెడ్డిగారు మంత్రుల ప్రయాణాలగూర్చి చెప్పారు. మంత్రుల కార్లు అంత స్పీడుగా పోవడం లేదని చెబుతున్నాను. బాపయ్యగారు, విరల్ రెడ్డిగారు, ఆదినారాయణ రెడ్డిగారు కూడా మాట్లాడారు. ఆదినారాయణరెడ్డిగారు ఎలక్ట్రికల్ స్టాక్సు గూర్చి చెప్పారు. ఎక్కడికి పోతున్నామో నాకుతెలియదు. ఎక్కడయినా పోతున్నట్లుగా వారికి తెలిస్తే ప్రభుత్వదృష్టికి తీసుకు రావలసినదని, ప్రభుత్వం తప్పకుండా తగుచర్యలు తీసుకుంటుందని మనవి జేస్తున్నాను. ఊకకే జనరలైజ్ చేసి చెప్పడం న్యాయంకాదు. ఇదే సందర్భంలో నేను మరొక విషయం కూడ చెప్పవలచుకున్నాను. మూడవ పంచవర్ష ప్రణాళికలో ఎలక్ట్రిసిటీకొరకు మనం 64 కోట్ల రూపాయిల వరకు కేటాయించుకున్నాము. ఇది చాలదని ప్రభుత్వంగ్రహించి మన 305 ప్లాన్ సీలింగులోనే సర్దుకుని ఇంకా ఎక్కువగా కేటాయించుకొనడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. ఎలక్ట్రిసిటీ బోర్డునుండి అందుకు గాను 3, 4 కోట్లదాకా అప్పుగాతీసుకొన కూడదా? అనేవిషయం ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ఇంకా మిత్రులు అనేక సూచనలు చేశారు. వారు చేసిన సూచనలు ప్రభుత్వం దృష్టిలో వుంచుకుంటుందని తెలియజేస్తూ వారికి నా హృదయ పూర్వక నమస్కారములు అందజేస్తున్నాను.

Demand No. XIV Central Stores Purchase Department Weights and Measures, Etc. Rs. 4,00,000

Mr. Speaker: The question is

To reduce the allotment of Rs. 4,00,000 for Central Stores Purchase Department, Weights and Measures, Etc. by Rs. 100/-

To discuss the policy of the distribution of the free -books.

The cut motion was negatived.

Demand No. XVII - Education - Rs. 500

హైస్కూళ్లలో ఉపాధ్యాయుల కోరతను గురించి చర్చించేటకు

Mr. Speaker: The question is :

To reduce the allotment of Rs. 500 for Education by Rs. 100/-

To criticise the Government for not providing sufficient grant for the Nuclear Physics section in the Andhra University and to the Sainik school Korukonda.

The cut motion was negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 500 for Education by Rs. 100/-

To critisise the policy of distribution of milk powder and corn meal and Vegetable oil.

The cut motion was negatived

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 500 for Education by Rs. 100

1. విద్యాలయాల్లో ముఖ్యంగా హైస్కూళ్ళు, మిడిల్‌స్కూళ్ళలో విద్యార్థుల సంఖ్యనుబట్టి అధ్యాపకుల ఏర్పాటులు చేయకపోవటం.

2. పైన్సు, లెక్కలు, తెలుగు మొదలగు సబ్జక్టు చెప్పుటకు అధ్యాపకుల నియామకం జరపక పోవడం గురించి,

3. పరీక్షాఫలితాలు ప్రతి సంవత్సరం పడిపోవడం గురించి చర్చించుటకు.

The cut motion was negatived

Demand XVIII - Medical - Rs. 6,15,000

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 6,15,000 for Medical by Rs. 100

1 స్టేటులోని వైద్యశాలల్లో అత్యవసరముగ వుండాల్సిన అంబ్యులెన్సుకార్లు, ఎక్స్‌రే ప్లాంట్సు లేని కొరతను చర్చించుటకుగాను,

The cut motion was negatived.

2. మందులు సరఫరా చేయుటలో వివిధ హాస్పిటల్సుల్లో జరుగుతున్న లోపాలు చర్చించుటకుగాను,

3. నల్లగొండజిల్లా కేంద్రంలో టి. బి. హాస్పిటల్ మెటర్నిటీ హావుస్, జనరల్ హాస్పిటల్ బిల్డింగ్సు నిర్మాణంచేసి విస్తృత వైద్య సౌకర్యాలు కల్పించక పోవడంగురించి చర్చించుటకుగాను,

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 6,15,000 for Medical by Rs. 100/-

మార్కాపురం తాలూకా గవర్నమెంటు ఆస్పత్రిని వృద్ధి పరచుట (Refresher-Hospital) తాలూకాలో వైద్య సదుపాయాలు కల్పించుట

The cut motion was negatived:

Demand XIX-Public Health Rs. 1,03,86,400

Mr. Speaker: The question is

To reduce the allotment of Rs. 1,03,86,400 for Public Health by ... Rs. 100/-

ప్రథమంలో ఆంధ్ర ఏరియాలోనున్న ముఖ్యనగరమైన విజయవాడలో కలరా వ్యాపించిన సంగతి ప్రభుత్వానికి తెలిసినప్పటికి విజయవాడకు అటూ యిటూ వున్న పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, గుంటూరుజిల్లాలలో ప్రివెంటివ్ చర్యలను తీసికోనందున.

To reduce the allotment of Rs. 1,03,86,400 for Public Health by Rs. 100/-

ఈ సంవత్సరం ప్రబలంగా వ్యాపించిన కలరాను నివారించుటకు తగిన, 'వ్యాక్సిన్' (కలరామందు) సప్లై చేయలేనందులకు.

The cut motions were negatived.

Mr. Speaker. The questions is

To reduce the allotment of Rs. 1,03,86,400 for Public Health by Rs. 100/-

పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ డైరెక్టరీలు రెంటిని కలిపి వేయనందువల్ల,

The cut motion was negatived.

Mr. Speaker: The question is:

To reduced the allotment of Rs. 1,03,86,400 for Public Health by Rs. 100/-

పశ్చిమ గోదావరిజిల్లాలో ముఖ్యంగా—తణుకు-నర్సాపురం-భీమవరం మారుపేరు—పెనుగొండ—భూర్పుఎప్పర్రు—ఆజ్జరం—దువ్వ—తేతలి—వట్లూరు ఆలమూరు—పెనమంట్ర—ఆత్తిలి—రేలంగి—గ్రామములలో సుమారు 600మంది కలరాతగిలి మరణించినందున.

To reduce the allotment of Rs. 1,03,86,400 for Public Health by Rs. 100/-

ఆంధ్రదేశమంతా ప్రబలంగా వ్యాపించిన కలరా వ్యాధిని సకాలంలో నివారించనందులకు.

The cut motions were negatived

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 1,03,86,400 for Public Health by Rs. 100

As the Public Health Department failed to use fine quality of D. D. T. for the eradication of Malaria in Warangal and Karsemnagar Districts.

The cut motion was negatived.

Demand No. XXV - Community Development Projects National Extension Service and Local Development Works - Rs. 3,01,100.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 3,01,100 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs. 100/-

To draw the attention of the Government to reshape and observe economy in view of emergency and to eliminate non-productive works.

The cut motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 3,01,100 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs. 100/-

చింతలపూడి బి. డి. ఒ., ప్రాథమికోపాధ్యాయులను ఆర్డరు ప్రకారంగా ఉపాధ్యాయులను పైకక్షతో బదిలీలు చేయుటగురించి.

To reduce the allotment of Rs. 3,01,100 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs. 100/-

చింతలపూడి బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు—ప్రాథమికోపాధ్యాయుల నుండి తమజాబితాలనుండి అదనంగా 3 రు. లు వసూలు జేసినందులకు ఉపాధ్యాయులు ఫిర్యాదుచేయగా—దీనిపై ప్రభుత్వం ఎటువంటి చర్యతీసి కోనందులకు.

The cut motions were negatived.

Demand No. XXIX - Irrigation - Rs. 9,00,000

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 9,00,000 for Irrigation by Rs. 100/-

మాయపురం తాలూకాలోని దువ్వులేరు, మాయపురం చెర్వు చానల్ రిపేరి, కంచారిచెర్వు క్రింద పారే కాల్వల రిపేరిని గురించి చర్చించుట.

The cut motion was negatived.

Mr. Speaker : The qestion is :

To reduce the allotment of Rs. 9,00,000 for Irrigation by Rs. 100/-

To impress upon the Government to implement the Minor Irrigation Schemes effectively and expeditciously

The cut motion was negatived.

Mr. Speaker : The question is ;

To reduce the allotment of Rs. 9,00,000 for Irrigation by ... Rs. 100/-

As the Revenue Department failed to help the agriculturists in Visakhapatnam District by suggesting to the Government in the matter of the repairs of small tanks though there are many breaches.

The cut motion was negatived.

Demrnd No XXXI – Public Works Rs. 4,75,000.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 4,75,000 for Public Works by ... Rs. 100/-

To draw the attention of the Government to the worst condition of the Highways and Zilla Parishad and Panchayat Roads unworthy of transport.

The Cut motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 4,75,000 for Public Works by .... Rs. 100/-

పశ్చిమగోదావరిజిల్లా ఏలూరు తాలూకా శ్రీపర్రుగ్రామం ద్వారా కృష్ణాజిల్లా కైకలూరు తాలూకా కైకలూరును కొల్లేరు సరస్సుపై బ్రిడ్జి నిర్మించి రహదారులను కలుపనందుకు

The cut motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 4,75,000 for Public Works by ... Rs. 100/-

పశ్చిమగోదావరిజిల్లా నిడదవోలునుండి పెరవలివరకు ఉన్న హైవేఎన్‌రోడ్ పూర్తిగా చెడిపోయినా—తిరిగి రోడ్డు నిర్మాణం చేయనందులకు

The cut motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 4,75,000 for Public Works by .... Rs. 100/-

ఏలూరు, తాడేపల్లిగూడెంలో రైల్వే లెవెల్ క్రాసింగ్సువద్ద ప్రభుత్వం నేటికీ రైల్వే ఓవర్‌బ్రిడ్జీలు నిర్మాణం చేయలేనందులకు

The cut motion was negatived.

Mr. Speaker ; The question is :

To reduce the allotment of Rs. 4,75,000 for Public Works by .... Rs. 100/-

నల్లగొండ జిల్లాలో రామన్నపేట తాలూకాలో నల్లగొండనుండి బొమ్మరూరురోడ్డు రామన్నపేట తాలూకా ప్రాంతంలో యింతవరకు పూర్తి చేకుండ పని ఆగినందుకు

The Cut motion was negatived

Mr. Speaker . The quetion is :

To reduce the allotment of Rs. 4,75,000 for Public Works by .... Rs. 100/

Though the Government has sanctioned budget for an under ground bridge at Warangal near Railway Station, the Ministry of Communications has failed to take up the work.

The cut motion was negatived.

Demand No. XXXVIII-Miscellaneous - Rs. 1,25,000

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 1,25,000 for Miscellaneous by ... Rs. 100/-

మార్కాపురం తాలూకాలోని గిరిజనులకు సేద్యము చేసికొనుటకు గాను యెద్దులను కేటాయించుట రద్దు చేయుటను గురించి చర్చించుట.

The cut motion was negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 1,25,000 for Miscellaneous by .... Rs. 100/-

To impress upon the Government to try to extend the Air Services daily between Hyderabad, Vijayapuri, Vijayawada and Vizagpatam.

The cut motion was negatived.

Demand No. XXXIX-Local Administration—Rs. 5,00,000.

Mr Speaker: The question is:

To reduce the allotment of Rs. 5,00,000 for Local Administration by ... Rs. 100/-

To know the fuller details of Vizag Town Planning Trust.

The cut motion was negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 5,00,000 for Local Administration by ... Rs. 100/-

ఏలూరు మున్సిపాలిటీలో డ్రైనేజి స్కీము, మంచినీటి సరఫరా పథకాల నిర్వహణలో అమితంగా జాప్యం జరుగుతూ ప్రజలు యిబ్బందులు పడటంవల్ల

The cut motion was negatived.

Mr. Speaker. The question is :

To reduce the allotment of Rs. 5,00,000 for Local Administration by ... Rs. 100/-

నల్లగొండ జిల్లాలో రామన్నపేటలోను మున్సిపాల్టీ ఎన్నికల్లో 1962 డిసెంబరు 4-12-62 తేదీన జరిగిన ఎన్నికలనుండి హరిజన వాడను పూర్తిగా మినహాయింపు చేసి ఎన్నికలు జర్పినందులకు

The cut motion was negatived.

Mr. Speaker: The question is :

To reduce the allotment of Rs. 5,00,000 for Local Administration by ... Rs. 100/-

For not planning wide roads in the Rajendranagar area, though the traffic in the capital is increasing and for discussing about the need of wide roads in the Capital City.

The cut motion was negatived.

Demand No. XLII-Capital Outlay on Improvement of Public Health—Rs. 80,00,000.

Mr. Speaker: The question is :

To reduce the allotment of Rs. 80,00,000 for Capital Outlay on Improvement of Public Health by Rs. 100/-

To impress upon the Government to expedite the Manjeera Water Works.

The cut motion was negatived.

Demand No. XLIV Capital Outlay on Industrial Development 61,20,300

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 61,20,300 for Capital Outlay on Industrial Development by Rs.100/-

To impress upon the government to whip up production in Singareni Collieries in view of National Emergency.

The cut motion was negatived.

Demand No. XLVI - Capital Outlay on Irrigation Rs. 1,57,33,000

To reduce the allotment of Rs. 1,57,33,000 for Capital Outlay on Irrigation by Rs. 100/-

To impress upon the Government to expedite the work of Pochampadu Project and also to hasten the minor irrigation work

The cut motion was negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 1,57,33,000 for Capital on Irrigation by Rs. 100/-

దేశ అత్యవసర పరిస్థితులకారణంగా ఉత్పత్తి పెంచుటకుగాను మైనరు మధ్యరకం నీటిపారుదల పథకాల అమలు జరుపుటకు అవసర మైన చర్చలు చర్చించుటకుగాను

The cut motion was negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 1,57,33,000 for Capital on Irrigation by Rs. 100/-

రామన్నపేటతాలూకా నల్లగొండజిల్లాలో మాసాంపల్లి చెరువుగండిని మరమ్మతు చేయుటకు సర్వే చేసి నాల్గు, అయిదు సంవత్సరాలు గడిచి నప్పటికి ప్రభుత్వం యింతవరకు పని ప్రారంభించనందులకు

The cut motion was negatived.

విజయవాడతాలూకా కంచికచర్లస్కీమునకు సత్వరచర్యలుతీసుకొనడం గురించి ప్రభుత్వ దృష్టికి తెచ్చుటకు

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 1,57,33,000 for Capital Outlay on Irrigation by Rs. 100/-

ధర్మారం గ్రామంలో (రామన్నపేట తాలూకా నల్లగొండ జిల్లా) చెరువు యొక్క అడ్డుతొలగి పోయినందువ నీరు నిల్వవుండక పోవడం 150 ఎకరాల మాగాణి సేద్యానికి రాకుండా పోతోంది. కమక వెంటనే మరమ్మతుకు పూనుకొననందున

To reduce the allotment of Rs. 1,57,33,000 for Capital Outlay on Irrigation by Rs. 100/-

ఎన్నారంగ్రామం,తాలూకా రామన్నపేట నల్లగొండజిల్లాలో ఎన్నారం గ్రామచెరువు గండిమరమత్తు గత సంవత్సరాలనుండి పని ప్రారంభించక జాప్యము చేస్తున్నందుకు

The cut motions were negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 1,57,33,000 for Capital Outlay on Irrigation by Rs. 100/-

To discuss the importance of Pochampad Project with regards to its early finalisation in the matter of constructing a reservior as per the 1951 inter state agreement.

The cut motion was negatived.

Demand No. XLVII—Capital outlay on Electricity Schemes Rs. 1,38,20,000

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 1,38,20,000 for Capital Outlay on Electricity Schemes by Rs. 100/-

To impress upon the Government to expedite Balimela, Guntwada, Srisilam and Nagarjun Sagar Hydro Electric Projects and Thermal Station, Nellore

The cut motion was negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 1,38,20,000 for Capital Outlay on Electricity Schemes by Rs. 100/-

పశ్చిమ గోదావరిజిల్లా చింతలపూడి - తాడేపల్లి గూడెం కొవ్వూరు తాలూకాలలో మెట్టప్రాంతపు రైతాంగానికి విద్యుచ్ఛక్తి స్కీములు అమలు జరుపలేక పోయినందున

The cut motion was negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 1,38,20,000 for Capital Outlay on Electricity Schemes by Rs. 100/-

తెలంగాణాలో 1962 సంవత్సరంలో విద్యుచ్ఛక్తి పథకమును క్రొత్తగా విస్తరణ కార్యక్రమం ఆపినందులకు

The cut motion was negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 1,38,20,000 for Capital Outlay on Electricity Schemes by Rs. 100/-

To impress upon the Government the need for expediting the supply of Electricity to the rural areas for agricultural purposes.

The cut motion was negatived

Demand No XLVIII - Capital Outlay on Public Works Rs. 32,85,100

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 32,85,100 for Capital Outlay on Public Works by **Rs. 100/-**

To criticise the atittude of the officers in delaying the land acquisition and force the Government to pay heavy compensation and interest for a very long pending cases.

To reduce the allotment of Rs. 32,85,100 for Capital Outlay on Public Works by **Rs. 100/-**

To impress upon the Government-to choose a good design from Andhra Tradition artitecture to National Theatre not like Ravindra Bharati

The cut motions was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 32,85,100 for Capital Outlay on Public Works by **Rs. 100/-**

As the trainees of Industrial Training Institute Warangal, are not allowed for apprenticeship in the A J. Mills Warangal, a semi Government Institute.

The cut motion was negatived.

Demand No. LIII - Loans and Advances by the State Government - Rs. 24,91,100

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 24,91,100 for Loans and Advances by the State Government by **Rs. 100/-**

To impress upon the Government to be cautious in giving loans to the institutions which have no substantial assets at their disposal.

The cut motion was negatived.

Demand No. XIV Central Stores Purchase Department Weights and Measures Etc. Rs. 4,00,000

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 4,00,000 for Central Stores Purchase Department, weights and Measures, etc. by Rs. 100/-

For the delay in the distribution of nationalised text books in all the areas of Andhra Pradesh.

The cut motion was negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 4,00,000 for Central Stores Purchase Department, Weights and Measures, etc., by Rs. 100/-

For not supplying science utentsils-weights and measures to Middle-cum-High Schools in Telangana area.

The cut motion was negatived.

Demand No.LIII Loans and Advances by the State Government Rs. 24,91,100

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 24,91,100 for Loans and Advances by the State Govt. by Rs. 100/-

As the Sports Council of Andhra Pradesh is not giving proper interest in coaching Hockey a national game, though the national standards are falling down.

The cut motion was negatived.

Mr. Speaker: The question is:

"That a sum not exceeding Rs. 6,31,52,500 be granted in respect of the following demands shown in the Notice dated 10th December, 1962:

XIV	Central Stores Purchase Department, Weights and Measures, etc.	4,00,000
XVII	Education.	500
XVIII	Medical	6,15,000
XIX	Public Health.	1,03,86,400
XXV	Community Development Projects, National Extension Service and Local Development works.	3,01,100
XXIX	Irrigation.	3,00,000
XXXI	Public Works.	4,75,000
XXXVIII	Miscellaneous.	1,25,000
XXXIX	Local Administration.	5,00,000
XLII	Capital Outlay on Improvement of Public Health.	80,00,000
XLIV	Capital Outlay on Industrial Development.	61,20,300
XLVI	Capital Outlay on Irrigation. ...	1,57,33,000
XLVII	Capital Outlay on Electricity Schemes.	1,38,20,000
XLVIII	Capital Outlay on Public Works....	32,85,100
LIII	Loans and Advances by the State Government.	24,91,100

The motion was adopted and the grants for further Expenditure in the year 1962-63 made.

Mr. Speaker: The question is:

"That a sum not exceeding Rs. 2,23,51,700 be granted to make good the excess expenditure incurred in the year 1958-59 in respect of the following demands shown in the notice dated 10th December, 1962."

VII	Sales Tax Administration.	2,87,203
VIII	Other Taxes and Duties Administration.	5,97,622
XI	Irrigation.	2,01,251
XII	District Administration and Miscellaneous. ...	37,36,242
XIII	Administration of Justice.	49,166
XIV	Jails.	51,822
XV	Police.	16,70,618
XXIX	Electricity.	1,45,87,486
XXXI	Territorial and Political Pensions.	18,762
XXXVI	Local Administration.	11,19,573
XXXVIII	Compensation to Zamindars.	31,955

The Motion was adopted and the grants for excess Expenditure in the year 1958-59 made.

1.30 P.M. The House them adjourned till Half past Eight of the Clock on Saturday, the 15th December, 1962.